



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 24 జూలై 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 273
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం బహుళ పక్షం అమావాస్య రా.1.03 వరకు, పునర్వసు సా.5.50 వరకు వర్జ్యం ఉ. 6.14 నుంచి 7.47 తిరిగి రా.1.42 నుంచి 3.16
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.53 నుంచి 10.45 వరకు తిరిగి మ.3.06 నుంచి 3.58 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు
- కొనుగోళ్లు సూచీలకు ఆటో, ఫైనాన్షియల్ దన్ను
- సెన్సెక్స్ 500 పాయింట్లు నిఫ్టీ 25,200 ఎగువన ముగింపు

## బిహార్‌లో 52.3 లక్షల ఓటర్లు మిస్సింగ్



- 18.66 లక్షల మంది మృతి
- 2చోట్ల ఓటు నమోదు చేసుకున్న మరో 7లక్షల మంది ఓటర్లు
- ప్రకటించిన బిహార్ ఎన్నికల సంఘం

వివరాలు-5లో

## ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు
# డేట్ ఫిక్స్

- బీఏసీ సమావేశంలో స్పష్టమైన నిర్ణయం
- ప్రధాని మోడీ విదేశీ పర్యటన నుంచి రాగానే చర్చ
- 29న ఉభయసభల్లో దీనిపై సుదీర్ఘంగా చర్చజరిగే అవకాశం
- లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు చర్చ?
- ట్రంప్ వ్యాఖ్యలపైనా ప్రభుత్వం సమాధానం ఇచ్చే చాన్స్



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై చర్చకు గ్రీన్ సిగ్నల్ పడింది. జులై 29న ఉభయసభల్లో దీనిపై సుదీర్ఘంగా చర్చ జరపనున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు దీనిపై ఎంపీలు మాట్లాడనున్నట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.

వివరాలు-6లో

## ఉపరాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ
# ప్రారంభం

- లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీతో సంప్రదింపులు
- ఉపరాష్ట్రపతి పదవికి అనారోగ్య కారణాలతో రాజీనామా చేసిన జగదీప్ ధన్ ఖడ్
- రాష్ట్రపతి ఆమోదంతో గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసిన కేంద్ర హెూంశాఖ
- ఏక ఓటు బదిలీ విధానం ద్వారా రహస్య పద్ధతిలో పరోక్ష విధానంలో ఎన్నిక

ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ప్రారంభించింది. అందులో భాగంగా లోక్సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీతో సంప్రదింపులు జరిపింది. రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టింది.




6లో

## ఐదు గ్రామాలకు త్వరలో
# నక్షా మ్యాప్‌లు

- ఆ గ్రామాల్లో సర్వేమ్యాప్, భూధార్ అమలుకు యోచన
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



3లో

దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే, వీసా రద్దు
### విదేశీ పౌరులకు యూఎస్ వార్నింగ్

అమెరికా మరోసారి విదేశీ పౌరులకు బిగ్ వార్నింగ్ ఇచ్చింది. భారతదేశంలోని అమెరికా రాయబార కార్యాలయం అమెరికాలో ఉంటున్న విదేశీ పౌరులకు స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది.




6లో

## కీవ్‌లో భారీ ఆందోళనలు

- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి వ్యతిరేక ప్రదర్శనలు
- దేశంలోని యాంటీ కరెప్షన్ బ్యూరోను బలహీన పర్చడంపై విమర్శలు

అవినీతి నిరోధక సంస్థలను బలహీనపర్చేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. ఫలితంగా ఆ దేశ రాజధాని కీవ్‌లో భారీ ఆందోళనలు మొదలయ్యాయి.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఉపరాష్ట్రపతి పదవి
# దత్తన్నకు ఇవ్వాలి

- బండారు పేరు తెరపైకి తెచ్చిన తెలంగాణ సీఎం రేవంత్
- అవసరమైతే ఇండియా కూటమితో మాట్లాడుతానని వెల్లడి
- దత్తాత్రేయకు పదవి ఇస్తేనే బీసీలకు తగిన న్యాయం
- తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రధాని మోడీ గౌరవించాలి
- తెలుగు వారికి సరైన గౌరవం దక్కుతుందని వెల్లడి

ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు చెందిన బండారు దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని సీఎం డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రధాని మోదీ గౌరవించాలని అన్నారు. దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇస్తేనే బీసీలకు న్యాయం జరుగుతోందని చెప్పారు.



3లో

## ములుగులో
## భారీ వర్షాలు



2లో

- పరిస్థితిని సమీక్షించిన మంత్రి సీతక్క
- గత అనుభవాల నేపథ్యంలో స్వయంగా కార్యాచరణలోకి దిగిన మంత్రి
- గుండ్లవాగు, జలగలంచ వాగుల వరద ఉధృతి పరిశీలన
- ప్రజలను అప్రమత్తం చేయాలని ములుగు, మహబూబాబాద్ కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు

# మహాలక్ష్మి సక్సెస్

- ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల్లోకి వస్తోంది
- కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం..నియామకాలు చేస్తున్నాం
- ఈ పథకం విజయవంతం చేసిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు
- ఎంజిబిఎస్‌లో మహాలక్ష్మి సంబరాల్లో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి




2లో

## అంతా ఇంతే!




తెలంగాణలో ఎన్నికలొచ్చినప్పుడు ఆలోచిద్దాం సార్

## రాజ్యాంగ ఫలాలు
# కొందరికేనా?

- దేశంలో 75 కోట్లకుపైగా బీసీలు
- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయరా?
- జనగణనలో కులగణన చేపట్టి, కులాల లెక్కలు తీయాలి
- పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలి
- రూ.2 లక్షల కోట్లతో బి సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి
- ఢిల్లీ ఏపీ భవన్‌లో నిర్వహించిన ఓబీసీ సెమినార్‌లో ఎంపీలు ఆర్.కృష్ణయ్య, మల్లు రవి, బీద మస్తాన్ రావు, బీజేపీ ఎంపీ సత్యనారాయణ, మాజీ ఎంపీ వీహెచ్, కరుణానిధి తదితర నేతలు

రాజ్యాంగ నిర్మాత, డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందించాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.



2లో

## మరో మూడు రోజులు
## భారీ వర్షాలు



2లో

- ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్
- బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి
- రేపటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉందన్న వాతావరణ కేంద్రం
- ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు

## విద్యాభివృద్ధికి కృషి చేయడం
# అభినందనీయం

- నిరుపేదలకు విద్య అందితే సమాజ హితం కోసం పనిచేస్తారు
- ఉద్భవ్ పాఠశాల ఇతర పాఠశాలలకు ఆదర్శంగా ఉండాలి
- విద్యాసేవ ఉత్తమ సేవ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- ఉద్భవ్ పాఠశాల పేద విద్యార్థుల్లో వెలుగు నింపుతుంది
- బిజెపి డాక్టర్ జితేంద్ర
- పేద విద్యార్థుల కోసం ఫతేనగర్‌లో కొత్త ఉద్భవ్ పాఠశాల క్యాంపస్‌ను ప్రారంభించిన చీఫ్ సెక్రటరీ, డిజిపిలు

ఫతేనగర్ పరిధిలోని శాస్త్రి నగర్ లో ఉద్భవ్ పాఠశాలను చీఫ్ సెక్రటరీ కే .రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్‌లు బుధవారం నాడు ప్రారంభించారు



3లో



# ములుగులో భారీ వర్షాలు : పరిస్థితిని సమీక్షించిన మంత్రి సీతక్క

● గత అనుభవాల నేపథ్యంలో స్వయంగా కార్యాచరణలోకి దిగిన మంత్రి ● గుండ్లవాగు, జలగలంచ వాగుల వరద ఉధృతి పరిశీలన ● ప్రజలను అప్రమత్తం చేయాలని ములుగు, మహబూబాబాద్ కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ములుగు జిల్లా పరిధిలో వసరతాద్వాయి మార్గ మధ్యలో ఉన్న జలగలంచ గుండ్ల వాగు వరద పరిస్థితిని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్వయంగా పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా, ప్రత్యేకంగా ములుగు జిల్లాలో నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తలు పాటించాలని కోరారు. జిల్లా అధికారులు వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రజలను ముందుగానే హెచ్చరించాలనే ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు తక్షణ సమాచారం అందించేందుకు ములుగు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఏవైనా సందేహాలుంటే ఆ నంబరు కాల్ చేయాలని ప్రజలను ఆమె కోరారు. విద్యుత్ తీగలు పడిపోయిన చోట రైతులు జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ షాక్ ప్రమాదాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను అధికారులు గుర్తించి, అటువంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కింది స్థాయి అధికారులతో సమన్వయంగా మానిటరింగ్ చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం సక్సెస్

● ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల్లోకి వస్తోంది ● కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం..నియామకాలు చేస్తున్నాం
● గత ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్లక్ష్యం చేశారు ● మహాలక్ష్మి పథకంతో మహిళల్లో సంతోషం
● ఈ పథకం విజయవంతం చేసిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు
● ఎంజిబిఎస్‌లో మహాలక్ష్మి సంబరాల్లో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి




తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా ఎంజిబిఎస్ లో మహా లక్ష్మి సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,ఆర్టీసీ ఎండీ సజ్జనార్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన,ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు. తెలంగాణ ప్రభుత్వ ఏర్పాటైన డిసెంబర్ 9,2023 ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహా లక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నాం. ఈ పథకం విజయవంతం కావడానికి కృషిచేసిన ఆర్టీసీ డ్రైవర్,కండక్టర్లకు అభినందనలు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా వెళ్తున్నారు. ఉచిత బస్సు వల్ల మహిళలు అవకాశాలు ఉపయోగించుకుంటున్నారు.. ఉద్యోగాలు ,దేవాలయాలు ,షాపింగ్ లకు ఎక్కడికి వెళ్లాలన్న ఉచిత ప్రయాణం ఉపయోగించుకుంటున్నారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ నీ నిర్వీర్యం చేశారు..ఆర్టీసీ ఉంటుందా అని కూడా అనుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి వస్తుంది.కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం..నియామకాలు చేస్తున్నాం. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఇప్పుడు వారి డబ్బులు చెల్లిస్తున్నాం. సంస్థ పరిరక్షణ ప్రయాణికుల సౌకర్యం ఉద్యోగుల సంక్షేమం నినాదంతో ఆర్టీసీ ముందుకు పోతుంది. ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం తో పాటు బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసింది. ఇటీవల 150 బస్సులకి కోటి రూపాయల చెక్కులు కూడా అందజేసాం. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ ఇప్పుడు 97 శాతం కి పెరిగింది. .ఆర్టిక విధ్వంసం తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఆర్టీసీ కి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుంది. ఈరోజు 97 బస్సు డిపోలు 324 బస్ స్టేషన్ లలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు 6680 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నాం అని మంత్రి పొన్నం వివరించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే అసెంబ్లీ ఆవరణలో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి అయ్యాయి...దాని విలువ 6680 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మా ప్రభుత్వం ముందుకు పోతుంది అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 2023 న ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :మంత్రి పొన్నం ప్రభాకర్



రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ సిపి సివి ఆనంద్ , కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్,హైడ్రా కమిషనర్ రంగనాథ్,మెట వాటర్ వర్క్,ట్రాఫిక్ తదితర అధికారులతో మాట్లాడారు. ఎక్కడ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృా ఎందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గత వారం కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని మరోసారు అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సుప్రీంలో కంచ గచ్చిబౌలి భూములపై విచారణ

ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసిన న్యాయస్థానం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. వాదనలు విన్న అనంతరం ఈ విచారణని ఆగస్టు 13వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల్లో చేపట్టిన పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన చర్యలపై తెలంగాణ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్పై రిప్లై దాఖలుకు ప్రతివాదులు సమయం కోరారు. ప్రతివాదుల విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్లో పేర్కొంది ప్రభుత్వం. కంచ గచ్చిబౌలి భూముల్లో అనుమతులు లేకుండా చెట్లు కొట్టేసిన వ్యవహారంపై సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది సుప్రీంకోర్టు. గత విచారణ సందర్భంగా... స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృా ఎత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో తీసుకున్న చర్యలను అఫిడవిట్ రూపంలో తెలంగాణ ప్రభుత్వం స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసింది.

# విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

● ప్రతి హాస్టల్‌కు 15 రోజులకొకసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ● వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
● ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జోనల్ అధికారులకు, ప్రిన్సిపాళ్లకు ఆదేశాలు ● మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మిషన్ ప్రకృతికి శ్రీకారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఇండియాతో ఎంవోయూ అన్ని హాస్టళ్లకు క్వాలిటీ ఫైన్ రైస్ఇకనుండి హాస్టల్లో అల్యూమినియం పాత్రల బదులు స్టీల్ పాత్రలు వినియోగించాలి. మీ అన్నగా అన్ని సమస్యల్లో తోడుంటా డైనింగ్ హాల్ , మెస్‌లో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘున లేకుండా చూసుకోవాలి. సంక్షేమ గురుకులాలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించే దిశగా అధ్యాపకులు కృషి చేయాలి. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఓరియంటేషన్ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా, రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో పని చేస్తున్న జోనల్ అధికారులు, ప్రిన్సిపల్స్‌తో ఒరియంటేషన్ కార్యక్రమం హైదరాబాద్ వేదికగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ అవగాహన పెంపొందించేందుకు ఇండియాల మధ్య మిషన్ ప్రకృతిపై కుదుర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, సంస్థ చేపట్టిన అనేక వినూత్న కార్యక్రమాలను అభినందించారు. నిర్వాహకులు అనిల్ కుమార్ శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసి, నాణ్యమైన , ఫైన్ రకం బియ్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు.వసతి గృహాల్లో ఇక నుండి అల్యూమినియం పాత్రలకు బదులుగా స్టీల్ పాత్రలలో వండాలనీ ఆయన ఆదేశించారు. ఇందుకు అయ్యే ఖర్చుల అంచనా నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు.గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల సమస్యలకు పట్టించుకునే నాధుడు లేడని ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. ఉద్యోగుల సమస్యలను న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం అండగా ఉంటుంది, అని మంత్రి స్పష్టం చేశారు.ప్రిన్సిపాళ్లకు సర్వీస్ మ్యాటర్ కు సంబంధిత అంశాలను నియమావళి మేరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గతంలో విద్యార్థులు డార్మెటరీల్లోనే పాఠాలు విని, అక్కడే తిన్న ఘటనలు విన్నప్పుడు ఎంతో బాధ కలిగింది. ఇకపై హాస్టళ్లను స్వయంగా పర్యటిస్తానన్నారు. సమస్యలు నేరుగా తెలుసుకుంటాను, అని మంత్రి తెలిపారు.విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకోసం ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినాకి ఇప్పటికే సూచనలు చేసినట్లు చెప్పారు. ప్రతి హాస్టల్‌కు 15 రోజులకొకసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్య బృందం వచ్చి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు.తాను కూడా ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, ఈ గురుకులాల్లోనే చదువుకున్న విద్యార్థినే. బాధ్యతలు తెలిసినవాడిని, అని మంత్రి చెప్పారు. విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా అధ్యాపకులు పనిచేయాలని మంత్రి దిశ నిర్దేశం చేశారు. విద్యార్థుల హితాన్ని దృష్టిలో పెట్టుకొని, సబ్జెక్ట్ వారీగా వెనుకబడ్డ వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జోనల్ అధికారులకు, ప్రిన్సిపాళ్లకు ఆదేశాలు ఇచ్చారు. డైనింగ్ హాల్స్, మెస్‌లో ఎలాంటి నిబంధనల ఉల్లంఘున జరగకుండా చూడాలని, వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. సంక్షేమ హాస్టళ్లకు అవసరమైన నిధుల కోసం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో మాట్లాడి వెంటనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.పరకాల డిగ్రీ కళాశాల తాత్కాలిక మరమ్మత్తులకు అవసరమైన నిధులను ఇన్‌చార్జి మంత్రితో మాట్లాడి ఆ కలెక్టర్‌తో సమన్వయం చేసుకొని వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన అక్కడికక్కడే హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల డైట్ చార్జీలు, కాస్మెటిక్ ఛార్జీల పెంపుపై దృష్టి సారించలేదని తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెస్ , కాస్మెటిక్ చార్జీలను పెంచిన విషయాన్ని గుర్తు చేశారు.వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే యూనిఫాం, షూస్, పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సర్వీస్ మేటర్, 010 పద్దు వేతనాలు, హెల్త్ కార్డుల పరిష్కారానికి ప్రభుత ముఖ్య కార్యదర్శితో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు అందించే మెస్ విషయంలో అందులో జరిగే చిన్నపాటి లోటుపాట్లపై ప్రతిపక్షాలు, సోషల్ మీడియాలో బురద జల్లినా, అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి డా. వి.ఎస్. అలగు వర్షిణి, ఐఏఎస్ మాట్లాడుతూ... ఇంతవరకు గురుకులలో చేపట్టిన విభిన్న వినూత్నమైన కార్యక్రమాలను ఆమె క్లుప్తంగా వివరించారు.ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి పూర్తిగా అండదండలు అందిస్తారని చెప్పిన మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రభుత్వనికి అండగా ఉండడంతో సంస్థ మరిన్ని నూతన లక్ష్యాలను చేరగలదని ఆమె అభిప్రాయపడ్డారు.

## విద్యార్థులను ఇబ్బందులకు
# గురిచేయొద్దు

● నీట్‌లో తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలి
● తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
● తదుపరి విచారణ ఆగస్టు 5కు వాయిదా వేసిన ధర్మాసనం




తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ తెలంగాణ హైకోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసింది తెలంగాణ ప్రభుత్వం. గతేడాది మాత్రం పిటీషనర్లకు మినహాయింపు ఇచ్చింది రేవంత్ రెడ్డి సర్కార్. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు విద్యార్థులు. తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీషన్లో పేర్కొన్నారు విద్యార్థులు. 11, 12వ తరగతులు చదవని కారణంగా నీట్లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామని తెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి వివరించారు. ఈ మేరకు సమస్యకు పరిష్కారం చూపాలని, విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం సూచిస్తూ విచారణ వాయిదా వేసింది.

# ప్రశ్నిస్తే అరెస్టులా..?

● మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా.
● అన్ని వర్గాలపై ఆంక్షలు విధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి నిత్యకృత్యంగా మారింది ● మాజీ మంత్రి హరీష్‌రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అవినీతి, అన్యాయాలపై ప్రశ్నిస్తే పగబట్టినట్టుగా అన్ని వర్గాలపై ఆంక్షలు విధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి నిత్యకృాఎత్యంగా మారిందని మాజీ మంత్రి హరీశ్రావు అన్నారు. మొన్న యూనివర్సిటీల్లో ఆందోళనలు నిషేధిస్తూ మెమో ఇచ్చారు. నేడు లైబ్రరీల్లో విద్యార్థులపై ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య పాలన అనే ఏడో గ్యారంటీని మరచి ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారని మండిపడ్డారు. గ్రంథాలయాలను రాజకీయ వేదికలుగా మార్చిన దుర్మార్గ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని హరీశ్రావు విమర్శించారు. ఇప్పుడు సుద్దపూస మాటలు, నీతులతో బోర్డులు పెట్టినంత మాత్రాన పాపపరిహారం కాదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రాజకీయం అంతా లైబ్రరీల చుట్టే జరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీని సైతం లైబ్రరీకి తీసుకొచ్చి బూటకపు హామీలు ఇచ్చిన సంగతి మరిచిపోయారా అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే అవి రాజకీయ వేదికలు కావు, గ్రంథాలయాలు అని గుర్తు వచ్చాయా అని నిలదీశారు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని హరీశ్రావు మండిపడ్డారు.

విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని మీ నాయకుడిని విద్యార్థులు నిలదీసినందుకు, ఈరోజు గ్రంథాలయాల్లో నిషేధాజ్ఞలు ఏర్పాటు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక విధంగా, అధికారం పక్షంలోకి రాగానే మరొక విధంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు.

ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని తెలిపారు. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని.. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేశారని హరీశ్రావు మండిపడ్డారు. నిరుద్యోగ భృాఎతి పేరిట నయవంచన చేశారని.. 20నెలల్లో 12వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నావని ధ్వజమెత్తారు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవని అన్నారు. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృాఎదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరని స్పష్టం చేశారు. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మహాలక్ష్మితో మహిళల సంబరాలు : మంత్రి కొండా సురేఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం వల్ల రాష్ట్ర మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి కుండ సురేఖ వ్యాఖ్యానించారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసుకున్న సందర్భంగా వరంగల్ ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన సంబరాల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలసి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మితో మహిళా సాధికారత పై నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ బహుమతులు అందజేశారు.



# రాజ్యాంగ ఫలాలు కొందరికేనా..?

● దేశంలో 75కోట్లకు పైగా బీసీలు ● కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయరా?
● జనగణనలో కులగణన చేపట్టి, కులాల లెక్కలు తీయాలి ● పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలి
● బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి ● రూ.2 లక్షల కోట్లతో బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి
● ఢిల్లీ ఏపీ భవన్లో నిర్వహించిన ఓబీసీ సెమినార్‌లో ఎంపీలు ఆర్.కృష్ణయ్య, మల్లు రవి, బీద మస్తాన్ రావు, బీజేపీ ఎంపీ సత్యనారాయణ, మాజీ ఎంపీ విహెచ్, కరుణానిధి తదితర నేతలు




తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాజ్యాంగ నిర్మాత, డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందించాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వం పై ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృాఎష్ణయ్య డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిపోయినా పట్టుమని పదిశాతం లేని అగ్రకులాల ఆధిపత్యం కొనసాగడం బదులు, బలహీన వర్గాల అభివృాఎద్ధికి ఆటంకంగా మారిందన్నారు. బుధవారాం బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఓబిసి జాతీయ సెమినార్లులో పలువురు ఎంపీలు ఆర్.కృాఎష్ణయ్య, మల్లు రవి, బీద మస్తాన్ రావు, బీజేపీ ఎంపీ సత్యనారాయణ, మాజీ ఎంపీ విహెచ్, కరుణానిధి తదితర నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ ఏపీ భవన్ లో జరిగిన జాతీయ ఓబిసి సెమినార్ కు ముఖ్యాతిధిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృాఎష్ణయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్ద యెత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు (ఏపి) బోను దుర్గా నరేశ్, జాతీయ కన్వీనర్ గుజ్జ కృాఎష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృాఎష్ణయ్య మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బి సి లను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారు. రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 76 సం.లుగా అన్యాయం చేస్తూన్నారు. జెండాలు మోసుకుంటు, జిందాబాద్ ల నినాదాలు ఇస్తూ బిసిలను వాడుకుంటున్నారని అన్నారు.

బిజెపి పార్టీ బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేశారు. ఇటీవల నలుగురు గవర్నర్లు బి.సి వర్గానికి చెందిన వారిని నియమించారు. జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధమైన హోదా ఇచ్చారు. కేంద్రంలో బి.సి రిజర్వేషన్లను వర్గీకరించడానికి కమిషన్ ను నియమించాలి. ఇంకా మిగిలింది బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు సామాజిక న్యాయం కల్పించామన్నారు. కేంద్రంలో బి.సి.లకు ప్రత్యక మంత్రిత్వ శాఖ పెట్టాలి.మనది ప్రజాస్వామ్య దేశం. ఈ దేశం లో ని ప్రతి కులానికి, సామాజిక వర్గానికి వారి వారి జనాభా ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య పరిరక్షణ లక్షణం. బీసీలకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారు. కానీ రాజకీయ రంగంలో బీసిలకు రిజర్వేషన్లు కల్పించలేదు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. కానీ కల్పించలకుండ అన్యాయం చేశారు. 75 సంవత్సరాల కాలంలో 121 సార్లు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టారు కానీ బీసీలకు రాజ్యాధికారం సమావేశంలో క్రింది తీర్మానాలను ఆమోదించింది.పార్లమెంట్ లో బి సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి.బిసి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి.త్వరలో జరుపబోయే జనాభా గణనలో కులాల వారి లెక్కలు తీయాలి.బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలి.బి.సి ల విద్య-ఉద్యోగ రిజర్వేషన్లు పై యున్న క్రిమీలేయర్ ను తొలగించాలి.బి.సి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలి.కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృాఎద్ధి పథకం ప్రకటించాలి. హై కోర్టు సుప్రీంకోర్టు జడ్జిల నియమాకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ- రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. ప్రైవేటు రంగం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి..రూ.2 లక్షల కోట్లతో బి సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో బి సి కార్పోరేషన్ కు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసిన 5 లక్షల 77 వేల మందికి వెంటనే రు మంజూరు చేయాలి. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వాగ్దానం చేసిన 119 బి సి రెసిడెన్షియల్ పాటశాలలు వెంటనే మంజూరు చేయాలి.ఇంజినీరింగ్ /మెడిసిన్ / ఫార్మసీ, ఎంబీఏ, పీజీ, డిగ్రీ కోర్సులు చదివే బీసీ, ఈబీసీ విద్యార్థులకు పూర్తి ! మంజూరు చేయాలి.

# ఉపరితల ద్రోణి ప్రభావం

● తెలంగాణలో మూడురోజులు భారీ వర్షాలు
● హెచ్చరించిన వాతావరణ శాఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి ఏర్పడింది. ఇది గురువారం నాటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ కేంద్ తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో మరోమూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ను జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, మహబూబ్నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయన్న వాతావరణశాఖ.. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ను జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరువులు, బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

KESHAV MEMORIAL COLLEGE OF ENGINEERING
(Approved by AICTE & affiliated to JNTUH)
Koheda Road, Chintapalliduga(V), Ibrahimpatnam(M), RR Dist - 501510(T.S)
Ph. no.: 8499981497 | www.kmce.in
Spot admissions will be held for the left-over seats in CSE-01, CSM-04 branch as per vacancies given by The Convenor, TGECET on 26 July 2025 before 12.00 PM. Vacancy details and categories are displayed on TGCET portal. Those who have not taken admission anywhere and holding all original certificates on hand can attend the spot admission along with their parents. If granted admission, Parent should be ready to pay the tuition fee (Rs. 62000/- (at DD for tuition fee) plus other government prescribed fee of Rs. 1,300/- (TGECET Qualified students ) & Rs. 2,100/- (Non Qualified students). Fee reimbursement is not applicable for the candidates admitted in spot admissions. Allotment will be made as per relevant guidelines.
Date: 24/07/2025 PRINCIPAL





## హైకోర్టు ఆదేశాలు ఉన్నా ఇల్లు కూల్చేస్తారా?..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గుట్టల బేగంపేటలో మున్సిపాలిటీ, హైడ్రా అధికారులు తన ఇంటిని అక్రమంగా కూల్చేస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని హైకోర్టును ఆశ్రయించారు. సున్నం చెరువు ఎఫ్ఎఎల్, బఫర్ జోన్ సర్వే పూర్తయ్యే వరకు ఎలాంటి కూల్చివేతలు చేపట్టొద్దని ఈ ఏడాది మార్చిలో అధికారులకు ఆదేశాలు ఇచ్చిన హైకోర్టు. జూన్ 30వ తేదీనా 70 మంది పోలీసులతో వచ్చి, కోర్టు ఆదేశాలను పక్కనపెట్టి, తనను అరెస్టు చేసి, కుటుంబ సభ్యులను ఇంటి నుండి బయటకు పంపించి మరీ తన ఇంటిని కూల్చేశారని హైకోర్టును ఆశ్రయించిన పిటిషనర్. దీంతో కోర్టు ఆదేశాలు అంటే లెక్కలేదా అంటూ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎం నారాయణ రెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతిలకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు ఈ సంఘటనపై వివరణ ఇవ్వాలని హైడ్రా కమిషనర్ ను ఆదేశించింది.

## పంచాయతీ ఎన్నికలకు కొత్త ఓటర్ల జాబితా!

తెలంగాణ బ్యూరో ప్రతినిధి; రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితాను కొత్తగా సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ నిర్ణయించింది. పంచాయతీలు, వార్డుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పూర్తిస్థాయి సమాచారంతో జాబితా తయారుచేయాలనే రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని వార్డుల వారీగా ఓటర్ల జాబితాను రూపొందించే అవకాశం ఉంది. ఇప్పటికే ఓటర్ల జాబితా సిద్ధమవగా.. పంచాయతీలు, వార్డుల సంఖ్య పెంచాలనే డిమాండ్లతో కొత్త ఓటర్ లిస్టు తయారు చేస్తున్నట్లు సమాచారం.

# ఉపరాష్ట్రపతి పదవి దత్తన్నకు ఇవ్వాలి

- బండారు పేరు తెరపైకి తెచ్చిన తెలంగాణ సిఎం రేవంత్
- అవసరమైతే ఇండియా కూటమితో మాట్లాడుతానని వెల్లడి
- దత్తాత్రేయకు పదవి ఇస్తేనే బీసీలకు తగిన న్యాయం
- తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రధాని మోడీ గౌరవించాలి
- తెలుగు వారికి సరైన గౌరవం దక్కుతుందని వెల్లడి



న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు చెందిన బండారు దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని సీఎం డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రధాని మోదీ గౌరవించాలని అన్నారు. దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇస్తేనే బీసీలకు న్యాయం జరుగుతోందని చెప్పారు. తెలుగు వారికి సరైన గౌరవం దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇండియా కూటమితో మాట్లాడుతా బీసీలకు నాయకత్వమే లేకుండా బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం ఆరోపించారు. గతంలో బండి సంజయ్ ను అధ్యక్ష పదవి నుంచి తొలగించిన బీజేపీ.. బండారు దత్తాత్రేయను గవర్నర్ పదవి లేకుండా చేసిందని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రధాని మోదీ గౌరవించాలని సీఎం డిమాండ్ చేశారు. ఇండియా కూటమి తరవున కాదు.. తెలంగాణ ప్రజల తరవున తాను మాట్లాడుతున్నానని చెప్పారు. దత్తాత్రేయను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటిస్తే.. ఇండియా కూటమితో మాట్లాడే బాధ్యత తాను చూసుకుంటానని అన్నారు. దత్తాత్రేయ ఉపరాష్ట్రపతి పదవి ఇస్తే బీసీలకు న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ దేశానికే రోల్ మోడల్ తెలంగాణ కులగణన దేశానికే రోల్ మోడల్ అని చెప్పారు. కులగణనను నెల రోజుల్లోనే పూర్తి చేశాం. అసెంబ్లీలో తీర్మానాలు చేసి పార్లమెంట్ కు పంపాం. ఆమోదించడంలో కేంద్రం జాప్యం చేస్తోంది. రాహుల్ గాంధీ ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తాం. రేపు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ను కలిసి కులగణన, రిజర్వేషన్లపై చర్చిస్తాం. విపక్షాలను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తాం.. కాంగ్రెస్ ఎంపీలకు కులగణన అంశాలను వివరిస్తాం. సెప్టెంబర్ 30 లోవు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తాం. రిజర్వేషన్లపై కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ వితండవాదం చేస్తోంది.. ముస్లింలను రిజర్వేషన్ల నుంచి తొలగించే కుట్ర జరుగుతోంది అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లకు బీజేపీ అంగీకరించకపోతే వ్యూహం ఉంది. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లి రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. ఈ మూడు రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాలి. తర్వాత తెలంగాణలో తొలగించాలి. నిపుణుల కమిటీ నివేదికపై కేబినెట్ లో చర్చించాం. సామాజిక వర్గాల వారీగా ప్రజల లెక్కలు తేల్చాం. బీఆర్ఎస్, బీజేపీ అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలి. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. వెనుకబాటుతనం ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉన్నాయి. మధ్యప్రదేశ్ లో 38, గుజరాత్ లో 27, యూపీలో 7 ముస్లిం ఉపకులాల రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. రిజర్వేషన్లకు బీజేపీ అంగీకరించకపోతే వ్యూహం ఉంది అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## ములుగులో ఘనంగా మహాలక్ష్మి సంబురాలు

### ఉచిత బస్సు ప్రయాణ సంబురాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ములుగులో మహాలక్ష్మి సంబరాలు ఘనంగా జరిగాయి. ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ములుగు బస్టాండ్ కు చేరుకున్న సీతక్క ప్రయాణ సమయంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణ అనుభావాలు తెలుసుకున్న మంత్రి.ములుగు బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా ప్రయాణికులకు స్వీట్లు తినిపించి సంబురాలు నిర్వహించిన మంత్రి సీతక్క ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతం చేసిన ఆర్టీసీ సిబ్బందికి సన్మానం ఉచిత బస్సు ప్రయాన్ని అమలు చేస్తున్న సీఎం, డిప్యూటీ సీఎం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మహిళా ప్రయాణికుల తరువున ధన్యవాదాలు తెలిపిన సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్న మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో మహిళలకు ప్రయాణ భారం లేకండా మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలను మహిళలు పూర్తి చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళల ఉచిత ప్రయాణంతో రూ.6700 కోట్లు వారికి ఆదా అయ్యిందని..ఆ మొత్తాన్ని ఆడబిడ్డల తరువున ప్రభుత్వమే ఆర్టీసికి చెల్లించిందన్నారు. మహిళల విజయాలను జీర్ణించుకోలేక ఉచిత ప్రయాణాన్ని బీఆఎస్ నేతలు అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు. ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్న సీఎం, డిప్యూటీ సీఎం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మహిళల తరువున కృాఎతజ్ఞతలు తెలిపారు. తమది మహిళా పక్షపాత ప్రభుత్వమని...అందుకే ఉచిత ప్రయాణంతో పాటు వడ్డి లేని రుణాలు, రూ.500 కే వంట గ్యాస్, 200 యునిట్ల వరకు ఉచిత విద్యుత్ కల్పిస్తున్నట్లు చెప్పారు. ములుగులో ఆదునాతన బస్టాండ్ ను నిర్మణాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మేడారం, చుట్టుపక్కల ప్రాంతాలకు భక్తులు, పర్యాటకుల సంఖ్య పెరుగుతున్నందున..బస్సు సర్వీసులను పెంచాలని అధికారులకు సూచించారు. అయితే మంత్రి సీతక్క తన హోదాను పక్కన పెట్టి ఆర్టీసీ బస్సులో సాధారణ ప్రయాణికురాలిగా ప్రయాణించి..మహిళలు, ఆర్టీసీ బస్సు, కండక్టర్ తో మాట్లాడి ఉచిత ప్రయాణంపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. మంత్రి తమతో పాటు ప్రయాణించి, అప్యాయంగా పలకించడంతో మహిళా ప్రయాణికుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# ఐదు గ్రామాలకు త్వరలో నక్షా మ్యాప్‌లు ఖరారు

- ఆ గ్రామాల్లో సర్వేమ్యాప్, భూధార్ అమలుకు యోచన
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూవునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృాఎత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ / ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్దతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృాఎప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అంశంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జాతీయ అంశంగా ఫోన్ టాపింగ్ వ్యవహారం తీసుకున్నట్లు తెలుస్తోంది. బిజెపి ఈ వ్యవహారాన్ని సీరియస్గా తీసుకున్నట్లు సమాచారం. సిబిఐ విచారణ పట్టుపడుతున్న బిజెపి. పార్లమెంట్ సమావేశాల దృాఎష్ట్యా ఈనెల 28న హాజరవుతున్నట్లు సిట్ కు లేఖ రాసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అదేరోజు సంజయ్ తోపాటు సిట్ విచారణకు హాజరుకానున్న సంజయ్ వ్యక్తిగత సిబ్బంది. కేంద్ర నిఘావర్గాల ద్వారా కీలక సమాచారం, ఆధారాలు సేకరించిన బండి సంజయ్. సిట్ ఎదుట కేంద్ర మంత్రి పలు ఆధారాలను సమర్పించే అవకాశం. జడ్జీల ఫోన్లను సైతం ట్యాప్ చేయడంపట్ల బీజేపీ సీరియస్ అన్నట్లుగా సమాచారం.భార్యభర్తల బెడ్రూం మాటలను ట్యాప్ చేయడాన్ని సీరియస్ గా పరిగణిస్తున్న బీజేపీ అధిష్టానం. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని హైకోర్టులో కేసు వేసిన బీజేపీ లీగల్ సెల్.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ పాత్రపై ఆధారాలు సేకరిస్తున్న ఐబీవర్గాలు. ఇప్పటికే పెద్దాయన(కేసీఆర్) చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని సిట్ ఎదుట రాధా కిషన్ రావు అంగీకరించారు.డీజీపీ ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు వెల్లడించిన ప్రభాకర్ రావు.కేసీఆర్, కేటీఆర్ ల చుట్టు బిగిస్తున్న ఉచ్చు. ఈనెల 28న బండి సంజయ్ సిట్ ఎదుట ఏం చెప్పబోతున్నారనే అంశంపై వినిపిస్తోంది.

# యువతకు ఉపాధి కోసం కొత్త పరిశ్రమలు

- చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ప్రభుత్వం మాది
- పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నాం
- తెలంగాణ అభివృద్ధితో పారి శ్రామిక వేత్తలకూ భాగం
- పారిశ్రామిక సంఘాల ప్రతినిధుల భేటీలో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ : తెలంగాణకు కొత్త పరిశ్రమలు రావాలి. ఇక్కడి యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృాఎత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఐఐ, ఫిక్కీ, ఎఫ్ టీసీసీఐ, ఎలీప్, టిఫ్, టాప్మా, టీఎస్ టీఎంఏ తదితర పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమవుతున్న పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం. చట్టాలు, నిబంధనల పేరిట వారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. రాష్ట్రంలోని ప్రతి పరిశ్రమను కాపాడుకుంటాం. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎంఎస్ఎంఈ రంగానికి అండగా ఉంటాం. అలాగే... కార్మికుల ప్రయోజనాలను కాపాడుతాం అని వివరించారు. గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్షంగా వ్యవహరించం. మాది అందర్నీ కలుపుకుని పోయే ప్రభుత్వం. రాష్ట్రాభివృాఎద్ధి కోసం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. వాటిని ఆచరణలో పెడతాం. పారిశ్రామికాభివృాఎద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రయాణంలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించాం. అందుకే... పలు పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మేధో మథనం చేశాం అని పేర్కొన్నారు. పారిశ్రామికాభివృాఎద్ధిలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారింది. ఏడాదిన్నర వ్యవధిలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకొచ్చాం. ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా ఉపాధి కల్పించాం. అయినా... రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయంటూ బీఆర్ఎస్, బీజేపీ మాపై దుష్ప్రచారం చేస్తుంది అని కొత్తగా రాష్ట్రానికొచ్చిన పెట్టుబడుల గురించి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృాఎద్ధికి తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించారు. సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో తెలంగాణ మినమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్, ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సమీవుద్దీన్, రాజీవ్ వెంకటరమణ, రాంచంద్రావు, శేఖర్ రెడ్డి, జయదేవ్, రాజీవ్, సుజాత, రమాదేవి, సుధీర్ రెడ్డి, సునీల్, గౌతమ్, అరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలకు పరాకాష్ఠ

- చట్టం, న్యాయం, ధర్మాన్ని మరిచి దారుణంగా ప్రవర్తిస్తోంది
- కాంగ్రెస్ పార్టీలో మేధావుల కొరత ఏర్పడిందా? లేక అతిమేధావులు ఎక్కువయ్యారా?
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాచం వెంకటేశ్వర్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాజకీయ ప్రయోజనాల కోసమే తెలంగాణ ప్రజలను అయోమయానికి గురి చేస్తూ పబ్బం గడువుకునే ప్రయత్నాలు చేస్తున్నారనీ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాచం వెంకటేశ్వర్లు ఆరోపించారు బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిందన్నారు. మల్లికార్జున ఖర్గే కారు.. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారిని కామారెడ్డికి తీసుకొచ్చి, కాంగ్రెస్ను గెలిపిస్తే స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోను ప్రకటించిన వారు, కామారెడ్డి డిక్లరేషన్ చేసినవారు చట్టాల గురించి, కోర్టుల తీర్పుల గురించి మరిచిపోయారా? తెలంగాణ కన్నా ముందే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అక్కడ కూడా కులగణన చేస్తామని చెప్పి, తప్పులతడకగా చేసి చివరకు వెనక్కు తీసుకొందన్నారు. కాంగ్రెస్ హైకమాండ్ రెండోసారి కులగణనను పూర్తిగా చేయమని చెబితే సిద్ధరామయ్య ప్రభుత్వం చేతులెత్తేసింది. అటువంటి కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై విమర్శలు చేసే నైతిక అర్హత లేదు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు న్యాయ కోవిదుడు. అదుకే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంలో చట్టపరంగా, న్యాయపరంగా ఎటువంటి అడ్డంకులు ఉన్నాయో స్పష్టంగా వివరించారు..9వ షెడ్యూల్ అంటే ఏంటో, రాజ్యాంగం మతపరమైన రిజర్వేషన్లను ఎందుకు అనుమతించదో స్పష్టంగా చెప్పారు. చట్టపరమైన, న్యాయపరమైన అడ్డంకులను అధిగమించేందుకు న్యాయసలహాలు తీసుకున్నారా లేదా అనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ వివరణ ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి రాజకీయం చేయడం బాధాకరం. అసెంబ్లీలో తీర్మానం లేకుండా, పంచాయతీరాజ్ చట్టంలో సవరణ చేయకుండా ఆర్డినెన్స్ తీసుకొచ్చామంటూ కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకుంటోంది. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్ చట్టపరమైన, న్యాయపరమైన అడ్డంకులను పరిష్కరించాలి.అసలు బీసీలపై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనూ, ఇప్పటి దాకా ఒక్క బీసీని కూడా ముఖ్యమంత్రిగా నియమించలేదు. యూపీఏ పాలనలో 27 శాతం మంత్రిపదవులు బీసీలకు ఇచ్చిన సందర్భం లేదు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ప్రధానమంత్రి చేయలేదు.రెండు సంవత్సరాల క్రితం ఉదయ్పూర్ డిక్లరేషన్లో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో బీసీలకు రెండు అసెంబ్లీ సీట్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. అలాంటివారు ఏ మొహంతో ప్రజలముందుకు వెళ్తారు.బీసీ రిజర్వేషన్ల అమలుపై చట్టసవరణ చేయడం, న్యాయబద్ధత కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

## బీసీ గురుకుల సమస్యలపై బీసీ కమిషన్‌కు ఫిర్యాదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిసికమిషన్ తెలంగాణ చైర్మన్ నిరంజన్ మెంబర్స్ సురేందర్ రాపోలు జైప్రకాష్ బాలా లక్ష్మి తో బిసి కమిషన్ కార్యాలయం లో ఓబీసీ మోర్చా తెలంగాణ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు కార్యదర్శి ప్యారసాని వెంకటేష్ ,జక్కలి రాజు ,అధికార ప్రతినిధి ,రాజు నేత, పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర గురుకుల పనితీరు పైన అధికారుల పనితీరు వసతులు లేక విద్యార్థులు పడుతున్న కష్టాలు బిసి కమిషన్ కు వివరించి దర్యాప్తు జరిపి గురుకుల వసతులు మెరుగు పరచాలని కోరడం జరిగింది.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**MANCHERIAL**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **23.10.2025** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground floor, H.NO.8-576,577, Main Road,
Opposite Srinivasa Theater, Mancherial,
Mancherial District, Telangana State,
Pin - 504208.
Phone No - 08736255195, 09188904323, 09567168887.
Email id: mgman2488@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

## సీఎం రేవంత్ రెడ్డి యూత్ ఐకాన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రేవంత్ రెడ్డి యూత్ ఐకాన్ రేవంత్ రెడ్డిని చూసి యువత రాజకీయాల్లోకి రావాలని ఆసక్తి చూపిస్తున్నారనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. బుధవారం గాంధీభవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు వివేకానందుని విజ్ఞానం భగత్ సింగ్ పోరాటపటిమా చేగువేరా ధీరత్వం ఉండాలని అన్నారు. టిఆర్ఎస్ అయంలో యువత ను బానిసలుగా మార్చారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో డ్రగ్ మాఫియా కారణంగా ఎంతోమంది యువత వారి జీవితాలను దుర్భరంగా చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత డ్రగ్, పబ్ కల్చర్ పై ఉక్కు పాదం మోపారన్నారు. ప్రత్యేకించి యువత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాజకీయాల్లోకి రావాలని ఆసక్తి చూవుతున్నారని ఇది మంచి పరిణామం సత్యం శ్రీరంగం తెలిపారు.

Keshav Memorial Engineering College
Survey No. 35, Kachavanisinagram (V), Ghatkesar (M) Medchal - Malkajgiri Dist.
Ph. no.: 040-29560274. www.kmec.in
Approved by AICTE and Affiliated to Osmania University, Non-minority Institution.
Spot admissions will be held for the left-over seats in CSE-01 branch as per vacancies given by The Convenor, TGECET on 26 July 2025 before 12.00 PM. Vacancy details and categories are displayed on TGCET portal. Those who have not taken admission anywhere and holding all original certificates on hand can attend the spot admission along with their parents. If granted admission, Parent should be ready to pay the tuition fee (Rs. 70,000/- (at DD for tuition fee) plus other government prescribed fee of Rs. 1,300/- (TGECET Qualified students ) & Rs. 2,100/- (Non Qualified students). Fee reimbursement is not applicable for the candidates admitted in spot admissions. Allotment will be made as per relevant guidelines.
Date: 24/07/2025 PRINCIPAL

# విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం

- నిరుపేదలకు విద్య అందితే సమాజ హితం కోసం పనిచేస్తారు
- ఉద్భవ్ పాఠశాల ఇతర పాఠశాలలకు ఆదర్శంగా ఉండాలి
- విద్యాసేవ ఉత్తమ సేవ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- ఉద్భవ్ పాఠశాల పేద విద్యార్థుల్లో వెలుగు నింపుతుంది
- బిజెపి డాక్టర్ జితేంద్ర
- పేద విద్యార్థుల కోసం ఫతేనగర్‌లో కొత్త ఉద్భవ్ పాఠశాల క్యాంపస్‌ను ప్రారంభించిన చీఫ్ సెక్రటరీ, డిజిపిలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, అహ్మదాబాద్ పూర్వ విద్యార్థుల సంఘం హైదరాబాద్ చారిటబుల్ ట్రస్ట్ (ఐఐఎం ఏ ఏ ఏ హెచ్సిటి) ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కోసం హైదరాబాద్ లోని ఫతేనగర్ పరిధిలోని శాస్త్రి నగర్ లో ఉద్భవ్ పాఠశాలను చీఫ్ సెక్రటరీ కే .రామకృాఎష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ లు బుధవారం నాడు ప్రారంభించారు. ప్రతిష్టాత్మకమైన మేనేజ్మెంట్ కళాశాలలో ఒకటైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, అహ్మదాబాద్ లో చదువుకున్న పూర్వ విద్యార్థులైన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎస్వి రమణమూర్తి, షణ్ముఖ, హరీష్ కుమార్, సీతారాం , హర్షలు బోర్డు ట్రస్టీలుగా ఈ ఉద్భవ్ పాఠశాల ను ప్రారంభించారు. మురికివాడ ప్రాంతాల కు చెందిన బాల బాలికలకు విద్యను అందించాలని సదుద్దేశంతో ఈ పాఠశాల ద్వారా ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు నాణ్యమైన విద్యను భోధించనున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృాఎష్ణారావు మాట్లాడుతూ పేద విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపేందుకు నెలకొల్పిన ఈ పాఠశాల విజయవంతంగా కొనసాగాలని అభిలాషించారు. ప్రజలకు అందించే ఉత్తమ సేవ విద్య అని అభివర్ణించారు. తాను సైతం ఈ రకమైన పాఠశాలలో విద్యను అభ్యసించానని, విద్యార్థులలో ఉన్న సామర్థ్యాన్ని వెలికి తీసి వారికి చక్కటి భవిష్యత్తు ఇవ్వాలని సూచించారు. పేద విద్యార్థులకు సహాయపడేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ విద్యను అభ్యసించడానికి పేద గొప్ప తేడాను ఉండవని అందరిలోనూ ప్రతిభ ఉంటుందన్నారు. పురాణాలలో చెప్పినట్లు హనుమంతుని బలం తనకు తెలియనట్టుగా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ ను ఉపాధ్యాయులు కనుగొని వారిని సరైన మార్గంలో నడిపించినట్లయితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించవచ్చు అన్నారు. పేద విద్యార్థుల కోసం ఐఐఎంఏ పూర్వ విద్యార్థుల సంఘం నెలకొల్పిన ఉద్భవ పాఠశాల పేద విద్యార్థుల జీవితాలలో వెలుగు నింవుతుందన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు ఆర్. రవి కుమార్ మాట్లాడుతూ....కొత్త ఫతేనగర్ క్యాంపస్ రసూల్పురా మరియు ఫతేనగర్ మురికివాడ ప్రాంతాల పిల్లలకు ఆశాకిరణంగా నిలుస్తుందనీ అభిప్రాయపడ్డారు. నాణ్యమైన విద్యను బోధించడం ద్వారా పేద ప్రజల హృాఎదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు.శివకుమార్ మాట్లాడుతూ.... ఈ క్యాంపస్ ప్రారంభంతో, తెలంగాణ రాష్ట్ర బోర్డు సిలబస్ ప్రకారం ఎల్కేజీ నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు సేవలందించనున్నామన్నారు.విలువలతో కూడిన విద్యను బోధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.ఫండ్ రైజింగ్ కమిటీ చైర్మన్ టి. మురళీధరన్ ఉద్భవ్ పాఠశాలల విశిష్టతను తెలియజేశారు. ఉన్నత విద్య మరియు అర్థవంతమైన కెరీర్లను అందిస్తున్నాయన్నారు .కాగా, గతంలో నెలకొల్పిన ఉద్భవ పాఠశాలతో కలిపి ప్రస్తుతం1,086 మంది విద్యార్థులు ,55 మంది ఉపాధ్యాయులు,3 ప్రధానోపాధ్యాయులు ,11 మంది సహాయక సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ఫతేనగర్ క్యాంపస్లో జరిగిన ఈ కార్యక్రమంలో కోరమండల్, ఈ వై, సిగ్నోడ్, ఆర్బిఎల్ బ్యాంక్, నా కూడా కెమికల్స్ ప్రతినిధులతో పాటు శాంత కుమారి, వీరేశ్వర్, రంగా కోట, తిరుమల రావు లను చీఫ్ సెక్రటరీ, డిజిపిలు సన్మానించారు.

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ వారి కార్యాలయం, ధర్మపురి, జిల్లా: జగిత్యాల్
**టెండరు ప్రకటన**
టెండరు ప్రకటన నెం. E1/03/DMP/Mptly/2025-26, తేది: 22-07-2025
పనుల సంఖ్య: 3. మొత్తం అంచనా వ్యయం: రూ. 39.00 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ - మ॥ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది:-24-07-2025 4.00 గం॥లకు. టెండర్లు స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం: 31-07-2025 మ॥ 4.00 గం॥లకు. టెండర్లు తెరచు తేది: 31-07-2025 4.00 గం॥ల తరువాత. ఇతర వివరములకు సంప్ర॥ ఫోన్ నెం. 8555848006. ఇ-మెయిల్: http://tender.telangana.gov.in. సం/- మునిసిపల్ కమీషనర్, ధర్మపురి మునిసిపాలిటీ
DIPR.RO.No.5416-PP/CL/Advt/1/2025-26 , Dt: 23-07-2025

**GEETHANJALI**
**COLLEGE OF ENGINEERING & TECHNOLOGY**
Estt : 2005
Cheeryal (V), Keesara (M), Medchal Dist. - 501 301
(Approved by AICTE, Accredited by NBA & NAAC with 'A+' Grade, Autonomous by UGC)
Phone : 9182058188

**ECET-2025 LATERAL ENTRY SPOT ADMISSIONS-B. TECH-II YEAR**

Few seats are available in II-year B.Tech in (CIV, MEC, EEE, CSE & CSD) Interested candidates can attend for spot admissions with all the originals certificates on 26-07-2025 at 11.00am in the college. Admissions will be made as per guidelines issued by the Convenor, TGECET-2025

\- Secretary

సంపాదకీయం
editpage@suryaa.com

## రాజకీయ సంక్షోభం నుండి జపాన్ తేరుకుంటుందా?

ప్రపంచవ్యాప్తంగా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలలో జపాన్ ముఖ్యమైన స్థానం కలిగిఉంది. క్రమశిక్షణ, సాంకేతిక ఆవిష్కరణలు, సంప్రదాయ-ఆధునిక విలువల మేళవింపు, మరియు ఉత్పాదకతలో జపాన్ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అయితే, ఇటీవలి పార్లమెంటరీ ఎన్నికల్లో ప్రధానమంత్రి షిగేరు ఇషిబా నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం మెజారిటీని సాధించడంలో విఫలమైన నేపథ్యంలో, జపాన్ రాజకీయ వ్యవస్థలో తీవ్రమైన అస్థిరత నెలకొంది. ఇషిబా నేతృత్వంలోని పాలక సంకీర్ణ కూటమి ఓటర్లను ఆకట్టుకోవడంలో విఫలమవ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల్లో పెరిగిన అసంతృప్తి, ప్రతిపక్షాల శక్తివంతమైన ప్రస్తావన, అధికార పక్షంలోని అంతర్గత విభేదాలు వంటి అంశాలు ఈ ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. దీనివల్ల దేశపాలనలో భవిష్యత్ అనిశ్చితి ఏర్పడటమే కాక, ఇషిబా ప్రభుత్వం తన రాజకీయ భవితవ్యాన్ని ఎలా నిర్ధారించుకుంటుందన్నది అనుమానంగా మారింది.జపాన్ రాజకీయ వ్యవస్థ పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతులపై ఆధారపడి ఉంది. ఇందులో ప్రధానమంత్రిని ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకోరు. ప్రజల ద్వారా ఎన్నుకోబడిన సభ్యులే ప్రధానమంత్రిని ఎన్నుకుంటారు. అయితే ఈ వ్యవస్థలో పార్టీలు మెజారిటీ సాధించకపోతే, అనేక పార్టీల మద్దతుతో ఏర్పడే సంకీర్ణ ప్రభుత్వం అనివార్యమవుతుంది. ఇటీవలి కాలంలో రాజకీయాల్లో ఏర్పడిన అస్థిరత, విభజనలు, ప్రజల్లో పెరిగిన అసంతృప్తి నేపథ్యంలో షిగేరు ఇషిబా ఒక సంకీర్ణ కూటమిని ఏర్పాటు చేసి అధికారంలోకి వచ్చారు.ఇషిబా నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో మితవాదులు, కొంతమంది జాతీయవాదులు, స్వతంత్ర ఎంపీలు భాగస్వాములయ్యారు. వారి పాలన మొదట్లో కొన్ని నూతన సంస్కరణలపై దృష్టి పెట్టింది.పాలనలో కొరతలు తీవ్ర స్థాయిలో ప్రజలను నిరా శకు గురిచేశాయి. పింఛన్ సంస్కరణలు, జీఎస్టీ విధానం, విద్యా రంగ అభివృద్ధికి తీసుకు వచ్చిన చర్యలు ప్రజలలో ఆశించిన స్థాయిలో స్పందన తెచ్చుకోలేకపోయాయి. ముఖ్యంగా, యువతలో నిరుద్యోగం, జీవిత ఖర్చుల పెరుగుదల వంటి రోజువారీ సమస్యలు తగినంతగా పరిష్కరించబడలేదనే విమర్శలు తీవ్రంగా వినిపించాయి. సంకీర్ణ ప్రభుత్వంలోని పార్టీల మధ్య అభిప్రాయ భేదాలు, ముఖ్యమైన విధాన నిర్ణయాల్లో స్పష్టత లేకపోవడం పాలనా అసమర్థతగా ప్రజల దృష్టిలో నిలిచింది. సంకీర్ణ భాగస్వామ్య పార్టీల ప్రాధాన్యం ఎక్కువవడంతో ముఖ్యమైన బిల్లులు, ఆర్థిక చట్టాలు పార్లమెంట్లో ఆమోదం పొందకపోవడం ప్రభుత్వ పనితీరును నెమ్మదింపజేసింది.

ఇదే సమయంలో ప్రతిపక్షాలు బలపడడం కూడా ఈ ఫలితాలకు కీలక కారణంగా మారింది. ముఖ్యంగా యువతలో ఆకర్షణ పొందే విధంగా కొత్త ప్రతిపాదనలు, డిజిటల్ మాధ్యమాలతో కూడిన ప్రచారం ద్వారా ప్రజల మనసులను గెలుచుకోవడంలో విపక్షాలు ముందున్నాయి. ప్రజల మధ్య నేరుగా చేర్చుకునే ప్రచార పద్ధతులు, స్థానిక సమస్యలపై సంభాషణలు, నూతన నాయకత్వాన్ని పరిచయం చేయడం వంటివి విపక్షాల విజయానికి దోహదం చేశాయి. ప్రజలు ఇప్పటికే ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయిన సమయంలో విపక్షాలు సమ-ర్థవంతంగా తమ స్థానాన్ని ఏర్పరచుకోవడంలో విజయవంతమయ్యాయి. ఫలితంగా ఈ ఎన్నికల్లో అధికార పక్షానికి మెజారిటీ దక్కకపోవడం, ప్రతిపక్షాల ప్రాబల్యం పెరగడం సహజ పరిణామంగా మారింది.ఈ పరిణామాలతో ప్రధానమంత్రి ఇషిబా భవిష్యత్తు అస్పష్టంగా మారింది. ఆయనపై పార్టీ అంతర్గతంగా కూడా నమ్మక లోపం తలెత్తినట్టు తెలుస్తోంది. అనేక భాగస్వామ్య పార్టీలు ఇప్పుడు తమ మద్దతును పునఃసమీక్షించే స్థితిలో ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇషిబా పాలనపై ప్రజల్లో నమ్మకం తగ్గిపోవడంతో పాటు, పార్టీలోనూ వ్యతిరేకత పెరుగుతున్నది. కొన్ని వర్గాలు కొత్త నాయకత్వాన్ని పరిచయం చేయాలన్న భావనను బలంగా ప్రస్తావిస్తున్నాయి. ప్రభుత్వానికి పరిపాలనా స్పష్టత లేకపోవడం, సమస్యలను పరిష్కరించడంలో నిష్క్రియత, ప్రజల అభిప్రాయాలకు విలువ లేకపోవడం వంటివి ప్రస్తుతం ఇషిబాకు ఎదురవుతున్న కీలక అడ్డంకులుగా మారాయి.

జపాన్ రాజకీయ పరిస్థితులపై ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నప్పటికీ, దేశం టెక్నాలజీ రంగంలో మాత్రం మరింత వేగంగా ముందుకు సాగుతోంది. రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, హైడ్రోజన్ ఎనర్జీ, అంతరిక్ష పరిశోధన, మెడికల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో జపాన్ ప్రపంచదేశాలకంటే ముందుండే నూతన ప్రమాణాలను నెలకొల్పుతోంది. ప్రముఖ టెక్ కంపెనీలు, పరిశోధనా సంస్థలు, యూనివర్సిటీలు కలిసి పని చేస్తూ అనేక విప్లవాత్మక ఆవిష్కరణలకు దారితీస్తున్నాయి. అంతర్జాతీయంగా కూడా జపాన్ టెక్నాలజీని కేంద్రంగా చేసుకుని వ్యాపార ఒప్పందాలను గణనీయంగా విస్తరిస్తోంది. ప్రభుత్వ స్థాయిలో పరిపాలనలో కొంత లోపాలు ఉన్నా, ప్రైవేట్ రంగం మరింత శక్తివంతంగా పనిచేస్తోంది. ఇది జపాన్కు ప్రత్యేకమైన శక్తిగా మారింది. రాజకీయంగా అస్థిరత ఉన్నా, అభివృద్ధి యాంత్రికతపై ఆధారపడే ఈ దేశం వృద్ధిని కొనసాగించడం ఆశాజనకమే.

జపాన్లో రాజకీయ అస్థిరత పెరుగుతున్న కొద్దీ, ఆర్థిక రంగంపై దాని ప్రభావం మరింత స్పష్టమవుతోంది. ఇషిబా నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం మెజారిటీ కోల్పోవడంతో పెట్టుబడిదారుల్లో అనిశ్చితి పెరిగింది. ముఖ్యంగా విదేశీ పెట్టుబడులు కొంత వెనక్కి తగ్గిన సూచనలు కనిపిస్తున్నాయి. రాజకీయంగా ప్రభుత్వం స్థిరంగా లేకపోతే విధానాలు ఎప్పుడైనా మారవచ్చన్న భయంతో బహుళజాతి కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను సమీక్షించుకునే పద్ధతిని ప్రారంభించాయి. దేశ ఆర్థిక స్థిరత్వంపై దీని ప్రభావం మాదిరిగానే ఉన్నా, పూర్తి స్థాయిలో ఇది ఒక సంక్షోభంగా మారుతుందా అన్నది ఇంకా నిర్ధారణ కావాల్సిన విషయం. కానీ, రాజకీయాల్లో స్థిరత్వం లేకపోతే అభివృద్ధి దిశగా తీసుకునే నిర్ణయాలన్నీ ఆలస్యం కావడం వల్ల ఆర్థిక వృద్ధికి ఆటంకం కలగడం సహజం.ప్రభుత్వ విధానాలపై స్పష్టత లేకపోవడం, ముఖ్యంగా పన్నుల విధానం, వ్యాపార నిబంధనలలో అనిశ్చితి వంటి అంశాలు చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై భారీ ప్రభావం చూపుతున్నాయి. నిరుద్యోగం కూడా ఈ కాలంలో కొంత మేర పెరిగినట్టు అధికారిక గణాంకాలు సూచిస్తున్నాయి. విద్యావ్యవస్థ, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయాలు రాజకీయంగా నిలిచిపోవడంతో పడుతుండటం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ప్రభుత్వ స్పందనపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంకీర్ణ ప్రభుత్వం నిబంధనలపై ఏకపక్షంగా మారే వ్యూహాలు, నిర్ణయాలపై ఓ మిగిలిన అనిశ్చితి ప్రజలకు భద్రత లేనిపోనివిగా కలిగిస్తోంది. ఇక అంతర్జాతీయంగా జపాన్ పాత్ర కూడా ఈ రాజకీయ పరిణామాల వల్ల ప్రభావితమవుతోంది. ముఖ్యంగా ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో చైనా పెరుగుతున్న ప్రాబల్యం నేపథ్యంలో, జపాన్ తన భద్రతా, వ్యూహాత్మక పాలసీలను మరింత ధైర్యంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. కానీ రాజకీయంగా కొత్త మార్పులు, నాయకత్వ భద్రతపై ప్రశ్నలున్న సమయంలో ఈ విధానాల్లో సమర్థత కొరవడే ప్రమాదం ఉంది. అమెరికాతో జపాన్కు ఉన్న భద్రతా ఒప్పందాల పరంగా ప్రజలు తీసుకునే స్థితిలో ఉన్నా, దేశంలోని రాజకీయ సంక్షోభం కారణంగా విదేశాంగ విధానాల్లో కూడ ఓ స్పష్టత లోపం బలపడుతున్నాయి. ఇది జపాన్ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా దెబ్బతీసే అవకాశం ఉంది. అయితే వీటి నడుమ, జపాన్ ప్రజలు తమ భవిష్యత్తు పట్ల ఆశలు కోల్పోకుండా ఉన్నారు. ఇది చరిత్రలోనే వారికి సహజమైన లక్షణం. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జపాన్ తిరిగి పునర్నిర్మాణం సాధించిన విధానం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. ఇప్పటికీ అదే మానసిక స్థితితో ప్రజలు మార్పును కోరుతూ, స్వచ్ఛమైన నాయకత్వాన్ని ఆశిస్తూ ఉన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల పాత్ర అత్యంత కీలకమైనదని జపాన్ నిరూపించిన అనేక సందర్భాలున్నాయి. ఇప్పుడు కూడా ప్రజల ఓటుతో సంకీర్ణ ప్రభుత్వాన్ని తిరస్కరించడం, ఒక దిశగా కొత్త మార్గాన్ని సూచిస్తోంది.ఈ సుదీర్ఘ రాజకీయ సంక్షోభంలో, టెక్నాలజీ రంగం మాత్రం తన స్పీడును తగ్గించకుండా ముందుకు సాగుతుండటం నిజంగా ఆశ్చర్యకరం. ప్రభుత్వ మద్దతు తక్కువగా ఉన్నా, ప్రైవేట్ టెక్ కంపెనీలు స్వతంత్రంగా ముందుకు సాగుతున్నాయి. ప్రత్యేకంగా రోబోటిక్స్ రంగంలో జపాన్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. అత్యంత ప్రజాదరణ పొందిన హ్యూమనాయిడ్ రోబో "అసిమో" నుంచి మొదలుకొని, తాజాగా వృద్ధుల సంరక్షణకు ఉపయోగించే కృత్రిమ మేధ ఆధారిత సహాయక రోబోలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయి. విద్యుత్ వాహనాల రంగంలో టొయోటా, నిస్సాన్ వంటి సంస్థలు ప్రపంచ మార్కెట్ను లక్ష్యంగా పెట్టుకుని కొత్తతరం కార్లను అభివృద్ధి చేస్తున్నాయి.

కృత్రిమ మేధస్సు రంగంలో జపాన్ సంస్థలు పరిశోధనలలో ముందుండే ప్రయత్నాలు చేస్తూ, ఆరోగ్యరంగంలో ఉపయోగపడే సాంకేతికతలు అభివృద్ధి చేస్తున్నాయి. కరోనా తర్వాత ఆరోగ్య పరిశోధన, జెనోమిక్ అనాలిసిస్, వైరస్ స్కానింగ్ వంటి రంగాల్లో బలంగా ప్రవేశించాయి. అంతేకాదు, గ్రీన్ ఎనర్జీ విషయంలోనూ హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్స్, సోలార్ ఇన్నోవేషన్, సముద్ర శక్తి వినియోగం వంటి ప్రయోగాలలో జపాన్ ముందుంది. అంతర్జాతీయంగా ఈ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించడంలో జపాన్ విజయవంతమవుతోంది. ప్రభుత్వ స్థాయిలో బలహీనతలు ఉన్నా, టెక్నాలజీ రంగంలో ప్రైవేట్ సంస్థల అంకితభావం దేశ అభివృద్ధికి కిరణంగా నిలుస్తోంది.ఇలాంటి విభిన్న దృశ్యాలలో, జపాన్ ప్రజలు ఇప్పుడు తమ దేశానికి కావలసినది స్థిరమైన నాయకత్వం, సమర్ధవంతమైన పాలన, శాంతియుత వాతావరణం అన్న విషయాన్ని అర్థం చేసుకుంటున్నారు. ప్రజల ఆశలు తీర్చగల నాయకత్వం ఎవరు అందిస్తారో అనే ప్రశ్నకు సమాధానం కోసం ఎదురుచూస్తున్నారు. ఓటు హక్కు ద్వారా మార్పును కోరిన ప్రజలు, ఇప్పుడు కొత్త మార్గాన్ని ఆశిస్తూ ఉన్నారు. ఈ రాజకీయ సంక్షోభం జపాన్ను ఓ మేల్కొలుపుగా మారుతుందా లేక మరింత చీకటిలోకి నడిపిస్తుందా అన్నది రానున్న రోజుల మీదే ఆధారపడి ఉంటుంది.

# రాజకీయ ప్రపంచానికి కొత్త పాఠం - ధన్‌ఖడ్ రాజీనామా



■ అనారోగ్య కారణాల తో పదవీ నుంచి వైదొలగిన వైనం ■ ఉపరాష్ట్రపతి రాజీనామాతో సామాజిక రంగాల్లో అనేక చర్చలు, వివాదాలు ■ రాజీనామా చేయడానికి రాజకీయ ఒత్తిడి చేసారంటున్న విపక్షాలు ■ న్యాయమూర్తి యశ్వంత్ వర్మను తొలగించే అభిశంసన మరో అంకం ■ ఉన్నతపదవులలోని వ్యక్తులను గౌరవించాల్సిన సంప్రదాయం కొనసాగాలి

**తేజస్వి**
**హైదరాబాద్**

జగ్దీప్ ధన డ్ భారత ఉపరాష్ట్రపతిగా ఉన్న సమయంలో అనారోగ్య కారణాల వల్ల మధ్యలో తన పదవీ నుంచి రాజీనామా చేశారు. భారత రాజ్యాంగ చరిత్రలో ఇది చాలా అరుదైన, ప్రత్యేకమైన సంఘటన. ఉపరాష్ట్రపతి పదవీ నుంచి ఈ విధంగా మధ్యలో రాజీనామా చేయడం భారతదేశంలో ఇంతవరకు జరగలేదు. సాధారణంగా ఉపరాష్ట్రపతి ఐదు సంవత్సరాల పూర్తి కాలం పనిచేస్తారు. కానీ ఈసారి అనారోగ్యం కారణంగా ముందే రాజీనామా చేయడంతో దేశంలో రాజకీయ, సామాజిక రంగాల్లో అనేక చర్చలు, వివాదాలు ఏర్పడ్డాయి.

అధికార వర్గాలు ఈ రాజీనామాకు అతని ఆరోగ్యమే ప్రధాన కారణం అని ప్రకటించగా, కొంతమంది రాజకీయ విశ్లేషకులు, విపక్షాలు దీని వెనుక మరింత రాజకీయ కారణాలు ఉండవచ్చని భావించారు. గతంలో కూడా ధన డ్ రాజ్యసభలో చాలా చురుకైన, సూటిగా, కొన్నిసార్లు విమర్శాత్మక వ్యాఖ్యలతో అందరి దృష్టి ఆకర్షించారు. ఆయన ప్రభుత్వ వర్గాల మీద తన అసంతృప్తిని వివిధ సందర్భాల్లో ప్రదర్శించారు. ఈ కారణంగా కూడా ఆయన పదవీ నుంచి రాజీనామా చేయడానికి రాజకీయ ఒత్తిడి ఉండొచ్చు అని అనుకున్నారు. అయినప్పటికీ, అధికార వర్గాలు ఆరోగ్య సమస్యలే నిజమైన కారణమని స్పష్టం చేశాయి.

భారత రాజ్యాంగ ప్రకారం, ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయినప్పుడు, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ తాత్కాలికంగా ఉపరాష్ట్రపతి బాధ్యతలు నిర్వర్తిస్తాడు. ఈ విధంగా, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ప్రస్తుతం తాత్కాలిక బాధ్యతలు తీసుకున్నారు. ఉపరాష్ట్రపతి స్థానానికి ఖాళీ ఏర్పడిన తర్వాత ఆరు నెలల్లో కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నికలు జరగాల్సి ఉంటుంది. ఈ ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుంది. ఈ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను పరిచయం చేస్తారు.

ప్రస్తుతం, భారతదేశంలో అధికార పార్టీలలో సీనియర్ నాయకులు, అనుభవజ్ఞులు ఉపరాష్ట్రపతి స్థానానికి సిఫారసు కావచ్చు. మరింతగా, విపక్ష పార్టీలు కూడా తమ అభ్యర్థులను సమర్పించి, ఈ పదవీ కోసం పోటీపడతారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలు రాజకీయ సమతౌల్యానికి, వివిధ రాజకీయ వర్గాల వ్యూహాలకు కీలక అవకాశాలుగా పరిగణించబడతాయి.

ఈ పరిణామం భారత రాజకీయ వ్యవస్థలో కొంత అస్థిరతను తెచ్చినప్పటికీ, రాజ్యాంగ ప్రక్రియలు సక్రమంగా కొనసాగుతున్నాయి. ఉపరాష్ట్రపతి పదవీ ఖాళీ అయినప్పటికీ, దేశ పార్లమెంటరీ వ్యవస్థ స్థిరంగా పనిచేస్తోంది. కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నికల ద్వారా ఈ అస్థిరత తొలగి, స్థిరత్వం కోల్పోయిన స్థితిగతులను తిరిగి పొందగలుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

భారత ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన డ్ రాజీనామాకు సంబంధించిన వెనుక కోణాల్లో మూడింటి గురించి ముఖ్యంగా చర్చ జరుగుతోంది. ఈ మూడు సిద్ధాంతాలు సహా వాస్తవ పరిస్థితులను బాగా అర్థం చేసుకోవడం అవసరం. మొదటగా, ధన డ్ రాజ్యసభ ఛైర్మన్ గా ఉన్న సమయంలో 68 మంది విపక్ష ఎంపీల మద్దతుతో న్యాయమూర్తి యశ్వంత్ వర్మను తొలగించే చట్టం ఆమోదించడంతో పరిణామాలు మొదలయ్యాయి. ఈ న్యాయమూర్తి అధికారిక నివాసం నుంచి భారీ మొత్తంలో నగదు దొరికిన విషయం పెద్దగా వార్తలలో నిలిచింది. పార్లమెంటు వర్షాకాల సమావేశంలో ఈ మోషన్ను ఉపరాష్ట్రపతి ధన డ్ స్వీకరించి, మేనేజిమెంట్ కార్యదర్శికి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎందుకంటే, కేంద్ర ప్రభుత్వం ఈ న్యాయమూర్తిపై దాడి జరపడానికి సిద్ధంగా ఉండగా, ముందుగా ఆమోదించడం వారి వ్యూహానికి అడ్డుకిందైంది. దీంతో జేపీ నడ్డా, కిరణ్ రిజిజూ వంటి కీలక మంత్రులు ధన డ్ ఏర్పాటు చేసిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశానికి హాజరు కాలేకపోయారు. ఈ ఘటనలు ధన డ్ కి వ్యతిరేకంగా ప్రభుత్వం నో-కన్ఫిడెన్స్ మోషన్ తీసుకొచ్చే అవకాశాలు ఎక్కువవ-య్యాయని చర్చలు మొదలయ్యాయి.

రెండవ సిద్ధాంతం జేపీ నడ్డా వ్యాఖ్యలపై స్పందన. రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రసంగ సమయంలో నడ్డా "నేను చెప్పేదే రికార్డ్ లోకి వెళ్లుతుంది, మీరు మాట్లాడేది కాదు" అని ఉద్దేశపూర్వకంగా అన్నారు. ఈ మాటలు ఉపరాష్ట్రపతి అధికారాన్ని అవమానించేవిగా భావించబడ్డాయి. ఛైర్మన్ స్థానాన్ని గౌరవించడం చాలా ముఖ్యమైన అంశం. ఈ వ్యాఖ్యలు ధన డ్ ని తీవ్రంగా కలవరపరిచి ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే, జేపీ నడ్డా తన వ్యాఖ్యలు విపక్ష ఎంపీలపై చేసిన విమర్శల కారణంగా అని వివరణ ఇచ్చారు. అయినప్పటికీ, ఈ విషయం ఆందోళన కలిగించింది.

మూడవ సిద్ధాంతం ధన డ్ న్యాయవ్యవస్థపై విమర్శలపై దృష్టి సారిస్తుంది. 2022లో ఉ పరాష్ట్రపతి పదవి స్వీకరించాక,ఆయన న్యాయవర్గంపై గట్టి విమర్శలు పలికారు. ప్రత్యేకంగా "జుడీషియల్ ఓవర్రీచ్" (న్యాయవర్గ అధికారం అసంగతంగా పెరుగుతుందంటూ) విషయంలో ఆయన తీవ్రంగా మాట్లాడారు. ప్రత్యేకంగా జాతీయ న్యాయ నియామక కమిషన్ చట్టం రద్దు చేసిన సుప్రీం కోర్టుపై ఆయన తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విమర్శలు ప్రభుత్వ అభిప్రాయాలను ప్రతిబింబిస్తున్నాయని భావించి ఆయనను తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఇది కూడా ఆయన రాజీనామా వెనుక ఒక కారణంగా భావిస్తున్నారు.

ఈ మూడు సిద్ధాంతాలు ప్రస్తుతం ఈ రాజినామాకి కారణాలు అయ్యి ఉండొచ్చని విశ్లేషకులు భావిస్తున్నా,అధికార వర్గాలు ధన డ్ ఆరోగ్యమే ఆయన రాజీనామాకు ప్రధాన కారణమని సూచించాయి. నిజంగా ఈ ఏడాది ప్రారంభంలో ఆయన గుండె సమస్యలకు చికిత్స పొందిన విషయాలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే, రాజకీయ పరిణామాలు, వ్యక్తిగత అసంతృప్తి కలగడంతో కూడా ఈ నిర్ణయం తీసుకున్నారని అనుమానాలు ఉన్నాయి. కాంగ్రెస్ ఎంపీ సుఖదేవ్ భగత్ "రాజకీయాల్లో ప్రతిదీ సరళంగా ఉండదు" అంటూ ఈ పరిస్థితి సంక్లిష్టమైనదని అభిప్రాయపడ్డారు.

ఈ రాజీనామా తర్వాత రాజ్యసభలో డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ తాత్కాలిక ఛైర్మన్గా బాధ్యతలు చేపట్టారు. ఈ పరిణామం కాంగ్రెస్, విపక్షాల మధ్య చర్చలకు, విభిన్న అభిప్రాయాలకు దారితీసింది. భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణ, పారదర్శకతకు మరింత ప్రాధాన్యం ఇస్తూ ఈ ఘటన ఒక మైలురాయిగా నిలిచింది.

మొత్తానికి, జగ్దీప్ ధన డ్ రాజీనామా వెనుక ఉన్న రాజకీయ, ఆరోగ్య, వ్యక్తిగత అనేక అంశాలను బట్టి ఈ సంఘటన భారతదేశ రాజకీయాల్లో ఒక చర్చాస్పద అంశంగా మిగిలిపోయింది. ఇది దేశ రాజకీయ వ్యవస్థలో పారదర్శకత, సమన్వయం అవసరాన్ని మరింత బలపరిచింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రాజకీయ వర్గాలు, నేతల మధ్య సామరస్యాన్ని పెంపొందించాల్సిన అవసరం స్పష్టం చేసింది.

ఈ పరిణామం భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయంగా నిలిచింది. దేశ రాజకీయాల్లో, పార్లమెంటరీ వ్యవస్థలో స్థిరత్వాన్ని కోల్పోకుండా పారదర్శకతతో ముందుకు సాగేందుకు ఇది ఒక శక్తివంతమైన పాఠం. కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కూడా ఈ పాఠాన్ని గమనించి, రాజకీయ వర్గాలు, నాయకులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆశించాలి. ఈ విధంగా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ... మళ్లీ చక్కెర పరిమళిస్తుందా?

**మన్నారం నాగరాజు**
**95508 44433**

■ దేశ పురాతన చక్కెర కర్మాగారంగా ప్రసిద్ధి ■ వేలాది మంది రైతులకు బాసటగా నిలచిన నాటి నిజాం సర్కారు ■ "షుగర్ బౌల్ ఆఫ్ తెలంగాణ"గా బోడన్ మారటానికి కారకం ■ నిర్వహణ లోపాలతో పాటు రాజకీయ ప్రేరణతో ప్రయివేటు పరం ■ ప్రైవేటీకరణ ఒప్పం రద్దుచేసి ప్రభుత్వం నిర్వహిస్తామన్న కాంగ్రెస్ హామీ గాలికి ■ కార్మిక వర్గాల ఆందోళనలు పట్టించుకోని ప్రభుత్వాల అధినేతలు

(నిన్నటి సంచిక తరువాయి)

నిజాంపురంలో ఎన్నో కుటుంబాలకు అన్నదాత. కానీ ఈ ఫ్యాక్టరీ మూతపడిన తర్వాత కార్మికుల జీవితాల్లో విపరీతమైన మార్పులు చోటు చేసుకున్నాయి. అప్పటినుంచి ఇప్పటివరకు వచ్చే రాజకీయాలన్నీ ఈ ఒక్క అంశంపై ఎన్నో హామీలు ఇచ్చినా, తీరని నిరాశలే మిగిలాయిఒకప్పుడు నిజాంసాగర్ ఒడ్డున గర్వంగా తలెత్తిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ, వేలాది కార్మి కులకు జీవనాధారంగా నిలిచింది. నిజాం పాలన కాలంలో స్థాపితమైన ఈ పరిశ్రమ, అనంతరం రాష్ట్ర పాలనలో భాగమై, అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవంతంగా నడిచింది. అయితే, రాష్ట్ర విభజనకు ముందే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే ఈ పరిశ్రమ ప్రైవేటీకరణ బారిన పడింది. ఇది స్థానికులకు వేసిన మొదటి మౌన గాయం.చంద్రబాబు నాయుడు ప్రైవేటీకరణకు పెద్దపీట వేస్తూ, "ప్రభుత్వం వ్యాపారాలు నడపాల్సిన అవసరం లేదు" అన్న వాదనతో పలు ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించేం దుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీను కూడా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారు. ప్రైవేటీకరణ తర్వాత ఈ ఫ్యాక్టరీ క్రమంగా నిర్వీర్యం అయింది. కార్మికుల హక్కులు, భద్రత పూర్తిగా కనుమరుగయ్యాయి. వారి సమస్యలకు ప్రభుత్వం కనీస స్పందన ఇవ్వలేదు. పెట్టుబడిదారుల లాభాలకే ప్రాధాన్యత ఇచ్చిన పాలకులు, ప్రజల జీవనాన్ని పక్కన పెట్టారు.

ఈ చర్య వలన వేలాది మంది కార్మికులు ఉపాధిని కోల్పోయారు. వారి కుటుంబాలు ఆర్థికంగా సంక్షోభంలోకి నెట్టివేయబడ్డాయి. రైతులకు పంటల తూకాలు, చెల్లింపులు ఆలస్యం అయ్యాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థ మీద తీవ్ర ప్రభా వం చూపింది. ఇదంతా ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజల పట్ల చూపిన బాధ్యతారాహిత్యానికి స్పష్టం నిదర్శనం.ఫ్యాక్టరీ మూతపడిన తర్వాత స్థానిక ప్రజల్లో ఆవేదన పెరిగింది. కార్మిక సంఘాలు ఎన్నో మార్లు ఆందోళనలు నిర్వహించాయి. ఉద్యోగాల పునరుద్ధరణ కోసం పోరాటాలు జరిగాయి. అయినా ప్రభుత్వ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదు. చివరికి ఇదం తా మరిచిపోతూ, వేరే సమస్యల కింద నలిగిపోయింది. ఇది అభివృద్ధి పేరుతో జరిగిన సామాన్యుల బలిచేపలకే నిదర్శనం.నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతదలచిన నిర్ణయం వెనుక రాజకీయ ఉద్దేశాలు, లాభాపేక్ష, ప్రజలపై కాని కార్పొరేట్ మద్దతుపై కాని నిబద్ధత స్పష్టంగా కనిపిస్తాయి. ఇది ఒక్క పరిశ్రమ మూతగానే మిగలకుండా, రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణలో ఉద్యోగ భద్రతపై నమ్మకాన్ని దెబ్బతీసిన ఘటనగా నిలిచింది. దీన్ని "మొదటి మౌన గాయం"గా పరిగణించాల్సిందే.

**తెలంగాణ ఉద్యమంలో నిజాం షుగర్ :** తెలంగాణ ఉద్యమం సమయంలో బి ఆర్ ఎస్ (కేంద్రంలో పార్టీ ఈ ఫ్యాక్టరీని రాజకీయ ప్రయోజనంగా మలుచు కుంది). "తెలంగాణ వస్తే మన పరిశ్రమలకి ఊపొస్తుంది... నిజాం షుగర్ మళ్లీ పని మొదలుపెడుతుంది" అనే హామీలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇచ్చినవి హామీలు. నిజాం షుగర్ మళ్లీ బంగారం ఉంచుతుందని ప్రజల్లో నమ్మకం కలిగించారు. అయితే



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు పదేళ్లకు పైగా గడిచినా, ఆ హామీలు మూటలకు, మాటలకే పరిమితమయ్యాయి. తాము అధికారంలో ఉన్నంత కాలం బి ఆర్ ఎస్ నాయకత్వం చేతులెత్తేసింది. నిధులు లేవు, ఆస్తుల వివాదాలు ఉన్నాయని చెబుతూ పక్కదారి పట్టించింది..కార్మికుల కలలు... కన్నీళ్ల మౌనం ఫ్యాక్టరీ మూతపడి ఏడేళ్ల పైగా గడిచింది. కానీ అందులో పని చేసిన కార్మికులు మాత్రం ప్రతి రోజూ ఆశగా ఎదురుచూస్తూనే ఉన్నారు. ఎవరో ఓ నాయకుడు వస్తాడు, మళ్లీ ఫ్యాక్టరీ తెరిపిస్తాడు, మన జీవితాలు తిరిగి వెలుగులోకి వస్తాయని నమ్మకం. కానీ జరుగుతున్నది మాటల ఆట. ఒక్కొక్కరు రాజకీయ హక్కుగా దీన్ని వినియోగించుకుంటున్నారు కానీ, వాస్తవిక పరిష్కారాలు మాత్రం ఎవరూ తీసుకురావడం లేదు.

**పునఃప్రారంభ హామీ - కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందా?**

2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో స్పష్టంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం గురించి పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుందా అనేది ఇప్పుడు లక్షలాది కార్మిక కుటుం బాల ప్రశ్న.ప్రత్యక్షంగా సీఎం చేసిన ప్రకటనలలో ఇది ప్రాధాన్యత పొందిన విషయం కాదు. కానీ స్థానిక నేతలు మాత్రం దీన్ని బలంగా ప్రస్తావిస్తున్నారు. ప్రశ్నించాల్సిన విషయ-ంమేమిటంటే - గత పాలకులు చేతులెత్తిన చోట కాంగ్రెస్ దమ్ముతో ముందుకు వస్తుందా? కేవలం రాజకీయ లాభం కోసం కాదు, **కార్మికుల హక్కుల పరిరక్షణ కోసమేనా ఈ ప్రయాణం?సాంకేతిక, ఆర్థిక సవాళు** : నిజాం షుగర్ తిరిగి ప్రారంభించాలంటే పెద్ద పెట్టుబడి అవసరం. పాత యంత్రాలు, దాదాపు పాత సాంకేతికత, ప్రస్తుత మార్కెట్లో పోటీ చేసే స్థాయి లేదు. పైగా ప్రైవేటీకరణ సమయంలో జరిగిన ఒప్పందాలు, వాటిలో ఉన్న న్యాయపరమైన చిక్కులు కూడా ఇప్పుడు ఎదురవుతాయి. దీన్ని అధిగమిం చాలంటే ప్రభుత్వం ఆర్థికంగా, నైతికంగా సన్నద్ధంగా ఉండాలి. నిజమైన సంకల్పం ఉంటే తప్ప ఇది సాధ్యం కాదు. కార్మికులకు ,రైతులకు సేవ కాదు, బాధ్యత,ఒక ప్రభుత్వానికి పరిశ్రమలు తెరవడం అనేది సేవ కాదని, అది బాధ్యత అని గుర్తించాలి. ఒకసారి మూతపడ్డ సంస్థ తిరిగి నిలదొక్కుకోవాలంటే ప్రభుత్వ దూరదృష్టి, పాలనాపరమైన నైపుణ్యం అవసరం. కేంద్రం నుంచి సహాయాన్ని పొందగలగడం, ప్రైవేట్ భాగస్వాములను జాగ్రత్తగా ఎంపిక చేయడం వంటి విషయంలో జాగ్రత్తలు అవసరం.

**ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలంటే:** టైమ్‌లైన్ ప్రకటన అవసరం - ఎప్పుడు, ఎటువంటి దశల్లో ఫ్యాక్టరీ పునఃప్రారంభం జరుగుతుందో ప్రణాళిక ఇవ్వాలి. కార్మికులకు నెలసరి గ్యారంటీ - పునఃప్రారంభం వరకు వారికి జీవనభద్రత కల్పించాలి.నిర్ణీతనిధుల విడుదల-బడ్జెట్ లో స్పష్టంగా ఇందుకోసంనిధులు కేటాయించాలి.ప్రత్యక్ష సమీక్ష కమిటీ - సీఎం నేతృత్వంలో కమిటీ ఏర్పాటుతో ఈ ప్రక్రియ పర్యవేక్షణ చేయాలి.

**కార్మికుల గొంతు - ఎన్నికల హక్కు మాత్రమేనా?:** ఎన్నికల సమయంలో కార్మికుల కష్టాలు గొప్ప రాజకీయ హక్కుగా వినిపిస్తాయి. కానీ ఎన్నికల తర్వాత వారికి ఎవరు దారి చూపిస్తున్నారు? ప్రభుత్వాలు మారతాయి, మాటలు మారతాయి. కానీ కార్మికుల కడుపు కాలదే. ఈ ఫ్యాక్టరీపై హామీలు ఇచ్చిన ప్రతిపక్షాలు అధికారంలోకి వచ్చిన తర్వాత బాధ్యత వహించాలే కానీ, మళ్లీ మౌనంగా ఉండకూడదు.నిజాంపురం ఫ్యాక్టరీ, నిజామాబాద్ ప్రజల గౌరవానికి నిలువెత్తు గుర్తుగా ఉంది. కేవలం ఉపాధి కేంద్రమే కాదు, జిల్లా అభివృద్ధిలో భాగంగా అనేక ఉప పరిశ్రమల ఆవిర్భావానికి ఇది మూలం. ఇప్పుడు మూతపడడంతో స్థానికంగా ఆదాయం తగ్గింది, పనులకోసం మహారాష్ట్ర, హైదరాబాద్‌కి వలసలు పెరిగాయి. ఇది ఒక సామాజిక సమస్యగా మారుతోంది. కాబట్టి ఈ అంశాన్ని కేవలం 'ఫ్యాక్టరీ' అనే కోణంలో కాకుండా 'ప్రాంత అభివృద్ధి' కోణంలో కూడా చూడాలి.ప్రజలు రాజకీయాల్ని తప్పకుండా గమనిస్తున్నారు. బీఆర్ఎస్ మోసం చేశిందని గుర్తించడమే కాదు, కాంగ్రెస్ ఏమి చేస్తుందో నిరీక్షిస్తున్నారు. నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే నిజాం షుగర్ పునఃప్రారంభం ఒక అగ్రకార్యం కావాలి. ఒక పరిశ్రమను తిరిగి తెరవడం అంటే కేవలం కార్మికులకు ఉపాధి కల్పించడం మాత్రమే కాదు - అది ఒక రాష్ట్ర చరిత్రను గౌరవించడమూ, ప్రజల నమ్మకానికి గౌరవం ఇవ్వడమూ. ప్రభుత్వాలు మారతాయి, నాయకులు మారతారు. కానీ నిజాం షుగర్ లాంటి భవిష్యత్ ప్రతీకలు మిగిలిపోతాయి. ఇవి బ్రతికించాల్సిన బాధ్యత కేవలం ఒక్క ప్రభుత్వానిదే కాదు - ప్రజాస్వామ్యంలో మనమందరిదీ.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వద్దు

పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు ప్రతి రోజూ పరితపిస్తూ ఉంటారు. స్కూల్ బస్సులు, ఆటోలు, వ్యాన్లకు వేల రూపాయలు వెచ్చించి తమ బిడ్డలను దూర ప్రాంతాల స్కూళ్లకు పంపించే తల్లిదండ్రులు, వాళ్లు సురక్షితంగా తిరిగి వస్తారన్న నమ్మకంతోనే ఆ నిర్ణయం తీసుకుంటారు. కానీ... ఆ నమ్మకాన్ని కొన్ని నిస్సహాయ పరిస్థితులు భగ్నం చేస్తున్నాయి. ఇటీవల సైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు దీనికి నిదర్శనంగా మారాయి.తనిఖీల్లో భయానక వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి ం స్కూల్ బస్సులు నడిపే 14 మంది డ్రైవర్లు, విద్యార్థులను తరలించే 26 మంది ఆటో డ్రైవర్లు మద్యం సేవించిన స్థితిలో వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు.

ఓ డ్రైవర్ రక్తంలో ఆల్కహాల్ స్థాయి నిబంధనల కంటే 13 రెట్లు అధికంగా ఉండటం, అతడు "ఇలా వాహనం నడపడం నాకు కొత్త కాదు" అని నిర్లక్ష్యంగా చెప్పడం గమనార్హం. ఈ సంఘటనలు పిల్లల ప్రాణాలను ఏ స్థాయిలో ప్రమాదంలోకి నెట్టుతున్నాయో స్పష్టంగా చూపిస్తున్నాయి. డ్రైవర్లు తాగిన మత్తులో వాహనాలు నడపడం కేవలం వ్యక్తిగత బాధ్యతా లోపం కాదు ం ఇది యాజమాన్యాల నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణ. స్కూల్ యాజమాన్యాలు డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితిని, మద్యపానం వంటి అలవాట్లను కచ్చితంగా తనిఖీ చేయాల్సిన బాధ్యత కలిగి ఉన్నప్పటికీ, చాలా చోట్ల అది జరుగడం లేదు. ఓ చిన్న అప్రమత్తత... పిల్లల ప్రాణాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.

2022లో దేశవ్యాప్తంగా డ్రంకన్ డ్రైవ్ వల్ల 10,000కు పైగా రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇందులో 4,201 మంది ప్రాణాలు కోల్పోయారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గత కొన్ని సంవత్సరాల్లో 83,000 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లోనే 18,000కి చేరిన ఈ కేసులు, పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో తెలుపుతున్నాయి. విశాఖపట్నంలో 2023తో పోల్చితే డ్రంకన్ డ్రైవ్ కేసులు 58 శాతం పెరగడం, ఇతర పట్టణాల్లోనూ ఇలాంటి వృద్ధి నమోదవడం కళ్లెదుట నడిచే ప్రమాద ఘట్టాల వైనాన్ని గుర్తు చేస్తోంది.

తాగి వాహనం నడిపిన వ్యక్తులపై ఇప్పటికీ తక్కువ ఫైన్లు, కొన్ని రోజులు లైసెన్స్ సస్పెన్షన్ వంటి చర్యలు మాత్రమే తీసుకుంటున్నాం. కానీ అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో ఇటువంటి చర్యలు అత్యంత కఠినంగా ఉంటాయి ం మరణాలు కలిగిస్తే 15 నుంచి 20 ఏళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. అటువంటి శిక్షలు వందల మంది జీవితాలను కాపాడే అవకాశాన్ని ఇస్తాయి. అందుకే భారత్లో కూడా శిక్షల తీవ్రతను పెంచేలా కొత్త చట్టాలను తేవాల్సిన అవసరం ఉంది.

డ్రంకన్ డ్రైవ్ను ఆదాయ వనరుగా చూడడం మానేయాలి. మద్యం వలన ఎన్నో కుటుంబాలు విడిపోతున్నాయి, పిల్లలు అనాథలవుతున్నారు. ఇది సామాజిక సమస్యగా మారుతోంది. ట్రాఫిక్ పోలీసులు వారాంతాల్లో మాత్రమే కాకుండా ప్రతిరోజూ తనిఖీలు నిర్వహించాలి. హైవేలపై గణనీయంగా శ్వాస విశ్లేషణ పరీక్షలు జరగాలి. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడిపితే, అతడి లైసెన్సు్ను శాశ్వతంగా రద్దు చేయాలి. స్కూల్ యాజమాన్యాలు డ్రైవర్లపై పోలీసు వెరిఫికేషన్ చేయడం తప్పనిసరి చేయాలి.

పిల్లల భవిష్యత్తు కంటే విలువైనది మరొకటి లేదు. ప్రతి తాగిన డ్రైవర్ స్కూల్ బస్సు స్టీరింగ్ పట్టుకున్నప్పుడు ం అది కేవలం చట్ట ఉల్లంఘన కాదు, ఒక కుటుంబంపై జరిగిన దాడి. సమాజంగా మనం మేలుకోవాలి. చట్టాలను కఠినతరం చేయాలి. భవిష్యత్ తరాల భద్రత కోసం మద్యం మత్తులో డ్రైవింగ్ అనే మృత్యు వలయాన్ని దాటించకూడదు.

**- సిద్ధగోని సుదర్శన్, 97017 03684**

# బిజినెస్

## యువతకు నైపుణ్య శిక్షణతో భవిష్యత్‌కు బలమైన పునాది

యువతకు నైపుణ్య శిక్షణతో భవిష్యత్‌కు బలమైన పునాది
జూలై 23, 2025 %-% ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవం సందర్భంగా, పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దేశ యువతలో నైపుణ్యాభివృద్ధి పట్ల తన నిబద్ధతను మళ్లీ వెల్లడించింది. పిడిలైట్ ఇప్పటివరకు లక్ష మందికి పైగా యువతకు శిక్షణనందించి, వారి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడంలో కీలక పాత్ర పోషించింది. ప్లంబింగ్, వాటర్ ప్రూఫింగ్, వుడ్ వర్కింగ్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఇంటీరియర్ డిజైన్, ఆర్ట్ %�‌% క్రాఫ్ట్ వంటి అనేక రంగాలలో శిక్షణ అందించబడుతోంది.
600కి పైగా ఐటీఐలతో భాగస్వామ్యం, ప్రత్యేక శిక్షణా కేంద్రాలు మరియు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పిడిలైట్ యువతకు సాంకేతిక నైపుణ్యాలను అందిస్తోంది. గుజరాత్ ప్రభుత్వం కౌశల్య యూనివర్సిటీతో కలిసి నడిపుతున్న 'పిడిలైట్ వుడ్‌వర్కింగ్ అండ్ ప్లంబింగ్ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ స్కిల్స్' ద్వారా రెండు సంవత్సరాల్లో 2,800 మందికి పైగా శిక్షణ పొంది, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు గెలుచుకున్నారు. అలాగే డా. ఫిక్సిట్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా వాటర్ ప్రూఫింగ్ రంగానికి ప్రత్యేక శిక్షణలు అందించబడుతున్నాయి.
భవిష్యత్తులో మరింత విస్తరణతో, పిడిలైట్ యువతను స్వయం సమర్థులుగా తయారు చేయడంలో తన పాత్రను కొనసాగిస్తోంది.



## జపాన్‌లో 12 గంటల సాంస్కృతిక మహాకుంభ్




టోక్యో :భారతదేశం యొక్క సాంప్రదాయ వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ, టోక్యోలో భారత రాయబార కార్యాలయం ఇండియా.ఈ. భారత్ 2025%-% సెలబ్రేటింగ్ అమ్రిట్కా" కార్యక్రమం భాగంగా 12 గంటల పాటు కొనసాగిన సాంస్కృతిక మహాకుంభ్‌ను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని భారత సంస్కృతి శాఖ గౌరవ మంత్రి గజేంద్ర సింగ్ శేఖావత్ వర్చువల్‌గా ప్రారంభించగా, టోక్యోలో ఎడోగావా నగర మేయర్ మిస్టర్ టకేషి సైతో, భారత రాయబారి సిబి జార్జ్, మేడం జోయిస్ సిబి కలిసి దీపప్రజ్వలన చేశారు. ఇది భారత-జపాన్ సాంస్కృతిక విలువల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా పలు భారతీయ శాస్త్రీయ నృత్యాలు, సంగీతాలు, జానపద ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. మసాకో సటో బృందం నుంచి కథక్ తారానా, సాన్యా-శుభ్రాల భరతనాట్యం ద్వయం, యోకో కిటా, మయుమి ఫుకుషిమా, సచికో ఇటోల ఒరిస్సీ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎరినా కసాయి ప్రదర్శించిన భరతనాట్యం విదేశీయులలో భారత నృత్యశైలిపై ఉన్న ఆసక్తిని స్పష్టంగా చాటింది.
శ్రీకళ బొలాజె ప్రదర్శించిన యక్షగాన పాండిత్యం నాట్యరూపకల శోభను మరింతగా అందించింది. అయాకో సెకిమోటో చారికా గ్రూప్ పంజాబీ బీట్స్ ప్రదర్శన ప్రేక్షకులను ఉత్సాహభరితంగా నర్తించేపరిస్థితికి తీసుకొచ్చింది.
ఈ సాంస్కృతిక మహాసమ్మేళనం భారత కళల గొప్పతనాన్ని అంతర్జాతీయంగా చాటడమే కాకుండా, భారత-జపాన్ మధ్య సంస్కృతిక ఐక్యతకు మరొక నిదర్శనంగా నిలిచింది. ఇది సాంస్కృతిక దౌత్యం ద్వారా భారతదేశం పెంచుకుంటున్న మృదుశక్తిని హైలైట్ చేసింది.

## హైదరాబాద్‌లో ఈ బైస్కిల్ ఎసర్ ఎలక్ట్రిక్ వాహనాలు



హైదరాబాద్ 5: ఎసర్‌అధికారిక లైసెన్స్ పొందిన మరియు భారతదేశంలో అత్యంత ముందుకు ఆలోచించే ఎలక్ట్రిక్ మొబిలిటీ స్టార్టప్‌లలో ఒకటైన ఈ బైక్ గో ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్‌లో కొత్త ఎసర్‌ఎలక్ట్రిక్ వెహికల్స్ రిటైల్ అవుట్‌లెట్‌ను ప్రారంభించింది. ఈ స్టోర్ దేశవ్యాప్తంగా ప్రారంభించబడుతున్న 15 ప్రధాన ప్రదేశాలలో ఒకటి, ఎసర్ తో బ్రాండ్ యొక్క లైసెన్సింగ్ భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి చేయబడిన అత్యాధునిక ఎసర్-బ్రాండెడ్ ఎలక్ట్రిక్ వాహనాలను ప్రదర్శిస్తుంది.
ఈ బైక్ గో సహ వ్యవస్థాపకుడు %ఆ% సి.ఓ శ్రీ హరి కిరణ్ ఇలా వ్యాఖ్యానించారు, "ఈ బైక్ గో వద్ద మేము పాన్-ఇండియా అంతటా 15 నగరాల్లో మా గణనీయమైన విస్తరణను ప్రకటించడానికి సంతోషిస్తున్నాము, ఇది వివిధ రాష్ట్రాలలో ఎసర్ ఎలక్ట్రిక్ వెహికల్స్ రిటైల్ అవుట్‌లెట్‌లను ఏర్పాటు చేయనుంది మా వ్యూహాత్మక విధానం ఆధారంగా కొన్ని నెలల్లోనే సాధ్యమైంది. ఈ వేగవంతమైన విస్తరణ ఈ బైక్ గో ను భారతీయ ఈవీ మార్కెట్‌లో కీలకమైన ఆటగాడిగా ఉంచుతూ మరియు భారతీయులందరికీ ఆకుపచ్చ మరియు స్థిరమైన భవిష్యత్తును ప్రోత్సహిస్తూ పర్యావరణ అనుకూల రవాణా పట్ల మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఇది మా ఈ-సైకిళ్లు, ఈ-స్కూటర్‌లు మరియు %వ%-బైక్‌లతో సహా ఈ బైక్ గో యొక్క బ్రాండ్ న్యూ ఈ-2 వీలర్స్ ఉత్పత్తుల శ్రేణిపై దృష్టి పెట్టడానికి కూడా మాకు వీలు కల్పిస్తుంది." అన్నారు.

## ఎంజి ఎం9 - ప్రెసిడెన్షియల్ లిమోసిన్ వచ్చేసింది



జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా లగ్జరీ బ్రాండ్ ఛానల్ ఎంజి సెలెక్ట్ ద్వారా - ది ప్రెసిడెన్షియల్ లిమోజిన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఆనందం మరియు సౌకర్యాన్ని తిరిగి ఊహించుకునే లక్ష్యంతో, ఎంజి ఎం9 అధునాతన మరియు ఆవిష్కరణలను ఇష్టపడే వారిని ఆకర్షిస్తుంది. రూ 69.90 లక్షల పరిచయ ఎక్స్-షోరూమ్ ధరతో ప్రారంభించబడిన ఎంజి ఎం99, 548 కి.మీల పరిధితో భారతీయ రోడ్లకు అపూర్వమైన స్థాయి లగ్జరీ మరియు ప్రత్యేకతను తీసుకువస్తుంది.
ఎంజి మోటార్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ మెహ్రోత్రా మాట్లాడుతూ, "ఎంజి ఎం9 ఒక కొత్త యుగాన్ని సూచిస్తుంది, ఇది భారతదేశంలో ఆటోమోటివ్ లగ్జరీ మరియు స్థిరమైన ఆవిష్కరణల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది. ప్రతిష్ఠ మరియు సాంకేతిక నైపుణ్యానికి చిహ్నంగా రూపొందించబడిన ఎంజి ఎం9 అవాంట్-గార్డ్ డిజైన్, అధునాతన విద్యుత్ పనితీరు మరియు భారతదేశం యొక్క పెరుగుతున్న ఆకాంక్షలకు అత్యుత్తమ లక్షణాలను మిళితం చేస్తుంది." అన్నారు.

## మహీంద్ర ఫైనాన్స్‌కు రూ.530 కోట్లు లాభం

మహీంద్ర అండ్ మహీంద్ర ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ 2025%-%26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ₹530 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది, ఇది గత ఏడాదితో పోల్చితే 3% వృద్ధి. కంపెనీ లోన్ బుక్ 15% వృద్ధితో ₹1.22 లక్షల కోట్లకు చేరింది. నికర వడ్డీ ఆదాయం 18% పెరిగి ₹2,285 కోట్లకు చేరగా, డిస్బర్స్‌మెంట్లు 1% మాత్రమే పెరిగాయి. ట్రాక్టర్ ఫైనాన్సింగ్ 21% వృద్ధిని సాధించింది. జీఎస్3 నిష్పత్తి 3.8%గా, జీఎస్2ఆజీఎస్3 కలిపి 9.7%గా ఉంది. డిజిటల్ మార్పిడి, ఖాడ్ ఆధారిత లోన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, మెరుగైన కస్టమర్ అనుభవంపై కంపెనీ దృష్టి పెట్టింది. ఆర్థిక సంవత్సరం 26లో స్థిరమైన, సమతులిత వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది.

Keshav Memorial Institute of Technology (Autonomous Institution)
Narayanguda, Hyderabad - 500 029. Ph. no.: 23261407. www.kmit.in
Approved by AICTE and Affiliated to JNTU-H, Non-minority Institution.
Spot admissions will be held for the left-over seats in CSE-01 branch as per vacancies given by The Convenor, TGECET on 26 July 2025 before 12.00 PM. Vacancy details and categories are displayed on TGECET portal. Those who have not taken admission anywhere and holding all original certificates on hand can attend the spot admission along with their parents. If granted admission, Parent should be ready to pay the tuition fee (Rs. 1,03,000/- (at DD for tuition fee) plus other government prescribed fee of Rs. 1,300/- (TGECET Qualified students ) & Rs. 2,100/- (Non Qualified students). Fee reimbursement is not applicable for the candidates admitted in spot admissions. Allotment will be made as per relevant guidelines.
Date: 24/07/2025 PRINCIPAL



## లాభాల్లో ముగిసిన సూచీలు

ముంబయి: అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలు లాభాల్లో ముగిశాయి. యూఎస్- జపాన్ మధ్య ట్రేడ్ డీల్ కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ఆసియా సహా, మన మార్కెట్లూ రాణించాయి. ఆగస్టు 1 డెడ్‌లైన్‌కు ముందే మరిన్ని ట్రేడ్ డీల్స్ కుదరొచ్చన్న సంకేతాలిచ్చింది. ముఖ్యంగా ఆటో, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 25,200 ఎగువన ముగిసింది.
సెన్సెక్స్ ఉదయం 82,451.87 పాయింట్ల లాభంతో (క్రితం ముగింపు 82,186.81) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,786.43 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 539.83 పాయింట్ల లాభంతో 82,726.64 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 159 పాయింట్ల లాభంతో 25,219.90 వద్ద ముగిసింది.
డాలరుతో రూపాయి మారకం విలువ 86.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హిందుస్థాన్ యూనిలీవర్, టీసీఎస్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, టైటాన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 68.10 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,437.60 డాలర్ల ట్రేడవుతోంది.

## ఐసిఐసిఐ లాంబార్డ్- ఏడబ్ల్యూఎస్ ఆటోమేటెడ్ డిజాస్టర్ రికవరీ పరిష్కారం




ముంబై - అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో ఐసిఐసిఐ లాంబార్డ్, ఏడబ్ల్యూఎస్ ఆసియా-పసిఫిక్ (ముంబై) ప్రాంతం నుండి ఏడబ్ల్యూఎస్‌ఆసియా పసిఫిక్ (హైదరాబాద్) ప్రాంతానికి దాని విపత్తు పునరుద్ధరణ మౌలిక సదుపాయాల యొక్క ప్రధాన అప్‌గ్రేడ్‌ను పూర్తి చేసింది, దీనికి పూర్తిగా ఆటోమేటెడ్, క్లౌడ్-స్థానిక సెటప్ మద్దతు ఇస్తుంది. ఈ పరివర్తన కంపెనీ వ్యాపార-క్లిష్టమైన అప్లికేషన్‌లను కవర్ చేస్తుంది మరియు ఏదైనా అంతరాయం సంభవించినప్పుడు వేగవంతమైన వైఫల్య సామర్థ్యాలను నిర్ధారిస్తుంది, కస్టమర్లకు సేవలకు అంతరాయం లేని ప్రాప్యతను కాపాడటానికి సహాయపడుతుంది.
ఐసిఐసిఐ లాంబార్డ్‌లోని హెల్త్ యుఎల్ మరియు క్లెయిమ్‌ల చీఫ్ - టెక్నాలజీ గిరీష్ నాయక్ మాట్లాడుతూ, "ఐసిఐసిఐలాంబార్డ్‌లో, పూర్తి-సైట్ డిజాస్టర్ రికవరీ డ్రిల్‌ను విజయవంతంగా నిర్వహించింది, ఇది మా డిజిటల్ స్థితిస్థాపకత ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. బీమా రంగంలో ఇదే రకమైన మొదటి చర్యలో, మేము అన్ని వ్యాపార అప్లికేషన్‌లను మా ద్వితీయ క్లౌడ్ ప్రాంతానికి సజావుగా మార్చాము, ఊహించని సంఘటనల సమయంలో అంతరాయం లేకుండా పనిచేయడానికి మా సంసిద్ధతను ప్రదర్శించాము. ఇది కేవలం సాంకేతిక యొక్క పరీక్ష కాదు, కానీ దృష్టి యొక్క ధ్రువీకరణ. ఏడబ్ల్యూఎస్‌తో మా భాగస్వామ్యం మా డిజిటల్ మౌలిక సదుపాయాలను భవిష్యత్తు-ప్రూఫింగ్ చేయడంలో ఒక మూలస్తంభం - రికవరీ సంసిద్ధత నుండి నిజమైన కొనసాగింపు హామీకి మమ్మల్ని కదిలిస్తుంది. ఈ విజయం నియంత్రణ సమ్మతి, కస్టమర్ నమ్మకం మరియు నిరంతరాయ సేవా డెలివరీకి మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది - ఐసిఐసిఐలాంబార్డ్ డిజిటల్‌గా ముందుకు సాగే బీమాదారుగా నిలిచి, రేపటి సవాళ్లకు సిద్ధంగా ఉందని నిర్ధారిస్తుంది." అన్నారు.

## లాయిడ్స్ టెక్ సెంటర్‌లో శిరీష్ తాటికొండకు ఏఐ నాయకత్వ బాధ్యతలు



హైదరాబాద్‌లో ఉన్న లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్‌లో శిరీష్ తాటికొండను కొత్త ఏఐ లీడ్‌గా నియమించడంతో సంస్థ తమ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాన్ని మరింత విస్తరించింది. వాల్‌మార్ట్ గ్లోబల్ టెక్, టార్గెట్, ఐబిఎం రీసెర్చ్ లాంటి సంస్థల్లో కీలక నాయకత్వ అనుభవం కలిగిన శిరీష్, మెషిన్ లెర్నింగ్, స్కేలబుల్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లలో 20 ఏళ్లకు పైగా నైపుణ్యాన్ని తీసుకొస్తున్నారు. ఆయన ఒహాయో స్టేట్ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పూర్తిచేశారు. 30కి పైగా శాస్త్రీయ ప్రచురణలు, 10కిపైగా పేటెంట్లు ఆయన పరిశోధనా ప్రావీణ్యానికి నిదర్శనం.
ఈ నియామకం ద్వారా లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్ తమ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బలోపేతానికి అంకితమై ఉన్నట్లు స్పష్టం చేసింది. శిరీష్ హైదరాబాద్ లోని స్థానిక టాలెంట్‌ను అభివృద్ధి చేయడమే కాకుండా, గ్రూప్ యొక్క వ్యూహాత్మక ఏఐ వినియోగాలను ముందుకు తీసుకెళ్తున్నారని సంస్థ ప్రకటించింది. చీఫ్ డేటా ఆఫీసర్ రజిబ్ బోరేజు, టెక్ సెంటర్ సీఈఓ శిరీష్ వోరుగంటి, వీరిద్దరూ ఈ నియామకంపై తమ విశ్వాసాన్ని ప్రకటించారు. శిరీష్ కూడా ఈ అవకాశం పట్ల ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు.

## వైజాగ్ వేగంగా మార్చుకుంటున్న శీఘ్ర వాణిజ్య కేంద్రం



వైజాగ్ నగరం ఇన్‌స్టామార్ట్ సేవలను వేగంగా స్వీకరిస్తూ, శీఘ్ర వాణిజ్యంలో గణనీయమైన వృద్ధిని నమోదు చేస్తోంది. జూన్ 2024%-%25 మధ్య కాలంలో నగరవాసులు ఐస్ క్రీం మరియు భారతీయ స్వీట్లకు సంబంధించిన ఆర్డర్లలో 112% పెరుగుదల చూపగా, ఒక వినియోగదారుడు ఏకంగా 337 ఆర్డర్లు చేశాడు. మధ్యాహ్నం పూట ఎక్కువగా ఆర్డర్లు జరగడం, అర్ధరాత్రి సమయంలో కూడా డిమాండ్ పెరుగుతోందన్నది నగరవాసుల ప్లాన్ చేయబడినతో పాటు ఆకస్మిక అవసరాలకూ ఇన్‌స్టామార్ట్‌ను వినియోగిస్తున్నారన్న దానికి నిదర్శనం.
నిత్యావసర వస్తువులు మాత్రమే కాదు, స్థానికంగా ఇష్టపడే ఉత్పత్తులు, ప్రత్యేకించి విశాఖ డైరీ పెరుగు, ఈత కొబ్బరి, మసాలా మజ్జిగలకు గణనీయమైన డిమాండ్ ఉంది. వివాహ సీజన్‌లో అందం, వస్త్రధారణ విభాగాలకు, వర్షాకాలంలో మాత్రం స్నాక్స్, మందుల విభాగాలకు వినియోగదారుల ఆసక్తి పెరిగింది. పండుగలు, రుతుపవనాలు వంటి కాలపరిమితి ఆధారంగా ఆర్డర్ ప్రవర్తనలో ప్రత్యేక ధోరణులు కనిపిస్తున్నాయి.
ఇన్‌స్టామార్ట్ సేవలు గరిష్టంగా 10 నిమిషాల్లో ఉత్పత్తులు డెలివరీ చేయగల సామర్థ్యం కలిగి ఉండటం వినియోగదారుల విశ్వాసాన్ని పెంచుతోంది. కొన్ని సందర్భాల్లో కేవలం 2.18 నిమిషాల్లోనే డెలివరీ చేసిన సందర్భాలు ఉన్నాయి. వేగవంతమైన డెలివరీ, విస్తృత ఉత్పత్తుల ఎంపిక, ప్రాంతీయ ప్రాధాన్యతలపై అవగాహన కలగలిపి వైజాగ్‌లో సంస్థ ప్రగతికి మూలకారణమయ్యాయి. ఇన్‌స్టామార్ట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ హరి కుమార్ జి ప్రకారం, శీఘ్ర వాణిజ్యం స్థానిక జీవనశైలిలో భాగమవుతోంది. వాణిజ్య వృద్ధికి తోడుగా, సంస్థ మాక్స్‌సేవర్ ఫీచర్‌ను ప్రవేశపెట్టడం ద్వారా వినియోగదారులకు మరింత పొదుపు, ప్రణాళికాబద్ధమైన కొనుగోళ్ల అవకాశాలను కల్పిస్తోంది. ప్రస్తుతం సంస్థ 125 నగరాల్లో సేవలందిస్తోంది, ఇది శీఘ్ర వాణిజ్యంలో మార్గనిర్దేశకంగా ఎదుగుతోంది.

## సిగాచి ఇండస్ట్రీస్ మధ్యంతర ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు ప్రారంభం

హైదరాబాద్, జూలై 23, 2025: పాశమైలారం యూనిట్‌లో జరిగిన ప్రమాదంలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే ఉద్దేశంతో, సిగాచి ఇండస్ట్రీస్ మధ్యంతర ఎక్స్‌గ్రేషియా చెల్లింపులను ప్రారంభించింది. ఇప్పటివరకు 15 కుటుంబాలకు ఒక్కొక్కరికి ₹10 లక్షల చొప్పున చెల్లింపులు జరగ్గా, మిగిలినవాటిని జిల్లా అధికారులు మరియు కుటుంబాల సమన్వయంతో దశలవారీగా పూర్తిచేయనున్నట్లు సంస్థ వెల్లడించింది.
ఈ పరిహార ప్యాకేజ్‌లో భాగంగా, ఇప్పటివరకు మొత్తం ₹5.80 కోట్లను విడుదల చేసింది. ఇందులో, కనపడని 8 మంది టీమ్ సభ్యుల కుటుంబాలకు ₹15 లక్షల చొప్పున, గాయపడ్డ 25 మంది ఉద్యోగులకు ఒక్కొక్కరికి ₹1 లక్ష చొప్పున చెల్లింపులు చేశారు. గాయపడిన వారికి వైద్య ఖర్చులన్నీ సంస్థ భరిస్తోంది. ప్రస్తుతం మూడు మంది మాత్రమే వైద్యం పొందుతున్నారు. సంపూర్ణ సహాయాన్ని అందించేందుకు సంస్థ లోపల ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. అలాగే, భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేసేందుకు బాహ్య భద్రతా సమీక్షా కమిటీతో సిగాచీ సన్నిహితంగా పనిచేస్తోంది. కమిటీ నివేదిక ఆధారంగా భవిష్యత్తులో మార్పులు చేపట్టే యోచనలో ఉంది.
ఈ పరిణామాలపై స్పందించిన సిగాచీ ఇండస్ట్రీస్ ఎండి మరియు సీఈఓ అమిత్ రాజ్ సిన్హా మాట్లాడుతూ, "ఈ పరిస్థితి సంస్థకు అత్యంత క్లిష్టమైనదిగా ఉంది. బాధితుల కుటుంబాలకు మద్దతు అందించడమే మా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాం. బాధితుల పట్ల బాధ్యతతో కూడిన చర్యలు తీసుకోవడంలో ఎటువంటి లోటు ఉండదని హామీ ఇస్తున్నాం" అని పేర్కొన్నారు.

## జోషీ-ఉన్ని ముఖుందన్ భారీ యాక్షన్ ప్రాజెక్ట్

మలయాళ సినీ పరిశ్రమలో సంచలనాత్మకమైన పరిణామంగా, ప్రముఖ దర్శకుడు జోషీ, యువ హీరో ఉన్ని ముఖుందన్‌తో కలిసి ఓ భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌కి సిద్ధమవుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ఉన్ని ముఖుందన్ ఫిల్మ్స్ మరియు వేగంగా ఎదుగుతున్న ఐన్‌స్టైన్ మీడియా సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జోషీ గారి పుట్టినరోజునే ఈ సినిమా అధికారికంగా ప్రకటించబడటం విశేషం. ఇది ఆయన శైలి, సినిమాటిక్ అనుభవం మరియు శక్తివంతమైన కథన శైలికి ఘనంగా నివాళులు నిలుస్తోంది.
జోషీ గారి సినీ ప్రయాణం దశాబ్దాలుగా దక్షిణ భారత సినిమా రూపుదిద్దుకున్న ప్రయాణంగా చెప్పవచ్చు. "వయలార్", "మనిరత్నం" తరహాలో రచనా-దర్శక ప్రతిభ కలిగిన ఆయన, ఇప్పుడు ఆధునిక సాంకేతికతతో, ఐన్‌స్టైన్ యాక్షన్ సన్నివేశాలతో కూడిన ఒక శక్తివంతమైన కథను తెరపైకి తీసుకురానున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో ట్రెడిషనల్ మలయాళ టచ్‌తో పాటు కమర్షియల్ హంగులు, భావోద్వేగం, భీకర యాక్షన్ అన్నీ సమ్మిళితమవుతాయి.
ఈ సినిమాలో కథన రచయితగా పనిచేస్తున్న అభిలాష్ ఎన్. చంద్రన్ ఇప్పటికే "పొరింజు మరియం జోస్", "కింగ్ ఆఫ్ కొథ" వంటి సినిమాలతో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ కథ కూడా మాములు యాక్షన్ సినిమాల కంటే ఎంతో లోతుగా ఉండనుందని తెలుస్తోంది. ఇది ఎమోషన్‌తో నిండిన పాత్రలు, సంఘర్షణలు, విజయం కోసం పోరాటంతో కూడిన మానవతా దృక్పథాన్ని ఆవిష్కరిస్తుంది. %ఆ% ఉద్దేశించిన విధంగా, ఈ సినిమా కుటుంబాలు, యువత రెండింటినీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దబడుతోంది.
ప్రొడక్షన్ పరంగా ఈ ప్రాజెక్ట్‌ను శ్రద్ధగా, ఖర్చు చేయడానికి వెనుకాడకుండా నిర్మించేందుకు ఐన్‌స్టైన్ మీడియా ముందుకొచ్చింది. ఇటీవల "ఆంటోని", "పుర్షు ప్రేతం" వంటి ప్రయోగాత్మక చిత్రాలతో దృష్టి.

## బ్యాంక్ ఆఫ్ బరోడా: 118 ఏళ్ల విశ్వసనీయత, నవకల్పనల వేడుక

బ్యాంక్ ఆఫ్ బరోడా 118వ వ్యవస్థాపక దినోత్సవాన్ని 'నవకల్పనలతో నమ్మక సాధికారత' అనే థీమ్‌తో జూలై 22న ఘనంగా నిర్వహించింది. దీని ద్వారా కస్టమర్ల విశ్వాసాన్ని బలపరిచేలా, వారి అనుభూతిని మెరుగుపరిచేలా పలు డిజిటల్ మరియు సస్థిర ఆవిష్కరణలను ప్రవేశపెట్టింది. బీవోబీ వరల్డ్ బిజినెస్ యాప్, ఏఐ ఆధారిత హోలోగ్రాఫిక్ వర్చువల్ ఫ్రంట్ ఆఫీస్, గ్లోబల్ యూపీఐ అనుసంధానించిన బాబ్ ఈ-పే ఇంటర్నేషనల్, దృష్టి సమస్యల కోసం బ్రెయిలీ డెబిట్ కార్డ్, గ్రీన్ ఫైనాన్సింగ్ స్కీములు తదితర టెక్నాలజీ ఆధారిత సేవలు ఈ సందర్భంగా ప్రారంభించబడ్డాయి.
ఆర్థిక సేవల విభాగ కార్యదర్శి ఎం. నాగరాజు, బాబ్ సామర్థ్యం, యువత సాధికారత, ఎంఎస్ఎంఇ ల అభివృద్ధిలో దీని పాత్రను ప్రశంసించారు. సిఇఓ దేబదత్త చంద్ మాట్లాడుతూ, నూతన ఆవిష్కరణలు, సురక్షిత సేవలతో డిజిటల్ ఇండియా లక్ష్య సాధనకు బాబ్ కీలక భాగస్వామిగా నిలుస్తుందని చెప్పారు. శతాబ్దకాలం పైగా కస్టమర్ల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, బ్యాంకింగ్ రంగంలో బాబ్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంటోంది.

## అక్సిస్ ట్రస్టీ పరిధిలో మొదటి చాట్‌బాట్ "ఎ.వి.ఎ."

అక్సిస్ బ్యాంక్ అనుబంధ సంస్థ అయిన అక్సిస్ ట్రస్టీ సర్వీసెస్ లిమిటెడ్ (ఎటిఎస్ఎల్) తన డిజిటల్ మార్పుముఖం ప్రయాణంలో కీలక అడుగు వేస్తూ, భారత ట్రస్టీ సేవల రంగంలో తొలిసారిగా ఏఐ ఆధారిత చాట్‌బాట్ "ఎ.వి.ఎ."ను జూలై 23, 2025న ప్రారంభించింది. వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరిచేందుకు రూపొందించిన ఈ వర్చువల్ అసిస్టెంట్‌తో రియల్ టైమ్ సపోర్ట్, సేవా అభ్యర్థనల నిర్వహణ, లావాదేవీలకు సంబంధించిన సందేహాల క్లారిటీ వంటి సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయి.
ఎ.వి.ఎ. మూడు కీలక విభాగాల్లో పని చేస్తుంది ః ఉత్పత్తి, సేవలపై సమాచారాన్ని 24/7 అందిస్తూ, కస్టమర్లకు తక్షణ సహాయాన్ని అందిస్తుంది. సేవా అభ్యర్థనలను సులభంగా నమోదు చేయగలిగే విధంగా మద్దతు కల్పిస్తుంది అలాగే డాక్యుమెంటేషన్, కాంప్లయిన్స్, రెగ్యులేటరీ ప్రక్రియలపై సహాయంతో లావాదేవీ సంబంధిత సందేహాలను పరిష్కరిస్తుంది.
సిఇఓ రాహుల్ చౌదరి పేర్కొన్నట్లు, ఎ.వి.ఎ. కేవలం చాట్‌బాట్ మాత్రమే కాదు %-% ఇది సంస్థ యొక్క పారదర్శకత, వినూత్నత మరియు వినియోగదారుల నమ్మకంపై పెట్టిన దృష్టికి నిదర్శనంగా నిలుస్తుంది. ఏఐ, ఆటోమేషన్, డిజిటల్ డాక్యుమెంటేషన్ వంటి అంశాల్లో పెట్టుబడులతో, అక్సిస్ ట్రస్టీ భారతీయ ట్రస్టీ రంగంలో ఫ్యూచర్-రెడీ నేతగా ఎదుగుతోంది.

## రెనాల్ట్ సరికొత్త ట్రైబర్ ఆవిష్కరణ




రెనాల్ట్ ఇండియా, జూలై 23, 2025న భారతీయ మార్కెట్లో సరికొత్త రెనాల్ట్ ట్రైబర్‌ను ఆవిష్కరించింది. 'స్థలం గురించి పునరాలోచించండి' భావనకు అనుగుణంగా రూపుదిద్దుకున్న ఈ 7-సీటర్ ఎంపీవీలో 35కి పైగా నూతన డిజైన్, ఫీచర్లతో లభిస్తోంది. ముందుభాగంలో పూర్తిగా మారిన గ్రిల్, హుడ్, బంపర్, ప్రొజెక్టర్ ఎల్ఈడీ హెడ్‌లాంప్స్‌తో కూడిన ఆధునిక లుక్‌ను ట్రైబర్కు అందించారు. ఇంటీరియర్‌లో 8-అంగుళాల ఫ్లోటింగ్ టచ్‌స్క్రీన్, డ్యుయల్ టోన్ డ్యాష్‌బోర్డ్, క్రూస్ కంట్రోల్, ఆటో హెడ్‌లాంప్స్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో/కార్‌ప్లేవంటి పలు ఫీచర్లు చేర్చబడ్డాయి.
6 ఎయిర్‌బ్యాగ్స్, ఫ్రంట్ పార్కింగ్ సెన్సర్, ఐసోఫిక్స్ వంటి 21 స్టాండర్డ్ భద్రతా ఫీచర్లతో ట్రైబర్ ఇప్పుడు మరింత సురక్షితంగా మారింది. 625 లీటర్ల సీటింగ్ కన్ఫిగరేషన్‌తో వచ్చిన ఈ కారులో 5%-%7 సీటింగ్ ఎంపికలు, 100కి పైగా మోడ్యులర్ వేరియేషన్లు ఉన్నాయి. శక్తివంతమైన 72%హా% ఇంజిన్, 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌కి తోడు భావోద్వేగం వేరియంట్‌లో ఈజీ-ఆర్ ఏఎంటీ కూడా అందుబాటులో ఉంది. ₹6.29 లక్షల (ఎక్స్‌షోరూం) ప్రారంభ ధరతో, కొత్త ట్రైబర్ నాలుగు వేరియంట్లలో లభిస్తోంది: ప్రామాణికం, పరిణామం, టెక్నో, భావోద్వేగం. ఇది రెనాల్ట్ 'పునరాలోచించండి' బ్రాండ్ స్ట్రాటజీ కింద విడుదలైన మొదటి మోడల్ కావడం విశేషం.

## విదేశీ విద్య కోసం 'గ్లోబల్‌ఎడ్' రుణం



ఆక్సిలో ఫిన్‌సర్వ్ విదేశాల్లో ఉన్నత విద్య కలలతో ఉన్న విద్యార్థుల కోసం 'గ్లోబల్‌ఎడ్' అనే సమగ్ర విద్యా రుణ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ట్యూషన్ ఫీజు, ప్రయాణం, వసతి, ల్యాప్‌టాప్, జీవన వ్యయాలు సహా మొత్తం ఖర్చును కవర్ చేస్తుంది. కేవలం మూడు రోజుల్లో లోన్ మంజూరుతో పాటు, లగేజ్, ఎయిర్ టికెట్, ఇంటర్నేషనల్ సిమ్, పోస్ట్-ల్యాండింగ్ సపోర్ట్ వంటి సేవలకూ మద్దతు లభిస్తుంది. టాప్ గమ్యస్థానాలైన యుఎస్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా తో పాటు, 25 దేశాల్లో సేవలు విస్తరించాయి.
తనఖా అవసరం లేకుండా రుణాలు పొందే అవకాశం కూడా ఉంది. ఇప్పటికే 15,000కిపైగా విద్యార్థులకు రుణాలందించిన ఆక్సిలో, గ్లోబల్‌ఎడ్ ద్వారా విద్యార్థులకు ఒత్తిడి లేని, సులభమైన విదేశీ విద్యా ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇది విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు పూర్తి మనశ్శాంతిని కలిగించేలా రూపొందించబడింది.

## భారత మార్కెట్లు స్థిరంగా -జూన్ నెలలో మంచి వృద్ధి

పిఎల్ అసెట్ మేనేజ్‌మెంట్ తాజా నివేదిక ప్రకారం, భారతీయ ఈక్విటీ మార్కెట్లు జూన్ 2025లో అంతర్జాతీయ అస్థిరతల మధ్య స్థిరంగా నిలిచాయి. స్మాల్ క్యాప్ 250 ఇండెక్స్ 5.73%, నిఫ్టీ 50 3.1% మరియు మిడ్ క్యాప్ ఇండెక్స్ 4.1% లాభాలతో జూన్ నెలను ముగించింది. దేశీయంగా బలమైన ఆర్థిక పరిస్థితులు, పెట్టుబడిదారుల సానుకూల దృక్పథం ఈ పనితీరు వెనుక ప్రధాన కారకాలు కాగా, బాల్టిక్ డ్రై ఇండెక్స్ పెరగడం గ్లోబల్ ఆర్థిక కార్యకలాపాల పునరుత్థానానికి సంకేతంగా పేర్కొనబడింది.
హెల్త్‌కేర్, రక్షణ, ఫైనాన్స్ రంగాలు గణనీయంగా ఎదగగా, బ్యాంకింగ్, ఐటి రంగాలూ బలంగా నిలిచాయి. ఆక్వా స్ట్రాటజీ 5.45% రాబడి, ఎంఎడిపి 2.35% రాబడి సాధించాయి. బహుళ రంగాల మద్దతుతో మార్కెట్ విస్తృతంగా లాభపడింది. అయితే, మిడ్, స్మాల్ క్యాప్స్ కొంత అధికంగా విలువైన జోన్ వైపు వెళ్తున్నా, బలమైన ఫండమెంటల్స్ దాని విలువను న్యాయసమ్మతంగా చూపిస్తున్నాయని నివేదిక తెలిపింది. హెచ్‌జేఎస్2లో ఎఫ్ఐఐ ప్రవాహాలు, టారిఫ్‌లు, రుతుపవనాల ప్రభావం వంటి అంశాలు కీలకంగా మారనుండటంతో, పెట్టుబడిదారులకు జాగ్రత్తగా, వ్యూహాత్మకంగా వ్యవహరించాలని సూచన.పిఎల్ నివేదిక ప్రకారం, మార్కెట్ వ్యాప్తి మెరుగవుతుండటం, స్టాక్స్ అధిక స్థాయికి చేరుకోవడం వంటి సంకేతాలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని సూచిస్తున్నాయి. ప్రస్తుత ఏకైక పెట్టుబడి శైలికి ఆధిపత్యం లేకపోవడం వలన, సమతుల్యమైన బహుళ కారకాల పెట్టుబడి వ్యూహాలు మరింత సంపత్తివంతమైన అనుకూలంగా ఉండే అవకాశముందని అభిప్రాయపడింది. నిఫ్టీ 500 ఈక్వల్ వెయిట్ వర్సెస్ నిఫ్టీ 500 మధ్య 1%% రోలింగ్ రిటర్న్ స్ప్రెడ్ మెరుగవుతుండటం ద్వారా మార్కెట్ విస్తరణకు స్పష్టమైన సూచనలూ ఉంది. ఇదే సమయంలో, బలమైన ఫండమెంటల్స్, నిరంతర పెట్టుబడులు, మరియు స్థిర ఆర్థిక పరిస్థితులు, దేశీయ పెట్టుబడిదారుల ఉత్సాహాన్ని కొనసాగించేందుకు దోహదపడతాయని పిఎల్ విశ్లేషిస్తోంది.

# నువ్వు చిన్న పిల్లాడివి.. తేజస్వీ యాదవ్‌పై నీతీశ్ ఫైర్



పాట్నా : బిహార్ లో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం రాజకీయ దుమారం రేపుతోంది. తాజాగా బుధవారం అసెంబ్లీలో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఎస్ఐఆర్పై చర్చిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈక్రమంలో ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కలుగజేసుకొని ఆర్జేడీపై విమర్శలు చేశారు. అప్పుడు నువ్వు చిన్నపిల్లాడివి. మీ తల్లిదండ్రులు చెరో ఏడేళ్లు ముఖ్యమంత్రులుగా ఉన్నారు. అప్పటి పరిస్థితులు మీకు తెలుసా? అప్పట్లో రాత్రయితే అడుగు బయటపెట్టలేని పరిస్థితి ఉండేది. అప్పుడు నేనూ మీతో ఉన్నాను. కానీ, మీ పద్ధతి సరిగా లేదు కాబట్టే నేను భాజపాతో చేతులు కలిపా. మేము (భాజపా, జేడీయూ) ఇప్పుడు కలిసే ఉన్నాం. అలాగే ఉంటాం. ఈ ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. ఏం చేయాలో ప్రజలకు తెలుసు' అని నీతీశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం మద్దతిస్తుందన్నారు. మహిళల కోసం, మైనారిటీల కోసం ఆర్జేడీ ఏం చేసిందని ప్రశ్నించారు. తాము అన్నివర్గాల అభివృద్ధికి పని చేస్తున్నామన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు వ్యతిరేకం కాదు..ఇక, అసెంబ్లీలో తేజస్వీయాదవ్ మాట్లాడుతూ.. తాము ఎస్ఐఆర్కు వ్యతిరేకం కాదని, కానీ ఆ ప్రక్రియ పారదర్శకంగా జరగడం లేదని పేర్కొన్నారు. 'బయట నుంచి వచ్చిన ప్రజలు ఇక్కడి ఓటర్లుగా మారారని తమకు ఫిర్యాదులు అందాయని ఈసీ చెబుతుంది. 2003లో ఈ ప్రక్రియ చేపట్టారు. ఆ తర్వాత చాలా ఎన్నికలు జరిగాయి. అప్పుడే ఈ ప్రక్రియ ఎందుకు చేయలేదు. అయితే, నకిలీ ఓట్లతో నీతీశ్ ముఖ్యమంత్రి అయ్యారా?. మనం నకిలీ ఓట్లతో గెలిచి ఇక్కడికి వచ్చామా?' అని ఆర్జేడీ నేత ప్రశ్నించారు.ఇదిలాఉంటే.. ఈ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. దీనిపై ఇటీవల విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సమర్థించింది. అయితే, ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్కార్డుతో పాటు స్వయంగా ఎన్నికల సంఘం జారీ చేసిన ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఈసీని అనుమానించడానికి ఏమీ లేదని, ఈ అంశంపై మరింత విచారణ జరగాల్సి ఉందని వ్యాఖ్యానించింది.

# జస్టిస్ యశ్వంత్ వర్మ కేసు విచారణ నుంచి వైదొలిగిన సీజేఐ

**●నాట్ బిఫోర్ మీ అని తెలిపిన జస్టిస్ గవాయ్ ●విచారణ కమిటీలో తాను ఉన్నందున తప్పుకున్నట్టు ప్రకటన**



వేరొక బెంచ్ కు బదిలీ చేస్తామని వెల్లడి

న్యూఢిల్లీ : ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన ఘటన లో ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ దాఖలు చేసిన పిటిషన్ విచారణ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వైదొలిగారు. ఈ మేరకు బుధవారం వెల్లడించారు. విచారణ కమిటీలో తాను ఉన్నందున దాన్ని వేరొక బెంచ్కు బదిలీ చేస్తామని పేర్కొన్నారు.జస్టిస్ యశ్వంత్ వర్మ కేసుపై కొంతకాలంగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. అయితే తన వాదన వినకుండానే చర్యలు తీసుకుంటున్నారని జస్టిస్ వర్మ ఇటీవల ఆరోపించారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కూడా చేశారు. ఆ విషయంపై రాజ్యాంగ సమస్యలను లేవనెత్తుతుండడం వల్ల తమ పిటిషన్ను వీలైనంత త్వరగా విచారించాలని జస్టిస్ వర్మ తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంను కోరారు.దీంతో ఆ పిటిషన్ విచారణ నుంచే జస్టిస్ బీఆర్ గవాయ్ వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. విచారణ కమిటీలో తాను కూడా సభ్యుడిగా ఉన్నందున ఈ కేసును విచారించబోనని సీజేఐ స్పష్టం చేశారు. ఈ కేసు నుంచి జస్టిస్ బీఆర్ గవాయ్ వైదొలగడంతో ఈ కేసు విచారణకు ప్రత్యేక బెంచ్ ఏర్పాటుచేయడానికి సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటోంది. అయితే అదే కేసులో ఇటీవల న్యాయవాది మాథ్యూస్ నెడుంపర జస్టిస్ వర్మను ఏకవచనంతో సంబోధించడంపై జస్టిస్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యవసరంగా విచారణ జరపాలని మూడు పిటిషన్లు దాఖలు చేయడం పైనా ఆయన అసహనం వ్యక్తంచేశారు.జస్టిస్ యశ్వంత్ వర్మ కేసు ఏంటిదిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. ఆ విషయంపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నాస, విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీని వేశారు. అయితే ఆ కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. దీంతో రాజీనామా చేయాల్సిందిగా జస్టిస్ వర్మకు సీజేఐ సూచించాగా, ఆయన తిరస్కరించారు.దీంతో అభిశంసనకు సిఫారసు చేస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీలకు జస్టిస్ సంజీవ్ ఖన్నా లేఖలు రాశారు. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని కోరుతూ పార్లమెంటు ఉభయసభల్లో ఎంపీలు అభిశంసన తీర్మానాన్ని కూడా ఇచ్చారు. లోక్సభ స్పీకర్ ఓం బిర్లాకు ఈమేరకు 145 మంది ఎంపీలు తమ పిటిషన్ను ఇటీవల సమర్పించారు. రాజ్యసభలో కూడా 63 మంది ప్రతిపక్ష ఎంపీలు నోటీసులు సమర్పించారు.



# పార్లమెంట్‌లో 'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు డేట్ ఫిక్స్

**●బీఏసీ సమావేశంలో స్పష్టమైన నిర్ణయం ● ప్రధాని మోదీ విదేశీ పర్యటన నుంచి రాగానే చర్చ●29న ఉభయసభల్లో దీనిపై సుదీర్ఘంగా చర్చజరిగే అవకాశం ● లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు చర్చ? ●టంప్ వ్యాఖ్యలపైనా ప్రభుత్వం సమాధానం ఇచ్చే చాన్స్**

డిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్ ' అంశాలపై చర్చకు గ్రీన్ సిగ్నల్ పడింది. జులై 29న ఉభయసభల్లో దీనిపై సుదీర్ఘంగా చర్చ జరపనున్నట్లు తెలుస్తోంది. లోక్సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు దీనిపై ఎంపీలు మాట్లాడనున్నట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. బుధవారం జరిగిన పార్లమెంట్ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ఈ ఏడాది ఏప్రిల్లో జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్ ' చేపట్టింది. పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంలో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా భారత్ పైకి డ్రోన్లు, క్షిపణలు పంపించింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజుల పాటు భీకర ఘర్షణ వాతావరణం నెలకొంది.అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. అయితే, ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ముగించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదే పదే ప్రకటించుకుంటున్నారు. దీంతో అగ్రరాజ్య ఆరోపణలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలని కాంగ్రెస్ సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు, పహల్గాం దాడి వెనక నిఘా వైఫల్యం వంటి ఆరోపణలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని పట్టుబడుతున్నాయి. విపక్షాల నిరసనలతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. ఈనేపథ్యంలో దీనిపై చర్చకు తాజాగా తేదీని నిర్ణయించారు.ప్రస్తుతం ప్రధాని మోదీ విదేశీ పర్యటనకు వెళ్లారు. మాల్దీవులు, యూకే పర్యటన ముగించుకొని జులై 26న స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీంతో జులై 29న లోక్సభలో జరిగే చర్చలో ప్రధాని పాల్గొనే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# కీవ్‌లో భారీ ఆందోళనలు

**●ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి వ్యతిరేక ప్రదర్శనలు ●దేశంలోని యాంటీ కరెప్షన్ బ్యూరోను బలహీన పర్చడంపై విమర్శలు**



కీవ్ : అవినీతి నిరోధక సంస్థలను బలహీనపర్చేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. ఫలితంగా ఆ దేశ రాజధాని కీవ్లో భారీ ఆందోళనలు మొదలయ్యాయి. ఇటీవల అధ్యక్షుడు దేశంలోని యాంటీ కరెప్షన్ బ్యూరోను బలహీన పర్చే ఓ బిల్లుపై సంతకాలు చేయడంతో అంతర్జాతీయగా తీవ్రస్థాయిలో విమర్శలు చెలరేగాయి.ఉక్రెయిన్లోని నేషనల్ యాంటీ కరెప్షన్ బ్యూరో (నాబు), స్పెషలైజ్డ్ యాంటీ కరెప్షన్ ప్రాసిక్యూషన్స్ ఆఫీస్ (సోపా)ను ప్రాసిక్యూటర్ జనరల్ అధీనంలోకి తీసుకొచ్చారు. దీనిని సమర్థించుకొంటూ జెలెన్స్కీ బుధవారం మాట్లాడారు. వీటిల్లో రష్యా ప్రభావాన్ని తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అవినీతి నిరోధక వ్యవస్థల పనితీరు నాసిరకంగా ఉందని చెప్పారు. "చట్టాన్ని ఉల్లంఘించిన వారికి శిక్ష తప్పదన్న విషయాన్ని ప్రాసిక్యూటర్ జనరల్ నిర్ధరిస్తారు" అని వ్యాఖ్యానించారు.ఈ బిల్లు పాస్ అయ్యాక వేల మంది ప్రజలు కీవ్ రోడ్ల పైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు. 2022లో రష్యా ఆక్రమణ చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారి ఈ స్థాయిలో కీవ్లో నిరసనలు జరిగాయి. ల్వివ్, డెనిప్రో, ఒడెసాలో కూడా ప్రదర్శనలు చేపట్టారు.ఈసందర్భంగా ఉక్రెయిన్ లోని ఓ ఆందోళనకారుడు బీబీసీతో మాట్లాడుతూ.. "మేము ఐరోపాను ఎంచుకొన్నాం.. అంతేకానీ నియంతను కాదు. మా నాన్న దీనికోసం ప్రాణత్యాగం చేయలేదు" అని పేర్కొన్నారు. దాదాపు పదేళ్లుగా చేపడుతూ వస్తున్న ప్రజాస్వామ్యం, అవినీతి వ్యతిరేక చర్యలకు ఈ బిల్లు గండి కొట్టిందన్న విమర్శలున్నాయి. వాస్తవానికి ఉక్రెయిన్లోని బలమైన అవినీతి వ్యతిరేక వ్యవస్థ కారణంగానే పశ్చిమదేశాలతో సంబంధాలు మెరుగుపడటంతోపాటు.. నిధులు వస్తున్నాయి. ఈక్రమంలో ఐరోపా కమిషన్ ప్రతినిధి గిల్లామ్ మెర్సియర్ స్పందిస్తూ.. ఆ దేశంలోని పరిణామాలు ఆందోళనకరమన్నారు.ప్రస్తుతం ఉక్రెయిన్ చీఫ్ ప్రాసిక్యూటర్గా అధ్యక్షుడు జెలెన్స్కీకి నమ్మిన బంటుగా పేరున్న రుస్లాన్ క్రావ్చెంకో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త బిల్లు ప్రకారం నాబులో ఉన్న రష్యా గూఢచారుల కోసం ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీసు, ప్రాసిక్యూటర్ జనరల్ ఆఫీసు తనిఖీలు చేపట్టి అరెస్టు చేస్తుందన్నారు. అయితే ఇది దుర్వినియోగం అవుతుందని ఇప్పటికే పశ్చిమ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాం.





# ఉపరాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ ప్రారంభించిన ఈసీ

**●లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీతో సంప్రదింపులు ●ఉపరాష్ట్రపతి పదవికి అనారోగ్య కారణాలతో రాజీనామా చేసిన జగదీప్ ధన్ ఖడ్ ●రాష్ట్రపతి ఆమోదంతో గెజిట్ నోటిఫికేషన్ను జారీ చేసిన కేంద్ర హెూంశాఖ**

ఏక ఓటు బదిలీ విధానం ద్వారా రహస్య పద్ధతి లో పరోక్ష విధానం లో ఎన్నిక

న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ప్రారంభించింది. అందు లో భాగంగా లోక్సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీ తో సంప్రదింపులు జరిపింది. రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందు కు చర్య లు చేపట్టింది. ఈ మేరకు సంబంధిత వర్గా లు తెలిపాయి. అయితే ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన?డ్ సోమవారం రాత్రి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.అయితే ధన?డ్ రాజీనామాను మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత హెూంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హెూంశాఖ గెజిట్ నోటిఫికేషన్ను జారీ చేసింది. అనంతరం ఆ విషయాన్ని రాజ్యసభలో సభాధ్యక్ష స్థానంలో ఉన్న ఘన్శ్యాం తివారీ ప్రకటించారు. రాజ్యసభ ఎక్స్ అఫీషియో ఛైర్మన్గా ఉప రాష్ట్రపతి వ్యవహరిస్తారు. ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియను ఈసీ మొదలుపెట్టింది.ఉభయసభల్లో అధికార, విపక్షాల బలబలాలు 2022లో బాధ్యతలు చేపట్టిన జగదీప్ ధన?డ్ 2027 వరకు కొనసాగించాల్సి ఉంది. కానీ తన ఐదేళ్ల పదవీకాలాన్ని మధ్యలోనే ముగించారు. ఆయన రాజీనామాతో భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం తక్షణమే ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాల్సి ఉంటుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 వివరిస్తుంది. ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఈ ఎన్నికలు జరుగుతాయి. ఎలక్టోరల్ కాలేజీలో లోక్సభ, రాజ్యసభలకు ఎన్నికైన సభ్యులతోపాటు, నామినేటెడ్ సభ్యులు కూడా ఓటర్లుగా ఉంటారు. అయితే, ఎలక్టోరల్ కాలేజీలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల విధాన సభల సభ్యులకు ఓటుహక్కు ఉండదు. ఉపరాష్ట్రపతిని ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు నైష్పత్తిక ప్రాతినిధ్య విధానంలో ఏక ఓటు బదిలీ విధానం ద్వారా రహస్య పద్ధతిలో పరోక్ష విధానంలో ఎన్నుకుంటారు. కాగా, ఎలక్టోరల్ కాలేజీలో ఖాళీలు ఉన్నాయనే కారణంతో ఎన్నికను వాయిదా వేయడానికి ఉండదు. ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి 5 ఏళ్లు పదవిలో ఉంటారు. పదవీ కాలపరిమితి పూర్తయిన ఉపరాష్ట్రపతి, కొత్తగా ఎన్నికైన ఉపరాష్ట్రపతి బాధ్యతలు స్వీకరించే వరకు పదవిలో ఉంటారు.

# అప్పుల కోసం పరుగులు పెడుతోంది

**యూఎన్‌లో పాక్‌పై భారత్ వ్యంగ్యాస్త్రాలు**





యుఎన్ః మతోన్మాదంలో మునిగిపోయి.. ఐఎంఎఫ్ నుంచి వరుస రుణాల కోసం పరుగులు పెడుతోందని పాకిస్థాన్పై భారత్ విరుచుకుపడింది. అంతర్జాతీయ శాంతి, భద్రతల అంశంపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఉన్నతస్థాయి చర్చ జరిగింది. ఈ సందర్భంగా పాక్ విదేశాంగశాఖ మంత్రి ఇషాక్దార్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. వివాదాస్పద భూభాగం అనే విషయం ప్రపంచం మొత్తానికి తెలుసని వ్యాఖ్యానించారు. దీనికి ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ స్పందిస్తూ ఘాటుగా రిప్లై ఇచ్చారు.ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే దేశం.. భారత్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ ఉపదేశాలు ఇవ్వడం తగదని హితవు పలికింది. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భారత్ దూసుకెళుతుంటే.. పాక్ మాత్రం అప్పులు తీసుకోవడంలో బిజీగా ఉందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఐఎంఎఫ్కు పాకిస్థాన్ వరుస రుణగ్రహీత అంటూ వ్యాఖ్యానించారు. ఇక పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్ను పర్వతనేని హరీష్ సమర్థించారు.ఇదిలా ఉంటే భారత్–పాక్ ఉద్రిక్తతల అంశాన్ని మరోసారి అమెరికా ప్రస్తావించింది. రెండు దేశాల మధ్య యుద్ధాన్ని పరిష్కరించడంలో అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని ఐరాసలో వాషింగ్టన్ రాయబారి వ్యాఖ్యానించారు. దీనికి పర్వతనేని హరీశ్ స్పందిస్తూ.. పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్ర శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ ఆపరేషన్ సింధూర్ను చేపట్టిందన్నారు. పాక్ అభ్యర్థన మేరకే కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించినట్లు భారత ప్రతినిధి వెల్లడించారు.

# బిహార్‌లో 52.3 లక్షల మంది ఓటర్లు మిస్సింగ్

**● 18.66 లక్షల మంది మృతి ● 2చోట్ల ఓటు నమోదు చేసుకున్న మరో 7లక్షల మంది ఓటర్లు ● ప్రకటించిన బిహార్ ఎన్నికల సంఘం**

పాట్నా : బిహార్ లో ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో అధికారులు కీలక అంశాలు గుర్తించారు. రాష్ట్రంలో ఏకంగా 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని తాజా ఈసీ రివ్యూలో తేలిందని పేర్కొన్నారు.బిహార్లో మొత్తం 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజకవర్గాలకు మారినట్లు ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. మరో 7 లక్షల మంది ఓటర్లు రెండు చోట్ల ఓటు నమోదు చేసుకున్నట్లు ఈసీ అధికారులు గుర్తించారు.వాస్తవానికి బిహార్లో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు 7.89 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అయితే రివ్యూ ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 7.68 కోట్ల మంది వివరాలను సేకరించినట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. 52 లక్షల మంది సంబంధిత చిరునామాల్లో లేరని గుర్తించినట్లు వెల్లడించింది. మరో 21 లక్షల మంది ఇంకా తమ వివరాలు సమర్పించాల్సి ఉందని ఈసీ ఓ ప్రకటనలో వెల్లడించింది.



**ముసాయిదా ఎన్నికల జాబితా**

ఆగస్టు 1 నుంచి ముసాయిదా ఎన్నికల జాబితా ప్రచురించనున్నట్లు ఎలక్షన్ కమిషన్ వెల్లడించింది. ఇప్పటికే వీటికి సంబంధించిన వివరాలను రాష్ట్రంలోని 12 ప్రధాన పార్టీలతో పంచుకున్నామని పేర్కొంది. దీని వల్ల కొందరి పేర్లను ఎందుకు తొలగించామో అందరికీ తెలుస్తుందని పేర్కొంది. సెప్టెంబర్ 1 వరకు ఓటర్లు సహా ఎవరైనా అభ్యంతరాలు తెలపవచ్చని సూచించింది. ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు నిర్ణీత గడువులోగా అధికారుల దృష్టికి ఆ విషయాన్ని తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని పేర్కొంది. తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 30న ప్రచురిస్తామని స్పష్టం చేసింది.ఇదిలా ఉంటే, ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

అయితే దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఎస్ఐఆర్ను నిర్వహించాలన్న ఎలక్షన్ కమిషన్ నిర్ణయాన్ని సమర్థించింది. అయితే ప్రాథమిక గుర్తింపు పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఎన్నికల సంఘం జారీ చేసిన ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఎలక్షన్ కమిషన్ను అనుమానించడానికి ఏమీ లేదని, ఈ అంశంపై మరింత విచారణ జరగాల్సి ఉందని వ్యాఖ్యానించింది.

# చైనీయులకు టూరిస్ట్ వీసాలు ఇవ్వనున్న భారత్

చైనీయులకు భారత ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గురువారం నుంచి టూరిస్ట్ వీసాలు ఇవ్వనున్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది. 2020లో సరిహద్దు ఘర్షణల తర్వాత ఇరు దేశాల మధ్య బంధాలు తెగాయి. తాజాగా విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఇటీవల చైనాలో పర్యటించారు. అప్పటి నుంచి తిరిగి దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయి. ఈ నేపథ్యంలో ఇన్నాళ్ల తర్వాత వీసాలను భారత్ పునరుద్ధరించింది. రేపటి నుంచి చైనీయులకు వీసాలు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. రాయిటర్స్ నివేదిక ప్రకారం.. జూలై 24 నుంచి చైనా పౌరులకు భారతదేశం పర్యాటక వీసాలు జారీ చేయడం ప్రారంభిస్తుందని బీజింగ్లోని భారత రాయబార కార్యాలయం ధృవీకరించింది. ఈ ఏడాది ప్రారంభంలో ఇరు దేశాలు ప్రత్యక్ష విమానాలను తిరిగి ప్రారంభించడానికి, వీసా సేవలను పునఃప్రారంభించడానికి, భారతీయ యాత్రికులు కైలాష్ మానసరోవర్కు ప్రయాణించడానికి అనుమతించడానికి సూత్రప్రాయంగా అంగీకరించాయి. తాజాగా ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయని చెప్పడానికి భారత్ కీలక చర్యలు తీసుకుందని వార్తలు వినిపిస్తున్నాయి. భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి రెండు రోజుల పర్యటన కోసం బీజింగ్కు వెళ్లారు. అత్యున్నత స్థాయిలో జరిగిన సమావేశం తర్వాత ఈ కొత్త ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. 2025 వేసవిలో కైలాష్ మానసరోవర్ యాత్రను తిరిగి ప్రారంభించడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. సరిహద్దు నదులకు సంబంధించిన జలసంబంధమైన డేటా భాగస్వామ్యం, ఇతర సహకారాన్ని చర్చించడానికి భారతదేశం–చైనా నిపుణుల స్థాయి యంత్రాంగం ముందస్తు సమావేశానికి కూడా వారు కట్టుబడి ఉన్నారని తెలిపింది.



ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చైనాలో పర్యటించారు. షాంఘై సహకార సంస్థ విదేశాంగ మంత్రుల మండలి ప్రతినిధి బృందంలో భాగంగా బీజింగ్లో చైనా అధ్యక్షుడు జిన్పింగ్ను కూడా కలిశారు. అలాగే చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో జరిగిన ప్రత్యేక చర్చల్లో ఇరు దేశాల సంబంధాలపై చర్చించుకున్నారు. చైనా పర్యటన సంతృప్తినిచ్చిందని జైశంకర్ ట్వీట్ కూడా చేశారు. మొత్తానికి ఇన్నాళ్లకు ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయి.

# హైబ్రీడ్ డ్రోన్ గాల్లో ఎగురుతుంది.. నీళ్లలో ఈదుతుంది..

సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ డ్రోన్ల వినియోగం నానాటికీ పెరుగుతోంది. ఈ క్రమంలోనే పౌర, రక్షణ రంగ అవసరాలను తీరేలా కొత్త కొత్త డిజైన్లతో డ్రోన్లను రూపొందిస్తున్నారు. తాజాగా డెన్మార్క్కు చెందిన కొంత మంది విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణ చేశారు. గాల్లో ఎగిరేలా.. నీటి లోపల ఈదేలా హైబ్రీడ్ డ్రోన్ అభివృద్ధి చేశారు.డెన్మార్క్లోని ఆల్బోర్గ్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థి బృందం ఇటీవల ఈ హైబ్రీడ్ డ్రోన్ను విజయవంతంగా పరీక్షించింది. వేరియబుల్ పిచ్ ప్రొపెల్లర్ సిస్టమ్ దీని ప్రత్యేకం. సాధారణంగా ఉండే ప్రొపెల్లర్కు భిన్నంగా ఇందులో మూడు అడ్జస్టబుల్ బ్లేడ్లు ఉంటాయి. ఇవి పరిస్థితికి తగ్గట్టుగా తమ డ్రోన్ యాంగిల్సును మార్చుకునేందుకు ఉపయోగపడుతున్నాయి. అంటే.. గాల్లో ఉన్నప్పుడు ప్రొపెల్లర్ బ్లేడ్ స్టీపర్ పిచ్లోకి మారుతాయి. అప్పుడు థ్రస్ట్ ఏర్పడి డ్రోన్ గాల్లోకి బలంగా ఎగిరేందుకు సహాయపడుతుంది. ఒకవేళ డ్రోన్ల నీటి లోపలికి వెళ్లినప్పుడు ఈ బ్లేడ్లు యాంగిల్సు తగ్గించుకుంటాయి. అప్పుడు డ్రోన్ నీళ్లలో ఈదుకుంటూ వెళ్లగలుగుతుంది. అధునాతన సాంకేతికతతో విద్యార్థులు ఈ డ్రోన్ను తయారుచేశారు. టెస్టింగ్ సమయంలో ఈ డ్రోన్ పలుమార్లు నీళ్లలో ఈది.. అక్కడి నుంచి గాల్లోకి ఎగిరింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా.. ప్రస్తుతం ఈ వీడియో వైరల్గా మారింది.

## కాల్పుల విరమణ గురించి

# ట్రంప్ 25సార్లు చెప్పారు

**●వెనుక ఏదో జరిగి ఉండొచ్చు?●ప్రధాని మోడీ వివరణ ఇవ్వాల్సిందే ●లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ**



న్యూఢిల్లీ : భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ను కుదిర్చింది తానేనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25సార్లు చెప్పుకున్నారంటే, తెర వెనుక ఏదో జరిగి ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభ విపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదర్చడానికి ట్రంప్ ఎవరని ఆయన ప్రశ్నించారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ అంశంపై విపక్షాలు చేస్తున్న డిమాండ్కు ప్రధాని అంగీకరించే అవకాశమే లేదని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ దీనిపై ప్రధాని మోదీ ప్రకటన చేయాల్సి వస్తే, ట్రంపే భారత్ – పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చారని చెప్పాల్సి వస్తుందని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని స్వయంగా చెప్పేందుకు మోదీ అంగీకరించరన్నారు. కానీ అదే నిజమని ఆయన పేర్కొన్నారు. ట్రంపే భారత్ – పాక్లతో కాల్పుల విరమణ చేయించారని, ఈవిషయం యావత్ ప్రపంచానికి తెలుసన్నారు. బుధవారం దిల్లీలో పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## నేటి నుంచి చైనా పౌరులకు

# భారత్ టూరిస్టు వీసాలు



దాదాపు ఐదేళ్ల తర్వాత మంజూరు చేయను న్నామన్న భారత రాయబార కార్యాలయంన్యూఢిల్లీ : కొవిడ్, గల్వాన్ సంఘర్షణల నేపథ్యంలో నిలిపివేసిన చైనీయులకు ఇచ్చే పర్యాటక వీసాలను భారత్ తిరిగి పునరుద్ధరించనుంది. ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపరుచుకునేలా ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా దాదాపు ఐదేళ్ల తర్వాత చైనీయులకు భారత్ టూరిస్టు వీసాల జారీ ప్రక్రియను పునః ప్రారంభిస్తున్నట్లు చైనాలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. జులై 24 నుంచి చైనా పౌరులకు టూరిస్టు వీసాలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించింది."2025 జూలై 24 నుంచి చైనా పౌరులు భారత పర్యటక వీసాలకు దరఖాస్తుప చేసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా ఆన్లైన్లో వీసా అప్లికేషన్ను నింపి ప్రింట్ చేసుకోవాలి. ఆ తర్వాత వెబ్ లింక్తో అపాయింట్మెంట్ బుక్ చేసి భారత్ వీసా అప్లికేషన్ కేంద్రానికి వెళ్లాలి. ఈ సమయంలో తప్పనిసరిగా వారి పాస్పోర్ట్, వీసా అప్లికేషన్ ఫారమ్, ఇతర పత్రాలు సమర్పించాలి." అని చైనాలోని భారత రాయబార కార్యాలయం తెలిపింది.2020 ప్రారంభంలో కరోనా మహమ్మారి కారణంగా చైనాలోని వివిధ యూనివర్సిటీల్లో చదువుకుంటున్న సుమారు 22 వేల మంది భారత విద్యార్థులు స్వదేశానికి తిరిగి వచ్చారు. అనంతరం వారు భౌతిక తరగతులకు హాజరయ్యేందుకు అభ్యర్థించినా చైనా వారిని అనుమతించలేదు. ఈ విషయంపై ఆ దేశానికి భారత ప్రభుత్వం పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ చైనా స్పందించకపోవడంతో ఆ దేశ పౌరులకు జారీ చేసిన టూరిస్ట్ వీసాలను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 2022లో భారత్ తరఫున ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ఓ సర్క్యులర్ జారీ చేసింది.గల్వాన్ సంఘర్షణల నేపథ్యంలో భారత్–చైనాల మధ్య పలు విభేదాలు వచ్చాయి. అనేక చర్చల తర్వాత దెబ్బతిన్న దౌత్య సంబంధాలు క్రమంగా సాధారణస్థితికి చేరుతున్నాయి. ఫలితంగా ఇరుదేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులను సైతం నిలిపివేశారు. అయితే, ఇటీవల లద్దాఖ్ సరిహద్దులో బలగాల ఉపసంహరణ, గస్తీ పునఃప్రారంభం, నేరుగా విమాన సర్వీసుల పునరుద్ధరణ, కైలాస మానససరోవర్ యాత్ర పునఃప్రారంభం వంటి విషయాల్లో ఇరుదేశాలు పలు ఒప్పందాలు జరిగాయి.గల్వాన్ ఘటన తర్వాత తొలిసారిగా చైనాకు మరోవైపు గల్వాన్ ఘటన తర్వాత తొలిసారిగా భారత విదేశాంగశాఖ మంత్రి చైనాలో పర్యటించారు. షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు కోసం చైనా వెళ్లిన జైశంకర్, అధ్యక్షుడు జిన్పింగ్తో పాటు ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్ , విదేశాంగమంత్రి వాంగ్ యీతో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, సహకారాలను మరింత బలోపేతం చేసుకోవడం వల్ల రెండు దేశాలతో పాటు ప్రపంచానికి కూడా ప్రయోజనకరమని చెప్పారు. ఈ తరుణంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# చట్టాన్ని ఉల్లంఘిస్తే, వీసా రద్దు

**విదేశీ పౌరులకు యూఎస్ వార్నింగ్..**

వాషింగ్టన్ : అమెరికా మరోసారి విదేశీ పౌరులకు బిగ్ వార్నింగ్ ఇచ్చింది. భారతదేశంలోని అమెరికా రాయబార కార్యాలయం అమెరికాలో ఉంటున్న విదేశీ పౌరులకు స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. దాడి, గృహహింస, ఇతర తీవ్రమైన నేరాల వంటి నేరాల్లో అరెస్టులు జరిగితే, తక్షణమే వీసా రద్దుకు దారితీయవచ్చని, భవిష్యత్తులో అమెరికాలోకి ప్రవేశించడానికి అర్హతను ప్రమాదంలో పడేస్తాయని స్పష్టం చేసింది. యూఎస్ వీసా "ఒక ప్రత్యేక సౌలభ్యం మాత్రమే అని హక్కు కాదు" అని స్పష్టం చేసింది. యూఎస్ గడ్డపై లేదా విదేశాల్లో చేసిన నేర కార్యకలాపాలకు తీవ్రమైన వలస శిక్షలకు దారితీస్తాయని చెప్పింది.విదేశీ పౌరులు చట్టాన్ని ఉల్లంఘిస్తే వీసా రద్దు చేయబడుతుందని భారత్ లోని యూఎస్ కార్యాలయం హెచ్చరించింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేరాల నియంత్రణతో పాటు వలసలపై ఉక్కుపాదం మోపుతున్నారు.వీసాల రద్దు, బహిష్కరణ, దేశంలోకి తిరిగి ప్రవేశించడంపై శాశ్వత నిషేధాలు ఉంటాయని యూఎస్ న్యాయశాఖ చెబుతోంది.

Neil Gogte Institute of Technology
Survey No. 35, Kachavanisinagram (V), Ghatkesar (M) Medchal-Malkajgiri Dist. Ph. no: 040-29888262. www.ngit.ac.in
Approved by AICTE & Affiliated to Osmania Univeristy, Non-minority Institution.
Spot admissions will be held for the left-over seats in CSE-01 branch as per vacancies given by The Convenor, TGECET on 26 July 2025 before 12.00 PM. Vacancy details and categories are displayed on TGCET portal. Those who have not taken admission anywhere and holding all original certificates on hand can attend the spot admission along with their parents. If granted admission, Parent should be ready to pay the tuition fee (Rs. 90,000/- (at DD for tuition fee) plus other government prescribed fee of Rs. 1,300/- (TGECET Qualified students ) & Rs. 2,100/- (Non Qualified students). Fee reimbursement is not applicable for the candidates admitted in spot admissions. Allotment will be made as per relevant guidelines.
Date: 24/07/2025 PRINCIPAL

CMR TECHNICAL CAMPUS
Private Unaided Non-Minority Institution, UGC Autonomous Institution
(Approved by AICTE, Affiliated to JNTUH, Accredited by NBA & NAAC with 'A' Grade)
Kandlakoya (V), Medchal Road, Hyderabad - 501 401
Ph. Nos: 9100107371
Website: www.cmrtc.ac.in TGEAPCET Code: CMRG

Notification for Admission into I-B.Tech. under 'B' Category Seats for A.Y.: 2025-26

| Course | CSE | ECE | CSE (AI&ML) | CSE (Data Science) |
|---|---|---|---|---|
| Intake | 420 + 420* | 60 | 240+60* | 240 |
| B-Category | 126 + 126* | 18 | 72+18* | 72 |

* Subject to the Telangana government approval
Application Forms & Instructions to candidates can be downloaded from www.cmrtc.ac.in or obtained in person from the college office. Filled in applications along with relevant Certificates and documents shall be submitted on or before 02-08-2025 between 10:00 A.M. to 4:00 P.M on all working days in the college office along with Registration Fee of Rs.2000/- (Non-Refundable) paid either in cash or by D.D. in favour of CMR Technical Campus. Tuition fee payable is Rs.1,05,000/- per annum. Candidate can also apply online by login in to www.cmrtc.ac.in. The Admissions will be made as per the norms of Govt. of Telangana.
Date : 23-07-2025 Sd/- Chairman



## కుటుంబ సభ్యుల వివరాలు వినడం అంటే ఆత్మహత్య మేలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ మీడియా చిట్‌చాట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఫోన్ ట్యాపింగ్పై తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ చట్ట విరుద్ధం కాదన్న రేవంత్, అయితే అది సరైన అనుమతులు తీసుకొని జరగాలని అన్నారు.కుటుంబ సభ్యుల ఫోన్లు వింటే... ఆత్మహత్యే మేలు ఫోన్ ట్యాపింగ్ విషయంలో వ్యక్తిగత హద్దులు ఉండాలని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఒక వ్యక్తి సొంత కుటుంబసభ్యుల ఫోన్ కాల్స్ వింటుంటే... అలాంటి పరిస్థితి వస్తే ఆత్మహత్య చేసుకోవడం మేలు. నేను అలాంటి పనులు చేయను అని ఆయన స్పష్టం చేశారు.చట్ట ప్రకారం ట్యాపింగ్ సాధ్యమే... కానీ పర్మిషన్ తీసుకోవాలి ఫోన్ ట్యాపింగ్ అనేది చట్ట విరుద్ధం కాదు. కానీ దానికి సంబంధించి సరైన అనుమతులు, కారణాలు ఉండాలి. ప్రభుత్వ లెవల్లో, ప్రోటోకాల్ ప్రకారం మాత్రమే ఫోన్ ట్యాపింగ్ చేయాలి. స్వచ్ఛందంగా, వ్యక్తిగత కక్షతో ట్యాపింగ్ చేయడం తగదు అని పేర్కొన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ ఫిర్యాదు నేపథ్యంలో విచారణ ఫోన్ ట్యాపింగ్ వివాదంపై మొదటి ఫిర్యాదు విపక్ష నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేశారని సీఎం గుర్తు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు ఇప్పటికే విచారణ ప్రారంభమైందని తెలిపారు. ఈ కేసులో సిట్ విచారణ జరుగుతోందని, తమ ప్రభుత్వం ఎలాంటి జోక్యం చేసుకోకుండా విచారణ కొనసాగిస్తోందని రేవంత్ పేర్కొన్నారు.

నా ఫోన్ ట్యాపింగ్ కాలేదని అనుకుంటున్నా సీఎం రేవంత్ తనపై ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్న ఆరోపణలను సూటిగా ఖండించారు.

నా ఫోన్ ట్యాప్ అయ్యి ఉంటే నన్ను కూడా విచారణకు పిలిచేవారు. నా ఫోన్ ట్యాపింగ్ కాలేదని నేను నమ్ముతున్నాను అని చెప్పారు.సిట్ను డిక్టేట్ చేయను రేవంత్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఏర్పాటైన స్వతంత్రంగా పని చేస్తోందని, ప్రభుత్వం ఎటువంటి ఒత్తిడికి తలొగ్గదని రేవంత్ తెలిపారు. సిట్ అధికారులను నేను డిక్టేట్ చేయను.

వాళ్లు చట్టపరంగా తమ దర్యాప్తు కొనసాగిస్తారు అని ఆయన స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వివాదం తెలంగాణ రాజకీయాల్లో కుదిపేస్తున్న సమయంలో సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఆయన వ్యాఖ్యలు అధికార పార్టీకి పారదర్శకత, న్యాయపరమైన దిశగా ప్రభుత్వం నడుస్తోందన్న సంకేతాలను ఇస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై బీజేపీది ద్వంద్వ వైఖరి

● కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ● అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపాం ● సెప్టెంబర్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశం ● కేంద్రం త్వరగా రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే.. ఎన్నికలకు రెడీ ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించామని తెలంగాణ సీఎం రేవంతడ్డి అన్నారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించినట్లు చెప్పారు. బిల్లు ఆమోదానికి కేంద్రంలోని విపక్ష కూటమి నేతలను కూడా కలిసి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించినట్లు చెప్పారు. తెలంగాణలో సెప్టెంబర్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిందని సీఎం గుర్తుచేశారు. కేంద్రం త్వరగా రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

భాజపా నాయకత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోంది. ఆ పార్టీ నేతలు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి.. ఇప్పుడు మరో మాట మాట్లాడుతున్నారు. ముస్లింల శాతాన్ని తీసివేయాలని కేంద్రమంత్రులు కిషనెడ్డి, బండి సంజయ్ అంటున్నారు. భాజపా పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, తెలంగాణకు ఒక న్యాయం ఉంటుందా? యూపీ, గుజరాత్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లను ఎందుకు తొలగించడం లేదు? ఆయా రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాకే భాజపా నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి.

మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు.

కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం.

దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలి.

10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోంది? ఓబీసీలకు



న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నా. కేంద్ర పదవుల్లో తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోంది. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలిఅని సీఎం రేవంతడ్డి డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

● కాంగ్రెస్ పట్ల ప్రజల్లో విపరీతమైన కోపం, అసంతృప్తి ఉన్నాయి ● ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్టు రేవంత్ ప్రవర్తిస్తున్నాడు ● వికారాబాద్‌లోని అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగరాలి ● వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్,బీజేపీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరిక




తెలంగాణ బ్యూరో ప్రతినిధి:స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ గెలిచిన తరువాత కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా సెట్ రైట్ అవుతారన్నారు వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివన్న కేటీఆర్, టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని బీఆర్ఎస్ క్యాడర్ కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో ఇవాళ బీఆర్ఎస్ లో చేరారు. తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమంలో వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్, ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను జారీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని కేటీఆర్ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జడ్పిసి లాగా గెలవండి. మిమ్మల్ని ఏ అధికారి వేధించడు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న అంతులేని వ్యతిరేకతను అందిపుచ్చుకోవాలి. అభ్యర్థితో సంబంధం లేకుండా కారు గుర్తుకు ఓటు వేసే లాగా ప్రజలను చైతన్యపరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, జిల్లా పరిషత్ స్థానం బీఆర్ఎస్ దే అవుతుంది. కేసీఆర్ నాయకత్వంలో ఓ తపస్సులాగా తెలంగాణలోని సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం పనిచేశాము. ఆనాడు ప్రజల కోసం పనిచేస్తూ పార్టీ నాయకులను పట్టించుకోకపోవడం వాస్తవం అధికారంలోకి వచ్చాక గతంలో చేసిన తప్పును పునరావృత్తం చేయం. అటు ప్రభుత్వాన్ని ఇటు పార్టీని సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకర్తలు, నాయకులను కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటాం అని అన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

● స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.64.81 కోట్లు చెక్కులు పంపిణీ ● మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల మంది మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రూ 6680 కోట్ల లబ్ది ● రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంప్ సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేశాం ● రాష్ట్రంలోని మొదటిసారిగా 50 మంది మహిళలకు క్యాబ్ డ్రైవర్ల శిక్షణ కార్యక్రమం ● విద్య, వైద్యం,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ● మంత్రి దామోదర్ రాజనర్సింహా






తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్వయం సహాయక సంఘం మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం పుల్కల్ మండలం సింగూరు చౌరస్తాలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన అందోల్ నియోజకవర్గం మహిళా శక్తి సంబరాలకు టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఉద్దేశించి మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్న మహిళలకు నూతన వ్యాపార అవకాశాలను కల్పిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపులు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పెట్రోల్ పంపు విజయవంతంగా నడుస్తున్నట్లు ప్రతిరోజు ఐదు నుండి ఆరు లక్షల టర్నోవర్ సాధించడంతోపాటు 16 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పెట్రోల్ పంపు ద్వారా వివిధ రకాలుగా ఉపాధి పొందుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారిగా మహిళా క్యాబ్ డ్రైవర్లుగా 50 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమం జిల్లాలో పూర్తి చేసినట్లు తెలిపారు వీరందరికీ త్వరలో రాయితీపై కార్లు ఇప్పించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

వీటితోపాటు వ్యవసాయ రంగంలో పురుగుమందుల పిచికారి కోసం డ్రోన్ వినియోగంపై స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు . డ్రోన్ కొనుగోలు కోసం రూ.8 లక్షల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు రాయతీరుణం అందజేసి రోడ్లు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం విడుదల చేసిన రాయితీ రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన సంవత్సర కాలంలో 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రూ .6680 కోట్ల రూపాయల లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు. విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు . ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజీ రుణాలు ఛ53.92 కోట్లు (516 సంఘాలకు),వడ్డీ లేని రుణాలు: ఛ10.38 కోట్లు (4538 సంఘాలకు),భీమా పరిహారాలు: ఛ51.30 లక్షలు (మొత్తం 32 సభ్యులకు),మొత్తం ఆస్తుల విలువ: ఛ64.81 కోట్లు చెక్కులు అందజేశారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డిఆర్డిఓ జ్యోతి , ఆర్ డి ఓ పాండు , ప్రజాప్రతినిధులు ,ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాల చెందిన మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు , సభ్యులు, గ్రామ సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ - ప్రైవేటు రంగాల్లో బొగ్గు ఉత్పత్తులపై
# కేంద్రం విధానం తెలపాలి

### లోక్‌సభలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్న



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో బొగ్గు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై స్పష్టత కోరుతూ లోక్సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు. లోక్సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా, సింగరేణి బొగ్గు గనుల కంపెనీ లిమిటెడ్ బొగ్గు విక్రయ విధానాలను వివరించిన కేంద్ర మంత్రి, సంస్థ అనుసరిస్తున్న విధానాలు పారదర్శకతను పెంపొందించడమే కాకుండా, తెలంగాణ పరిశ్రమల అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. శక్తి విధానం (2017, 2025లో నవీకరణ), నాన్–రెగ్యులేటెడ్ సెక్టార్ లింకేజ్ వేలం విధానం (2016, 2020లో మార్పు), న్యూ కోల్ డిస్ట్రిబ్యూషన్ పాలసీ (2007, 2022 వరకు సవరింపు), బ్రిడ్జ్ లింకేజ్ పాలసీ (2016) వంటి కేంద్ర బొగ్గు శాఖ విధానాల ప్రకారం సింగరేణి బొగ్గు గనుల కంపెనీ లిమిటెడ్ తన బొగ్గు సరఫరాను నిర్వర్తిస్తోందని మంత్రి వివరించారు. ఈ విధానాల అమలుతో పారదర్శకత, సమాన అవకాశాలు, పరిశ్రమలకు మద్దతు, ఉపాధి అవకాశాల పెరుగుదల, అలాగే రాయల్టీ మరియు పన్నుల రూపంలో రాష్ట్రానికి భారీ ఆదాయం లభిస్తోందన్నారు. ఇది తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. 2025లో సవరించిన శక్తి విధానం ఆధారంగా పవర్ రంగానికి కొత్త బొగ్గు లింకేజీలు మంజూరు చేయడమవుతోందని ఆయన తెలిపారు. ఈ విధానాల వల్ల తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలకు స్థిరమైన బొగ్గు సరఫరా లభించడంతో పాటు పోటీతత్వ ధరల ద్వారా వ్యాపార వ్యయాలు తగ్గుతుండటంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# సినిమా రంగంలో బహుజనుల వాటా ఏది?

● వినోద మాధ్యమాన్ని అగ్రకులస్తులు మార్చేశారు ● సినిమా పరిశ్రమ బహుజనుల వాటా ● సృజనాత్మకత తక్కువ - కులాధిపత్యం ఎక్కువ ● సినిమా కళల ప్రపంచమా, కుల పిచ్చికి నిదర్శనమా? ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సినిమా అనేది కేవలం వినోద మాధ్యమం మాత్రమే కాదు. అది భావోద్వేగాల వేదిక, ప్రజల జీవనశైలికి అద్దం, సామాజిక మార్పులకు దిక్సూచి. సృజనాత్మకత, నూతన భావజాలానికి వేదిక, కానీ తెలుగు సినిమా పరిశ్రమను చూస్తే, ఇవేమి కన్పించవు.సృజనాత్మకతకంటే కుల ఆధిపత్యాన్ని ప్రతిబింబించే వ్యవస్థగా మారిందన్న వాదన నిజమనిపిస్తుంది.తెలుగు సినిమా అగ్రకులాల ఆర్థిక, సామాజిక ఆధిపత్యానికి వేదిక .ఈ రంగాన్ని పరిశీలిస్తే నటీనటులు, నిర్మాతలు, దర్శకులు, డిస్ట్రిబ్యూటర్లు, స్టూడియోలు అన్నింటినీ కొద్ది కుటుంబాలు, ముఖ్యంగా ఆధిపత్య కులాలు నియంత్రిస్తున్నవే. ఒక బహుజన కళాకారుడికి ప్రధాన పాత్రలో అవకాశం రావడం అరుదు. కులం,కుటుంబ వారసత్వం, పెట్టుబడి శక్తి కీలకంగా మారాయి. సృజనాత్మకతకే గౌరవం దక్కాలి గానీ, కులం ఆధారంగా అవకాశాలు ఇవ్వడం అనైతికమే కాదు, ఒక దేశ ప్రజాస్వామ్య మూలలకు విరుద్ధం. కులం ప్రతిభ కు ఒక పెద్ద అడ్డు గోడ గా మారింది .సాధారణంగా బహుజన కళాకారులు పుట్టుక తోడనే కళాకారులు .వారి వృత్తులన్నీ కూడా కళ నైపుణ్యాలే.వారు పెరిగే క్రమంలో ఈ కళ లన్ని జీర్ణించుకుని పెరిగిన వారే.ఈరోజు జానపద కళాలైన,ఏ కళ నైనా బ్రతికి బట్టకట్టి ఉన్నాయంటే అది బహుజన కళాకారులపుణ్యమే .మరి అలాంటి కళాకారులకు ఈరోజు తెలుగు సినీ పరిశ్రమలో స్థానం లేదు ,వారికి అవకాశాలు దక్కవు. ఎందుకంటే వారు పెట్టుబడిదారులు కాదు. వారి వెనుక సామాజికంగా నిలిచే వర్గాలు లేవు. బహుజనుల ప్రతిభను గౌరవించే విధంగా పరిశ్రమ నిర్మితమవ్వలేదు. ఉదాహరణకు కథల రూపంలో కులతత్వాన్ని నూరిపోసే ప్రయత్నం . సినిమాల్లో చెప్పే కథలు కూడా సాధారణ ప్రజల జీవితాల నుండి దూరమై, సామ్రాజ్యవాద కల్పనలపై కేంద్రీకృతమయ్యాయి. జీవితాల్లో బహుజనులు ఎదుర్కొంటున్న వాస్తవాలను చిత్రించకుండా, విలాసవంతమైన అగ్రవర్ణ పాత్రల దృశ్యాలే ప్రాధాన్యం పొందుతున్నాయి. ఇది కేవలం ఒక వాణిజ్య వ్యూహం. బహుజనుల ను ఊహ ప్రపంచములో విహరింప చేయడం,హీరోలను ఆరాధించు సంస్కృతి ని పెంచే సినిమా వ్యవస్థ తెలుగు సినిమాల్లో హీరో పాత్రలు ఎక్కువగా అగ్రవర్ణాలకు చెందుతాయి. కానీ కామెడీ, విలన్, జూనియర్ పాత్రలు, బ్యాక్గ్రౌండ్ డాన్సర్లు ఇవన్నీ బహుజనులవే. సినిమా విజయానికి బహుజనులే కీలకం .అభిమాన హీరో సినిమా విడుదల అయినదంటే వీరి హడావిడి అంతా ఇంతా కాదు ,తామే సినిమా లో హీరో అనే అంత ఫీలింగ్ తో ఊగిపోతుంటారు కానీ క్రెడిట్ మాత్రం వారికి రాదు.ఈ కులపరమైన వ్యవస్థను ఎదుర్కొనడానికి బహుజనులు తమ స్వంత వేదికలను నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. స్వతంత్ర సినిమాలు, డిజిటల్ ఫిల్మ్ మేకింగ్, యూట్యూబ్ ఛానళ్లు, ఓ టి టి లు,డాక్యుమెంటరీలు ఇవన్నీ ఓ కొత్త వేదికగా మారుతున్నాయి. గట్టిగా తమ జీవన అనుభవాలను, రాజకీయ చైతన్యాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని వ్యక్తీకరించే అవకాశాలుగా వాడుకోవాలి. కళ కూడా హక్కే కులాధిపత్యాన్ని వ్యతిరేకించాలి .సినిమా రంగం సమానత్వాన్ని పాటించాలి. ఇది ఉన్న వారి వ్యాపార అడ్డా కాదు. ఇది ప్రజల కళల రంగస్థలం కావాలి. అందుకే బహుజనులు తమ కళలను సమర్థంగా వినిపించేందుకు రాజకీయంగా, ఆర్థికంగా, సాంకేతికంగా ఒక ఉద్యమాన్ని నిర్మించుకోవాలి. అవినీతిగ్రస్తమైన ఫిల్మ్ వ్యవస్థను ప్రశ్నించాలి. సినిమా బహుళజనాలది. ఇది సృజనాత్మకతకు పునాదిగా ఉండాలి. కుల ఆధిపత్యానికి కాదు. ఈ క్రింది పట్టిక లో,బహు జనులారా ,మీ రెక్కడున్నారో కనుక్కోండి.

1. ప్రముఖ సినిమా హీరోలు 1.చిరంజీవి (కావు)2.అక్కినేని నాగార్జున (కమ్మ) 3.వెంకటేష్ (కమ్మ)4. బాలకృష్ణ (కమ్మ) 5. ప్రభాస్ ( రాజులు)6. అల్లు అర్జున్ (కావు) 7.పవన్ కళ్యాణ్ (కావు) 8.విజయ్ దేవరకొండ (వెలమ) 9.రామ్ చరణ్ (కావు) 10.జూనియర్ ఎన్టీఆర్ (కమ్మ) 11.మోహన్ బాబు (కమ్మ) 12.మహేష్ బాబు (కమ్మ) 13.నితిన్ రెడ్డి– రెడ్డి14. రవి తేజ–రాజు

2. ప్రముఖ సినిమా నిర్మాతలు 1. గీత ఆర్ట్స్ అల్లు అరవింద్ (కావు) 2.సురేష్ ప్రొడక్షన్స్ డి సురేష్ బాబు (కమ్మ)3. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్ రాజు (రెడ్డి) 4.ఆర్కా మీడియా శోభా నాయుడు (కమ్మ)5.అన్నపూర్ణ స్టూడియోస్ అక్కినేని బ్రదర్స్ ( కమ్మ) 6.అంజన ప్రొడక్షన్స్ నాగేంద్రబాబు (కావు) 7.మైత్రీ మూవీస్–నవీన్,రవి శంకర్ కమ్మ8. ఏ కె–అనిల్ కమ్మ 9.14 రీల్స్–గోపి–కమ్మ

3.. ప్రముఖ సినిమా స్టూడియోలు1. రామోజీ ఫిలిం సిటీ (కమ్మ) 2.పద్మాలయ స్టూడియోస్(కమ్మ) 3.అన్నపూర్ణ స్టూడియోస్ (కమ్మ) 4.రామకృష్ణ స్టూడియోస్ (కమ్మ)5. ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్ (కమ్మ) 6.సారథి స్టూడియోస్7. ఆనంద్ సిని సర్వీసెస్ కమ్మ8. శబ్దాలయా రికార్డింగ్ స్టూడియో– ఎమ్మెస్ రెడ్డి 9. ప్రసాద్ ప్రాసెసింగ్ ల్యాబ్–కమ్మ 4.డిస్ట్రిబ్యూషన్ సంస్థలు1. శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్స్ –దిల్ రాజ్ రెడ్డి2. మైత్రి మూవీ మేకర్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ –నవీన్,రవిశంకర్–కమ్మ 3.ఏషియన్ డిస్ట్రిబ్యూటర్స్ డి సురేష్ బాబు మరియు సునీల్ (సింధి) 4.గీత ఆర్ట్స్–అల్లు అరవింద్ – కావు 5.యువి క్రియేషన్స్ – రాజు అండ్ రెడ్డి కాంబినేషన్6. శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్స్ దిల్ రాజ్ –(రెడ్డి) 7. మైత్రి మూవీ మేకర్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ డి సురేష్ బాబు మరియు సునీల్ 8. గీత ఆర్ట్స్– అల్లు అరవింద్ క్రియేషన్స్ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 800సినిమా థియేటర్స్ ఉంటాయి ఇందులో 1500 స్క్రీన్స్ ఉన్నాయి . మల్టీప్లెక్స్ లైన పివిఆర్ ,ఐనాక్స్, ఇవన్నీ కూడా అగ్రకులాలు చెందినవారే .ఈరోజు సినిమా థియేటర్స్ అన్ని కూడా డిస్ట్రిబ్యూషన్ సంస్థలు లీజుకు తీసుకొని నడిపిస్తున్నాయి .బలహీన వర్గాలకు సంబంధించిన వ్యక్తి సినిమా నిర్మిస్తే వారి సినిమా విడుదల కు సినిమా థియేటర్లు కూడా కరువైనటువంటి రోజులు .ఫిలింనగర్ లో భూమి ఆర్టిస్టుల కొరకు కేటాయిస్తే అందులో కూడా చాలా అవకతకులు జరిగి పెద్ద స్కామ్ గా మారినటువంటి తరుణము నిజానికి సినిమా పరిశ్రమ అభివృద్ధికి హైదరాబాదులో నామినల్ రేట్లపైన భూములు కేటాయించడం జరిగింది 1.ఉదాహరణకు అన్నపూర్ణ స్టూడియో కు బంజారాహిల్స్ లో ఎకరానికి 5000 /చొప్పున 23 ఎకరాలు కేటాయించడం జరిగింది. 2.అలాగే పద్మాలయ స్టూడియో కు ఎకరానికి రూపాయలు 8500 చొప్పున 10 ఎకరాలు కేటాయించడం జరిగింది. 3.రామానాయుడు స్టూడియోకు 8500 చొప్పున 5 ఎకరాలు కేటాయించడం జరిగింది. అలాగే శబ్దాలయ స్టూడియో కు రూ. 8500 చొప్పున కేటాయించడం జరిగింది. 4.ఆనంద్ సినీ సర్వీసెస్ కు కూడా ఎకరానికి 8500 లకు రెండు ఎకరాలు కేటాయించడం జరిగింది. 5.రాఘవేంద్రరావు గారికి ఎకరానికి 8500 చొప్పున



రెండు ఎకరాల లోని భూమి కేటాయించడం జరిగింది. ఈరోజు ఎకరానికి రూ .100 /కోట్ల ధర అక్కడ పలుకుతుంది. వీరు పొందింది కేవలం రూ .8500/కు ఎకరం.6. మురళీమోహన్ లో రామకృష్ణ సినీ స్టూడియోకు కూడా అదే రేట్ లో కేటాయించి నట్లు గా తెలుస్తుంది. కొంతమంది అమ్ముకొని సొమ్ము చేసుకున్నట్లు కూడా తెలుస్తుంది. ఉదాహరణకు మురళీమోహన్ లో రామ కృష్ణ సినీ స్టూడియో భూమి ని వ్యాపారానికి మార్చుకొని అందులో ఫ్లాట్లు, కమర్షియల్ కాంప్లెక్స్ లు కట్టి సొమ్ము చేసుకున్నారు. అలాగే వీరికి నివాస స్థలాలు కూడా 1500 గజాల చొప్పున నామినల్ రేట్లు కు కేటాయించడం జరిగింది .కానీ తెలంగాణ వచ్చిన తర్వాత బహుజన జై బోలో తెలంగాణ దర్శకుడైన శంకర్ గారికి ఐదు ఎకరాల భూమిని శంకరపల్లి మండలం మోకిలా వద్ద ఎకరానికి 5 లక్షల చొప్పున కేటాయించగా దాన్ని అడ్డుకోవడానికి అగ్రకులాలు చేయని ప్రయత్నం అంటూ లేదు .బీసీలకు ఇస్తే సహించలేనటువంటి అగ్రకులాల వైఖరికి ఇది నిదర్శనం కాదా?అగ్ర కులాలకు ఇస్తే ఎవరు ప్రశ్నిచలే?కానీ బహు జనుల కిస్తే కడుపు మంట

.రాయితీల పుణ్యమా అని సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాదు కు తరలి రావడం జరిగింది. సంతోషం కానీ ఇక్కడ ఉన్న బహుజనులకు ఈ సిని పరిశ్రమ లో వాటా ఏమిటి?వారికి వచ్చినటువంటి అవకాశాలు ఏమిటి? పుట్టుక తోడనే కళనే వారసత్వమగ పొందిన వీరు కేవలం సపోర్టింగ్ పాత్రలకే పరిమితం అయిపోయినారు ,సినీ పరిశ్రమ సహజ న్యాయ సూత్రాలు పాటించడం లేదు ప్రజల సొమ్మును దాదాపు ఉచితంగా పొందిన వీరికి బహుజనులకు సినిమా రంగము లో సముచిత ,సామాజిక న్యాయం కల్పించ వలసిన అవసరం లేదా ?.వీరి వైఖరి వల్ల బీసీల ,దళిత,ఆది వాసుల వాటా జీరోగా మారిపోయింది. ఇప్పటికైనా ఈ రంగాన్ని సంస్కరించాల్సిన అవసరం ఎంతైనా కలదు. బహుజనులు తమ న్యాయబద్ధమైన వాటా కొరకు పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది.

## బిసి జర్నలిస్టులు ఏకం కావాలి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:బిసి జర్నలిస్టులు ఏకం కావాలని బిసి జర్నలిస్టులు ఫోరం జె.ఎ.సి చైర్మన్ నీలకంఠం పిలుపునిచ్చారు. బిసి జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వం స్పందించి జర్నలిస్ట్ కోటా కింద ఎమ్మెల్సీ నీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిసి జర్నలిస్టుల భవిష్యత్ కార్యాచరణ కు బీసీ జర్నలిస్ట్ జే.ఏ.సి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర బిసి జర్నలిస్టు జే.ఏ.సి అధ్వర్యంలో బిసి జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం మరియు భవిష్యత్తు కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిసి జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతల నీలకంఠం, తెలంగాణ మున్నూరు కావు సంఘం జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, తెలంగాణ గౌడ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు, సప్తగిరి గౌడ్ సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్ సిఆర్, యాదవ జర్నలిస్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కృష్ణ, అమర్, పద్మశాలి జర్నలిస్టు సంఘం అధ్యక్షులు వీరు మాట్లాడుతూ బిసి జర్నలిస్టు లు ఏకం కావాలని పిలుపు నిచ్చారు. రాజకీయ నాయకులకు సలహాలు సూచనలు ఇచ్చే జర్నలిస్టులు మన బాగు గురించి నిర్ణయాలు తీసుకోవడం లేదు అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే బిసి ల అందరిని గెలిపించు కోవాలని పిలుపు నిచ్చారు. అలాగే మన కోసం చట్ట సభల్లో మన గొంతు వినిపించడానికి జర్నలిస్ట్ కోట కింద ఎమ్మెల్సీ ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి ఇంకా కొద్ది నెలల్లో రెండు సంవత్సరాలు కాలం ముగుస్తుంది కావున కాల పరిమితి అయిపోగానే బిసి జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ చైర్మన్ కేటాయించాలి అని డిమాండ్ చేశారు. బీసీ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలు ప్రైవేటు కళాశాలలో 50% రాయితీ కల్పించాలని,ఇలా అనేక రకమైన విషయాలపై జర్నలిస్టుల సమస్యలపై, ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం, అక్రిడేషన్ కార్డు, మరియు హెల్త్ కార్డు, ఇన్స్యూరెన్స్, ఉచిత వైద్య సౌకర్యం, చిన్నతరహా పత్రికలు మరియు యూట్యూబ్ ఛానల్ అతి త్వరలో ప్రభుత్వం గుర్తించి అక్రిడేషన్ కేటాయించాలని ఏబిసిడి వర్గీకరణ తీసివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు డాక్టర్ జానకిరామ్ సిఆర్, వెంకటేష్ దాడే, బోయిన్ శ్రీనివాస్, మల్లేష్, వెంకటోల శివకృష్ణ గౌడ్, సుగ్రీవుడు, బంటు, సైదులు, వేణు గోపాల్, కిరణ్, గడ్డం ప్రశాంత్ కుమార్, సత్యనారాయణ, తోపాటు అన్ని బిసి సంఘాల జె.ఎ.సి జర్నలిస్టు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




**ఏపీ కేంద్రంగా జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఉప రాష్ట్రపతి గా కొత్త వ్యక్తి ఎంపిక పైన కేంద్రంలోని ముఖ్య నేతలు కసరత్తు చేస్తున్నారు. జగదీప్ ధన్కర్ తన పదవికి రాజీనామా చేయటంతో కొత్త చర్చ మొదలైంది. కాగా, నూతన ఉపరాష్ట్రపతి ఎంపికలో ప్రధాని మోదీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. వెంటనే ఈ పదవి భర్తీ చేయాలనే నిర్ణయంతో భాగంగా మిత్రపక్షాల అభిప్రాయాలు సేకరిస్తున్నారు ఇందులో కేంద్ర మంత్రుల నుండి ఇతరుల వరకు అనేక పేర్లు ఉన్నాయి. ఉపరాష్ట్రపతి పదవికి ఎవరి పేర్లు చర్చలో ఉన్నాయో తెలుసుకుందాం? మరిన్ని వివరాలలోకి వెళితే...**

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన  డ్ ఆకస్మిక రాజీనామా తర్వాత దేశంలోని రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవికి పోటీ ప్రారంభమైంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన రాజీనామాను ఆమోదించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనకు అభినందనలు తెలిపారు. కానీ నిజమైన రాజకీయాలు ఇప్పుడే ప్రారంభమవుతాయి. నిబంధనల ప్రకారం ధన  డ్ రాజీనామా తర్వాత 60 రోజుల్లోపు ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక తప్పనిసరిగా జరగాలి. అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు కూడా రానున్నందున ఈ ఎన్నికను రాజ్యాంగ ప్రక్రియగా మాత్రమే కాకుండా బీహార్ ఎన్నికల వ్యూహం కోణం నుండి కూడా చూస్తున్నారు. గత దశాబ్దంలో బిజెపి ప్రభుత్వం రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కీలకమైన రాజ్యాంగ పదవులకు నియామకాలు చేసింది.అయితే ఇప్పుడు ఈ అవకాశం కూడా అందుకు మినహాయింపుగా అనిపించడం లేదు. జగదీప్ ధన  డ్ రాజీనామాతో కొత్త ఉపరాష్ట్రపతి ఎవరు? పార్టీలో సీనియర్లకు బీజేపీ ఛాన్స్ ఇస్తుందా? ఎవరూ ముందుకు రావడం లేదా? లేకుంటే మిత్రులకు కమలనాథులు అప్పగిస్తారా? మరి మోదీ-షా మనసులో ఎవరున్నారు? అన్నదానిపై హస్తినలో హాట్ హాట్గా చర్చ సాగుతోంది.

### బీజేపీ లో తీవ్రమైన పోటీ

కొత్త ఉప రాష్ట్రపతి ఎవరు అన్నదానిపై బీజేపీలో తీవ్రమైన పోటీ నెలకొంది. యాక్టివ్గా ఉన్న కొందరి నేతల పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే వారు మొగ్గు చూపలేదని తెలుస్తోంది. వారిలో ఒకరు రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్. రెండుసార్లు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. గడిచిన దశాబ్దంపాటు మోడీ ప్రభుత్వంలో తొలుత హోంమంత్రి, ప్రస్తుతం రక్షణ శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన ఉపరాష్ట్రపతి పదవిపై ఆయన ఆసక్తి చూపలేదని తెలుస్తోంది.

### కసరత్తు షురూ

కొత్త ఉపరాష్ట్రపతి ఎంపిక పైన కేంద్ర నాయకత్వం కసరత్తు ప్రారంభించింది. గతంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎంపిక వేళ మోదీ- షా ద్వయం వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రపతిగా మహిళ ఉండటంతో.. ఏ ప్రాంతానికి ఉప రాష్ట్రపతి పదవి ఇస్తారనే చర్చ మొదలైంది. అయితే త్వరలో బీహార్ ఎన్నికలు జరగనున్నాయి. అదే విధంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు లో వచ్చే ఏడాది జరిగే ఎన్నికలు బీజేపీకి కీలకంగా మారుతున్నాయి. దీంతో.. బీహార్ నుంచి ఉప రాష్ట్రపతిని ఎంపిక చేస్తారనే వాదన బలంగా వినిపిస్తోంది. ఇప్పటికే రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ గా ఉన్న జనతాదళ్ (యునైటెడ్) ఎంపీ హరివంశ్ నారాయణ్ సింగ్ రాష్ట్రపతిని కలిసారు.

### నితీశ్ - చంద్రబాబు ఛాయిస్

దాదాపుగా నితీశ్ ఛాయిస్ మేరకు ఉప రాష్ట్రపతి ఖరారు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక.. నితీశ్ పార్టీకి ఉప రాష్ట్రపతి హోదా దక్కితే.. ఎన్డీఏలో మరో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీకి మరో ప్రధాన పదవి ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం. లోక్ సభలో డిప్యూటీ స్పీకర్ పదవి టీడీపీకి ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణాదికి డిప్యూటీ స్పీకర్ ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. అయితే, టీడీపీ నుంచి గెలిచిన 16 మంది ఎంపీల్లో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. మిగిలిన వారిలో డిప్యూటీ స్పీకర్ పదవి స్వీకరించేందుకు సీఎం చంద్రబాబు ఎవరికి అవకాశం ఇస్తారనేది కీలకంగా మారుతోంది. గతంలో టీడీపీ నుంచి బాలయోగి స్పీకర్ గా పని చేసారు. ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ పదవి తిరిగి టీడీపీ నుంచి నిర్వహించే సమర్థత ఎవరికి ఉందీ.. సామాజిక - ప్రాంతీయ లెక్కల్లో ఎవరిని వరిస్తుందనేది పార్టీలో చర్చగా మారింది. దీంతో, చంద్రబాబు ఆలోచన ఏంటి.. ఏం జరగనుందనేది మరో రెండు రోజుల్లో పై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### నడ్డా

మరొకరు బీజేపీ అధ్యక్షుడు జెపీ నడ్డా. ఆయన పేరు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధ్యక్షుడిగా ఆయన పదవీకాలం త్వరలో ముగియనుంది. నడ్డా ప్రస్తుతం మోదీ ప్రభుత్వంలో రెండు శాఖలు నిర్వహిస్తున్నారు. పెద్దల సభలో సభా నాయకుడిగా ఉన్నారు. ఇలాంటి సమయంలో ఆయన్ని ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేయడం కష్టమేనని అంటున్నారు.

## మిత్రపక్షాల పాత్ర కీలకం

**లోక్సభ , రాజ్యసభలోని మొత్తం 782 మంది ప్రభావవంతమైన సభ్యులలో విజయం కోసం 394 ఓట్లు అవసరం. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏకు ప్రస్తుతం లోక్సభలో 293 మంది ఎంపీలు, రాజ్యసభలో 129 మంది ఎంపీల మద్దతు ఉంది. అంటే లెక్కల ప్రకారం NDA స్పష్టమైన మెజారిటీ ఉంది. కానీ ఇందులో మిత్రదేశాల పాత్ర నిర్ణయాత్మకంగా ఉంటుంది. JDU, TDP , శివసేన వంటి పార్టీల మద్దతును కొనసాగించడం అవసరం.**




### నితీష్కుమార్

వీరితోపాటు బీహార్ సీఎం నితీష్కుమార్ పేరు వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం బీహార్ శాసనసభకు రేపోమాపో ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. ఈ నేపథ్యంలో ఆయన పేరు బయటకు వచ్చింది. కొన్నాళ్లుగా సీఎంగా నితీశ్ కుమార్ కొనసాగుతున్నారు. వయస్సు కూడా పైబడడంతో ఆ కుర్చీని కొత్త తరానికి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ నేతలతోపాటు బీజేపీ పెద్దలు భావిస్తున్నారు.

త్వరలో జరగనున్న ఎన్నికల్లో జేడీయూతో కలిసి బీజేపీ బరిలోకి దిగుతోంది. ఇలాంటి సమయంలో నితీష్ సీఎం కుర్చీ వదలుకునేందుకు సిద్ధంగా లేరన్నది ఆ పార్టీ నేతల మాట. ఒకవేళ నితీష్ మొగ్గు చూపితే బీహార్ సీఎం కుర్చీ బీజేపీ డిమాండ్ చేయడం ఖాయమని అంటున్నారు. దీంతో ఆయన సిద్ధంగా లేరని అంటున్నారు.

### వికే సక్సేనా

వీరుకాకుండా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా రేసులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మూడేళ్లుగా ఢిల్లీ రాజకీయాల్లో తెర వెనుక కీలక పాత్ర పోషిస్తున్నారు ఆయన. గత సీఎం కేజ్రీవాల్తో విభేదించి నిత్యం వార్తల్లో నిలిచేవారు. మొన్నటి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి ఆయన కూడా ఓ కారణమని ఆ పార్టీ నేతలు బలంగా నమ్ముతున్నారు. ఈ క్రమంలో కమలనాథుల చూపు ఆయనపై పడి ఉంటుందని అంటున్నారు.

### మనోజ్ సిన్హా

మరొకరు జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా. ఆయన పదవీకాలం ఆగస్టు మొదటి వారంతో ముగియనుంది. బీజేపీలో సీనియర్ అయిన గతంలో ఆ పార్టీ జాతీయ కౌన్సిల్లో సభ్యుడిగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్గా ఆయన బాధ్యతలు చేపట్టారు. అయితే విమర్శలు, వివాదాలతో అనేకసార్లు మనోజ్ సైతం వార్తల్లో నిలిచారు.ు

### ఉప రాష్ట్రపతి కావడానికి అర్హత ఏమిటి?

ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి భారత పౌరుడు, కనీసం 35 సంవత్సరాలు నిండి ఉండాలి, రాజ్యసభకు ఎన్నికయ్యే అర్హత కలిగి ఉండాలి మరియు భారతదేశంలో ఎక్కడైనా నమోదిత ఓటరు అయి ఉండాలి. ఆ వ్యక్తి రాష్ట్రపతి, గవర్నర్ లేదా మంత్రి వంటి పదవులు తప్ప, కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వంలో ఏ లాభదాయక పదవిని కలిగి ఉండకూడదు.

బీజేపీ నేతల ఆలోచన మరోలా ఉందని అంటున్నారు కొందరు. ఉపరాష్ట్రపతి ఎవరు అనేది పూర్తిగా ప్రధాని మోదీపై ఆధారపడి ఉంటుందని అంటున్నారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ కీలక నేతల మనసులో ఏముందో ఎవరికి ఎరుక.

**బి.వి.రమణ, 94407 40015**



## ఉప రాష్ట్రపతిని ఎప్పటిలోగా ఎన్నుకోవాలి?

భారతదేశంలో రాష్ట్రపతి తరువాత అత్యున్నత రాజ్యాంగ పదవి ఉప రాష్ట్రపతే. రాజ్యాంగంలోని 63 నుంచి 71వ అధికరణాలతో పాటు ఉపరాష్ట్రపతి (ఎన్నికల) నియమాలు- 1974 ప్రకారం ఈ పదవికి ఎన్నుకుంటారు. జగ్దీప్ ధన  డ్ రాజీనామాతో ఉప రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడినందున ఎలక్షన్ కమిషన్ ఇప్పుడు కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. ఉప రాష్ట్రపతి పదవి ఖాళీ అయితే వీలైనంత త్వరగా భర్తీ చేయాలని రాజ్యాంగంలో పేర్కొన్నారు. కాబట్టి ఈ పదవికి ఎన్నిక నిర్వహించేందుకు వీలైనంత త్వరగా ఏర్పాట్లు చేయాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 68లోని సెక్షన్ 2 ప్రకారం... ఉప రాష్ట్రపతి మరణం, రాజీనామా, తొలగింపు వంటివి కానీ లేదా మరేదైనా కారణం వల్ల కానీ ఖాళీ ఏర్పడితే భర్తీ చేయడానికి వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించేలా నిబంధన ఉంది.

## మధ్యంతరంగా రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతులు



**తొలి రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి వీవీ గిరి** : భారత స్వాతంత్ర్య అనంతరం మధ్యంతరంగా ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన మొట్ట మొదటి వ్యక్తిగా వీవీ గిరి గుర్తింపు పొం దారు. ఆయన 1969 జూలై 2న రాజీనామా చేశా రు. అప్పటికి రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ మరణించగా, వీవీ గిరి తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టారు.



**రెండవ వ్యక్తి భైరాన్సింగ్ షెకావత్ -:** దీంతోపాటు, 2007 జూలై 21న భైరాన్సింగ్ షెకావత్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అప్పటి రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిభా పాటిల్ చేతిలో ఓడిన అనంతరం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ రాజీనామాతో 21 రోజులపాటు ఉపరాష్ట్రపతి పదవి ఖాళీగా ఉండగా, తర్వాత మహ్మద్ హమీద్ అన్సారీ ఎన్నికయ్యారు.



**మూడో వ్యక్తి జగదీప్ ధన్ ఖడ్** : భారత రాజకీయంలో అత్యంత ప్రాధాన్యమైన పదవులలో ఒకటైన ఉపరాష్ట్రపతి హోదా నుంచి జగదీప్ ధన్ ఖడ్ మధ్యంతరంగా వైదొలగడం ఓ అరుదైన చారిత్రాత్మక పరిణామంగా మారింది. ఆయన పదవీకాలం ముగియకముందే రాజీనామా చేసిన మూడవ వ్యక్తిగా భారత రాజకీయ చరిత్రలో నిలిచారు. గతంలో వీవీ గిరి, భైరాన్సింగ్ షెకావత్ అనే ఇద్దరు ఉపరాష్ట్రపతులు మాత్రమే ఇలాంటిదే నిర్ణయం తీసుకున్నారు.

### రాష్ట్రపతులుగా పదోన్నతి పొందిన ఉపరాష్ట్రపతులు

వీవీ గిరి, షెకావత్లతో పాటు ఆర్. వెంకటరామన్, శంకర్ దయాల్ శర్మ, కె.ఆర్. నారాయణన్ వంటి ఇతర ఉపరాష్ట్రపతులు కూడా పదవులు వీడి రాష్ట్రపతులుగా బాధ్యతలు స్వీకరించారు. అయితే, వీరు తమ పదవీకాలం మధ్యలో రాజీనామా చేయకుండా, పూర్తి కాలం తర్వాతే పదోన్నతి పొందారు.

# ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్.. శార్దూల్ ఎంపికపై తీవ్రమైన వ్యతిరేకత




భారత్, ఇంగ్లండ్ మధ్య మాంచెస్టర్ వేదికగా ఇవాల్టి నుంచి (జులై 23) నాలుగో టెస్ట్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్ కోసం ఇంగ్లండ్ తమ తుది జట్టును రెండు రోజుల ముందే ప్రకటించగా.. భారత్ గతంలో మాదిరే ఆఖరి నిమిషంలో ప్లేయింగ్ ఎలెవెన్‌ను అనౌన్స్ చేసింది. ఈ మ్యాచ్ కోసం ఇంగ్లండ్ తప్పనిసరి పరిస్థితిలో ఓ మార్పు చేయగా.. భారత్ ఏకంగా మూడు మార్పులతో బరిలోకి దిగింది. మూడో టెస్ట్ సందర్భంగా గాయపడిన షోయబ్ బషీర్ స్థానంలో ఇంగ్లండ్ లియామ్ డాసన్‌ను బరిలోకి దించగా.. భారత్ కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, ఆకాశ్‌దీప్ స్థానాల్లో సాయి సుదర్శన్, శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కంబోజ్ తుది జట్టులోకి తీసుకుంది. భారత్ చేసిన ఈ మూడు మార్పుల్లో రెండు సహేతుకమైనవే కాగా.. ఓ మార్పును మాత్రం టీమిండియా అభిమానులు స్వాగతించలేకపోతున్నారు. ఫామ్‌లో లేని కరుణ్ నాయర్‌కు బదులుగా సాయి సుదర్శన్.. గాయపడిన ఆకాశ్‌దీప్‌కు బదులుగా అన్షుల్ కంబోజ్ ఎంపికను సమర్ధిస్తున్న ఫ్యాన్స్.. నితీశ్ కుమార్ రెడ్డికి ప్రత్యామ్నాయంగా శార్దూల్ ఠాకూర్ ఎంపికను మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో అసలు శార్దూల్ అవసరమేముందని ప్రశ్నిస్తున్నారు. అవసరమనుకుంటే బౌలర్‌ను.. లేదనుకుంటే బ్యాటర్‌ను తీసుకోవాలి కాని.. అటు బౌలింగ్‌కు, ఇటు బ్యాటింగ్‌కు పూర్తిగా న్యాయం చేయలేని శార్దూల్ ఎంపిక దండగ అని మండిపడుతున్నారు. ఏ ఆప్షన్ లేక శార్దూల్ ఠాకూర్‌ను ఎంపిక చేయడం పరిపాటిగా మారిందని దుయ్యబడుతున్నారు. ఆల్‌రౌండర్ అన్న ట్యాగ్ ఉంది కాబట్టి ప్రతిసారి శార్దూల్ ఠాకూర్‌ను ఎంపిక చేయడం? సరికాదని అంటున్నారు. వాస్తవానికి శార్దూల్ విషయంలో అభిమానుల ఆగ్రహానికి కారణాలు లేకపోలేదు. ఈ సిరీస్‌లోనే కాకుండా గతంలో చాలా సార్లు అతన్ని ఆల్‌రౌండర్ కోటాలో జట్టులోకి తీసుకొని ఏ విభాగంలోనూ పూర్తిగా వినియోగించుకోలేదు. శార్దూల్‌ను తుది జట్టులోకి ఎంపిక చేసి ప్రతిసారి ఓ స్థానాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తారు. ఇదే అభిమానులకు చిరాకు తెప్పిస్తుంది. ఎవరిని ఎంపిక చేయాలో తెలియక ఎవరో ఒకరు అన్న ధోరణిలో శార్దూల్‌ను ఎంపిక చేయడాన్ని ఫ్యాన్స్ తీవ్రమైన తప్పిదంగా పరిగణిస్తున్నారు. మరి ఈ మ్యాచ్‌లో శార్దూల్ ఏం చేస్తాడో చూడాలి మరి. మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ 18 ఓవర్ల తర్వాత వికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ 32, యశస్వి జైస్వాల్ 18 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. తుది జట్లు..ఇంగ్లండ్ జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జామీ స్మిత్ (వికెట్-కీపర్), లియామ్ డాసన్, క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్సే, జోఫ్రా ఆర్చర్. భారత్ యశస్వి జైస్వాల్, రాహుల్, సాయి సుదర్శన్, శుభమన్ గిల్, రిషబ్ పంత్ర,వీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కంబోజ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

# నిలకడగా ఆడుతున్న భారత ఓపెనర్లు

భారత్, ఇంగ్లండ్ మధ్య మాంచెస్టర్ వేదికగా ఇవాళ (జులై 23) నాలుగో టెస్ట్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో భారత్ టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగి నిలకడగా ఆడుతుంది. లంచ్ విరామం సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 78 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ 40, యశస్వి జైస్వాల్ 36 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. తొలి సెషన్ అంతా కష్టపడినా ఇంగ్లండ్ బౌలర్లకు ఒక్క వికెట్ కూడా దక్కలేదు. లంచ్ సమయానికి బెన్ స్టోక్స్ వారి స్పిన్ అస్త్రం లియామ్ డాసన్‌ను బరిలోకి దించలేదు. పేసర్లు క్రిస్ వోక్స్, జోఫ్రా ఆర్చర్ తలో 8 ఓవర్లు బౌలింగ్ చేశారు. స్టోక్స్, బ్రైడన్ కార్స్ తలో 5 ఓవర్లు వేశారు. బౌలర్లను ఎంత మార్చినా స్టోక్స్‌కు ఎలాంటి ఫలితం రాలేదు. రాహుల్, జైస్వాల్ ఎంతో పట్టుదలతో బ్యాటింగ్ చేస్తున్నారు. నిదానంగా ఆడుతున్నా, చెత్త బంతులను బౌండరీలకు తరలిస్తూ ఇన్నింగ్స్‌ను నిర్మిస్తున్నారు. కాగా, ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ ప్రస్తుతం 1-2 తేడాతో వెనుకపడి ఉన్న విషయం తెలిసిందే. మొదటి, మూడు టెస్ట్‌ల్లో ఇంగ్లండ్ విజయం సాధించగా.. భారత్ రెండో మ్యాచ్‌లో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే భారత్ సిరీస్‌లో నిలబడుతుంది. కాబట్టి ఈ మ్యాచ్ భారత్‌కు డు ఆర్ డైగా మారింది. తుది జట్లు..ఇంగ్లండ్: జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జామీ స్మిత్ (వికెట్-కీపర్), లియామ్ డాసన్, ?క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్సే, జోఫ్రా ఆర్చర్. భారత్: యశస్వి జైస్వాల్, రాహుల్, సాయి సుదర్శన్, శుభమన్ గిల్, రిషబ్ పంత్ ,రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కంబోజ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.




# నా దృష్టంతా ఈ సిరీస్ పైనే



ఇంటర్నెట్ డెస్క్: వరల్డ్ ఛాంపియన్‌షిప్ లెజెండ్స్ టోర్నీలో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేది లేదని భారత ఛాంపియన్స్ నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీంతో నిర్వాహకులు భారత్ - పాక్ మ్యాచ్‌ను రద్దు చేస్తూ నిర్ణయం కూడా తీసుకుంది. ఇరు జట్లకూ చెరో పాయింట్ కేటాయించింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌తో క్రికెట్ ఆడేది లేదని మాజీలు స్పష్టంచేశారు. ఈ క్రమంలో డబ్ల్యూసీఎల్‌లో దాయాదుల పోరు రద్దు కావడంపై భారత పేసర్ మహ్మద్ సిరాజ్‌కు ప్రశ్న ఎదురైంది. ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టు నేపథ్యంలో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సిరాజ్ మాట్లాడాడు. అయితే, దీనికి ఏం చెప్పాలో కూడా తెలియడం లేదని సిరాజ్ వ్యాఖ్యానించాడు. "అసలు అక్కడ ఏం జరిగిందో తెలియదు. ఏం మాట్లాడాలో కూడా తెలియదు" అని వ్యాఖ్యానించాడు. ఫిట్‌నెస్, వర్క్‌లోడ్‌పై.. ఇప్పటివరకు మూడు టెస్టుల్లో సిరాజ్ 109 ఓవర్లు వేశాడు. బుమ్రా రెండు మ్యాచుల్లో 87 ఓవర్ల బౌలింగ్ చేశాడు. ఆకాశ్‌దీప్ 72, ప్రసిద్ధ్ 62 ఓవర్లు విసిరారు. బుమ్రాకి పనిభారం అంటూ విశ్రాంతి ఇస్తున్నారు. కానీ, సిరాజ్ విషయంలోనూ ఇది పాటించాలనే డిమాండ్లూ వస్తున్నాయి. ఇప్పుడు ఆకాశ్‌దీప్ గాయపడటం భారత శిబిరంలో ఆందోళన రేకెత్తించే అంశం. "నేను ఇప్పటికీ ఫిట్‌గానే ఉన్నా. చాలా ఆరోగ్యంగా ఉన్నా. ప్రస్తుత మోడ్రన్ క్రికెట్‌లో వర్క్‌లోడ్ భాగమే. ఎన్ని ఓవర్లు వేస్తున్నామనేది డేటానే చెబుతుంది. నేను ఎన్ని ఓవర్ల బౌలింగ్ చేశాననేది తెలుస్తుంది. కానీ, దాని గురించి నేనేమీ ఆందోళన చెందడం లేదు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని భారత విజయంలో కీలకపాత్ర పోషించాలనే దానిపైనే దృష్టిపెడతా" అని సిరాజ్ వెల్లడించాడు.

# ట్రంప్ ఆదేశాలు.. 'ఒలింపిక్స్'లో ఇమానె ఖెలిఫ్ ఉదంతాలు ఉండవ్!

ఇంటర్నెట్ డెస్క్: పారిస్ ఒలింపిక్స్ సమయంలో అల్జీరియా బాక్సర్ ఇమానె ఖెలిఫ్ ఉదంతం సంచలనం రేపింది. మహిళలకు సంబంధించిన బాక్సింగ్ పోటీల్లో 'ఆమె'ను ఎలా అనుమతిస్తారని పెద్దఎత్తున చర్చ జరిగింది. అయితే, లాస్ ఏంజెలెస్‌లో మాత్రం అలాంటి ఘటనలు ఉండకపోవచ్చు. ఒలింపిక్స్ 2028 పోటీలు లాస్ ఏంజెలెస్ వేదికగానే జరగనున్నాయి. ట్రాన్స్‌జెండర్ల విషయంలో అమెరికా ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. తమ సైన్యంలో ట్రాన్స్‌జెండర్ లక్షణాలను కలిగినవారిని పక్కన పెట్టాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. అదే సమయంలో క్రీడల్లోనూ ట్రాన్స్‌జెండర్లను మహిళలతో పోటీపడకుండా ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఈ ఆర్డర్‌ను ఖరారు చేస్తూ యూఎస్ ఒలింపిక్ కమిటీ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. అన్ని దేశాల క్రీడా గవర్నింగ్ బాడీలకు ఈ సమాచారం అందించింది. దీన్ని ఎవరైనా అతిక్రమించేందుకు ప్రయత్నిస్తే 'నిధులను' రద్దు చేస్తామని హెచ్చరించింది. "ఫెడరల్ వ్యవస్థలో సంస్థగా ఉన్న మాకు దానికి అనుగుణంగా ఉండాల్సిన బాధ్యత ఉంది. మా సవరించిన విధానం ప్రకారం.. మహిళలకు న్యాయమైన, సురక్షితమైన పోటీ వాతావరణాన్ని కల్పించడం మా ప్రాముఖ్యతను బలంగా చెబుతోంది. ఇతర దేశాల క్రీడాపాలక సంస్థలు వాటిని అమలుచేసేలా పాలసీలను అప్‌డేట్ చేసుకోవాలి" అని యూఎస్ ఒలింపిక్ కమిటీ సీఈవో సారా హిర్ష్‌లాండ్, అధ్యక్షురాలు జెనె సైక్స్ ఓ లేఖలో వెల్లడించారు. సొంత రూల్స్ పెట్టుకొనేందుకు ఐవోసీకి అవకాశం కొత్త ప్రెసిడెంట్ కిర్‌స్టీ కోవెంట్రీ నేతృత్వంలో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కి మహిళ అర్హత కీలక అంశం. అయితే, ఒలింపిక్స్‌లో వ్యక్తిగత క్రీడా సమాఖ్యలకు సొంత నియమాలను ఏర్పాటుచేసుకోవడానికి ఐవోసీ అనుమతినిచ్చింది. ఇప్పటికే కొన్ని సంఘాలు దీనిపై చర్యలు తీసుకోవడం ప్రారంభించాయి. అమెరికాలోని ఎన్‌సీఏఏ ట్రాన్స్‌జెండర్ అథ్లెట్లకు సంబంధించి నిబంధనలను మార్చింది. బాలికలు, మహిళా క్రీడా పోటీల నుంచి ట్రాన్స్‌జెండర్ అథ్లెట్లను నిషేధిస్తూ డొనాల్డ్ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులను జారీ చేసిన సంగతి తెలిసిందే. వాటిని అమలుచేస్తూ ఎన్‌సీఏఏ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.



# చైనా ఓపెన్ వరల్డ్ టూర్ హెచ్ ఎస్ ప్రణోయ్ శుభారంభం




చాంగ్జౌ: ఈ ఏడాది ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్న భారత స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్... ప్రతిష్టాత్మక చైనా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీలో స్ఫూర్తిదాయక ప్రదర్శనతో శుభారంభం చేశాడు. ఓటమి అంచుల్లో ఉన్నప్పటికీ... సంయమనం కోల్పోకుండా ఆడిన ఈ కేరళ ప్లేయర్ ఏకంగా ఐదు మ్యాచ్ పాయింట్లను కాపాడుకొని గట్టెక్కడం విశేషం. ప్రపంచ 18వ ర్యాంకర్ కోకి వతనాబె (జపాన్)తో మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 35వ ర్యాంకర్ ప్రణయ్ 8%-21, 21-16, 23-21తో గెలుపొంది ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. 57 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ప్రణయ్ తొలి గేమ్‌లో తేలిపోయాడు. కేవలం ఎనిమిది పాయింట్లు మాత్రమే సాధించాడు. ఒకసారి వరుసగా ఐదు పాయింట్లు, ఇంకోసారి వరుసగా మూడు పాయింట్లు, మరోసారి వరుసగా నాలుగు పాయింట్లు కోల్పోయిన ప్రణయ్ తొలి గేమ్‌లో ప్రత్యర్థి స్కోరు సమీపానికి కూడా రాలేకపోయాడు. రెండో గేమ్ నుంచి ప్రణయ్ పుంజుకున్నాడు. ఆరంభంలో 2-5తో వెనుకబడ్డ ప్రణయ్ ఆ తర్వాత 5-5తో, 7-7తో, 9-%9తో స్కోరును సమం చేశాడు. స్కోరు 9-9 వద్ద ఉన్నపుడు ప్రణయ్ ఒక్కసారిగా చెలరేగి వరుసగా నాలుగు పాయింట్లు నెగ్గాడు. 13-9తో ఆధిక్యంలోకి వెళ్లాడు. ఆ తర్వాత తన జోరును కొనసాగిస్తూ 15-10తో ముందంజ వేసిన ప్రణయ్ ఈ ఆధిక్యాన్ని కాపాడుకుంటూ రెండో గేమ్‌ను సొంతం చేసుకొని మ్యాచ్‌లో నిలిచాడు. నిర్ణాయక మూడో గేమ్‌లో వతనాబె విజృంభించడంతో మొదట్లో ప్రణయ్‌కు ఏమి చేయాలో తోచలేదు. వరుస పాయింట్లు కోల్పోయిన భారత ప్లేయర్ చూస్తుండగానే 1-10తో వెనుకబడిపోయాడు. గతంలో థామస్ కప్ టైటిల్ భారత్‌కు తొలిసారి దక్కడంలో కీలకపాత్ర పోషించిన ప్రణయ్ ఈ దశలో పోరాడితే పోయేదేమీ లేదన్నట్లు ఆడాడు. తొమ్మిది పాయింట్ల వ్యత్యాసాన్ని 10-14తో నాలుగు పాయింట్లకు తగ్గించాడు. స్వల్ప ఆధిక్యాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగిన వతనాబె 20-15తో విజయం అంచుల్లోకి వచ్చాడు. ఒక్క పాయింట్ గెలిస్తే కెరీర్‌లో ప్రణయ్‌పై వరుసగా రెండోసారి గెలుపు అందుకునేందుకు చేరువైన వతనాబె ఈ దశలో తడబడ్డాడు. మ్యాచ్ కాపాడుకోవాలంటే ఐదు పాయింట్లు సాధించాల్సిన స్థితిలో ప్రణయ్ తుది ఫలితంపై దృష్టి పెట్టకుండా... ఒక్కో పాయింట్ నెగ్గేలా ఆడాడు. ప్రణయ్ వ్యూహం ఫలితాన్నిచ్చించంది. భారత ప్లేయర్ వరుసగా ఆరు పాయింట్లు నెగ్గి 15-20 నుంచి 21-20తో ఆధిక్యంలో వచ్చేసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. వరుసగా ఆరు పాయింట్లు కోల్పోయాక వతనాబె ఒక పాయింట్ గెలిచి స్కోరును 21-21తో సమం చేశాడు. ఈ దశలో 33 ఏళ్ల ప్రణయ్ చెలరేగి వరుసగా రెండు పాయింట్లు గెలిచి గేమ్‌తోపాటు చిరస్మరణీయ విజయాన్ని అందుకున్నాడు. ఈ ఏడాది 11 టోర్నీలు ఆడిన ప్రణయ్ ఒక్క దాంట్లోనూ క్వార్టర్ ఫైనల్ చేరుకోలేకపోయాడు. చైనా ఓపెన్‌లో క్వార్టర్ ఫైనల్లో చోటు కోసం ప్రపంచ ఆరో ర్యాంకర్, చైనీస్ తైపీ ప్లేయర్ చౌ టియెన్ చెన్‌తో ప్రణయ్ తలపడతాడు. ముఖాముఖి రికార్డులో ప్రణయ్ 6-7తో వెనుకంజలో ఉన్నాడు. చివరిసారి వీరిద్దరు గత ఏడాది ఇండియా ఓపెన్‌లో తలపడగా... ప్రణయ్ వరుస గేముల్లో గెలిచాడు.రెండు మ్యాచ్ పాయింట్లు వదులుకొని...పురుషుల సింగిల్స్ మరో మ్యాచ్‌లో భారత నంబర్‌వన్, ప్రపంచ 19వ ర్యాంకర్ లక్ష్య సేన్‌కు తొలి రౌండ్‌లోనే ఓటమి ఎదురైంది. ప్రపంచ ఐదో ర్యాంకర్ లీ షి ఫెంగ్ (చైనా)తో జరిగిన మ్యాచ్‌లో లక్ష్య సేన్ 21-14, 22-24, 11-21తో ఓడిపోయాడు. 67 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో లక్ష్య సేన్ తొలి గేమ్ గెల్చుకొని, రెండో గేమ్‌లో 21-20తో, 22-21తో రెండుసార్లు విజయానికి చేరువయ్యాడు. కానీ ఈ అవకాశాలను వదులుకున్న లక్ష్య సేన్ చివరకు 22-24తో రెండో గేమ్‌ను కోల్పోయాడు. నిర్ణాయక మూడో గేమ్‌లో లీ షి ఫెంగ్ జోరు పెంచగా... గెలుపు అవకాశాలను వృథా చేసుకున్న లక్ష్య సేన్ డీలా పడి చివరకు 11 పాయింట్లే గెలిచి మ్యాచ్‌ను సమర్పించుకున్నాడు. పోరాడి ఓడిన రుత్విక-రోహన్ జోడీ మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీలకు నిరాశ ఎదురైంది. తెలంగాణ అమ్మాయి గద్దె రుత్విక శివాని-రోహన్ కపూర్ (భారత్), అశిత్ సూర్య-అమృత జోడీలు తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాయి. రుత్విక-రోహన్ ద్వయం 64 నిమిషాలు పోరాడి 27-25, 16-21, 14-21తో వోంగ్ టియెన్ సి-లిమ్ చియె సియెన్ (మలేసియా) చేతిలో... అశిత్-అమృత 12-21, 17-21తో రెహాన్-గ్లోరియా (ఇండోనేసియా) చేతిలో ఓడిపోయారు. ప్రస్తుతం నా కెరీర్‌లో ప్రతీ విజయం ముఖ్యం. గాయం నుంచి కోలుకుని మళ్లీ టోర్నీలు ఆడుతున్నందుకు ఆనందంగా ఉంది. స్వల్ప విరామాలు తీసుకుంటున్నాను. బ్యాడ్మింటన్‌లో పోటీతత్వం విపరీతంగా పెరిగిపోయింది. ప్రతీ రౌండ్‌లో గెలిచి ముందుకెళ్లడం రోజురోజుకీ క్లిష్టంగా మారిపోతోంది. పురుషుల సింగిల్స్‌లో ఆటగాళ్ల సగటు వయసు 22-23గా ఉంది. తెరపైకి ఒక్కసారిగా కొత్త వాళ్లు దూసుకొస్తున్నారు. వారు ఎలా ఆడతారో ముందస్తుగా తెలియడంలేదు. సీనియర్‌గా ఉంటూ యువ ప్రతిభావంతులతో పోరాడాలంటే కాస్త కష్టమే. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో అనుపమ (భారత్) 23-21, 11-21, 10-21తో లిన్ సియాంగ్ టి (చైనీస్ తైపీ) చేతిలో పరాజయం పాలైంది. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో సెల్వం కవిప్రియ-సిమ్రన్ (భారత్) 16-21, 14-21తో లౌరెన్ లామ్-అలీసన్ లీ (అమెరికా) చేతిలో... అమృత-సోనాలీ 12-21, 5-21తో సియె పె షాన్-హుంగ్ ఎన్ జు (చైనీస్ తైపీ) చేతిలో ఓటమి చవిచూశారు.

ప్రస్తుతం నా కెరీర్‌లో ప్రతీ విజయం ముఖ్యం. గాయం నుంచి కోలుకుని మళ్లీ టోర్నీలు ఆడుతున్నందుకు ఆనందంగా ఉంది. స్వల్ప విరామాలు తీసుకుంటున్నాను. బ్యాడ్మింటన్‌లో పోటీతత్వం విపరీతంగా పెరిగిపోయింది. ప్రతీ రౌండ్‌లో గెలిచి ముందుకెళ్లడం రోజురోజుకీ క్లిష్టంగా మారిపోతోంది. పురుషుల సింగిల్స్‌లో ఆటగాళ్ల సగటు వయసు 22-23గా ఉంది. తెరపైకి ఒక్కసారిగా కొత్త వాళ్లు దూసుకొస్తున్నారు. వారు ఎలా ఆడతారో ముందస్తుగా తెలియడంలేదు.

# జాతీయ క్రీడా నియమావళి పరిధిలోకి బీసీసీఐ!




న్యూఢిల్లీ: త్వరలోనే భారత ప్రభుత్వం కొత్త క్రీడా బిల్లును ప్రవేశ పెట్టనుంది. ఇది వరకే జాతీయ క్రీడా నియమావళి (స్పోర్ట్స్ కోడ్) ఉంది. దీనికి కొన్ని సవరణలు, మార్పు-చేర్పులతో తాజాగా స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లును ఈ వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. అయితే ఇన్నేళ్లుగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) స్వతంత్ర క్రీడా సమాఖ్యగా చక్రం తిప్పింది. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం క్రికెట్ బోర్డు కూడా స్పోర్ట్స్ గవర్నెన్స్ గొడుగు కిందకే రానుంది. ఇదే విషయమై కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ స్పష్టీకరించింది. 'దేశంలో ఉన్న అన్ని జాతీయ క్రీడా సమాఖ్య (ఎన్ఎస్ఎఫ్)ల మాదిరే బీసీసీఐ కూడా కొత్త గవర్నెన్స్ బిల్లు పరిధిలోకి వస్తుంది. ప్రభుత్వం నుంచి నిధులు, గ్రాంట్లు పొందిన, పొందకపోయినా పార్లమెంటులో చట్టం అయ్యాక క్రికెట్ బోర్డు కూడా స్పోర్ట్స్ కోడ్ కిందకే వస్తుంది' అని క్రీడాశాఖకు చెందిన ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. క్రీడా సమఖ్యల లాగే క్రికెట్ బోర్డుకు ఉన్న స్వయంప్రతిపత్తికి ఎలాంటి విఘాతం కలుగదని, అయితే వివాదాలు, ఇతరాత్ర సమస్యలు ఎదురైతే మాత్రం జాతీయ క్రీడా నియమావళి ప్రకారం నడుచుకోవాల్సి ఉంటుందని ఆ అధికారి వెల్లడించారు. లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్-2028లో క్రికెట్ క్రీడాంశం ఉండటంతోనే బోర్డు ఒలింపిక్ సంఘం పరిధిలోకి వచ్చినట్లయ్యింది. జాతీయ క్రీడాసమాఖ్యల్లో నిర్లిప్తతను దూరం చేసి జవాబుదారితనాన్ని మరింత పెంచేందుకు, సకాలంలో ఎన్నికల ప్రక్రియ ముగించేందుకు, పారదర్శక పరిపాలన, అర్హులైన క్రీడాకారుల సంక్షేమం, ప్రమాణాల్ని మెరుగుపరిచేందుకు కేంద్రం స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లును తీసుకొస్తుంది. ముఖ్యంగా అంతర్జాతీయ ఒలింపిక్ చార్టర్ ప్రకారం నడుచుకోవాల్సిన ఆవశ్యకతను ఈ బిల్లు తెలియజేస్తుంది. సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకునేందుకు సిద్ధమైంది. ఇది వరకటి స్పోర్ట్స్ కోడ్ ప్రకారం 70 ఏళ్ల వయసుకు చేరిన కోచ్‌లు సభ్యులుగా ఉంటారు. వీరు తప్పనిసరిగా ద్రోణాచార్య, ఖేల్‌రత్న, అర్జున అవార్డీలై ఉండాలి. ఈ కమిటీలో చోటుంటుంది. ముఖ్యంగా తరచూ వివాదాస్పదమవుతున్న అంశాలపై మరింత జవాబుదారీతనంగా ఈ కమిటీ వ్యవహరిస్తుంది. ఎంపికల ప్రక్రియ, ఆటగాళ్ల నిషేధం ఇతరాత్ర సమస్యల్ని ఈ కమిటీ పారదర్శక విధానంతో పరిష్కరిస్తుంది.

# ‘కరుప్పు’ మాస్-ఆప్పీలింగ్ టీజర్



సూర్య తన మాగ్నమోపస్ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ చసూర్య45 కోసం దర్శకుడు ఆర్జే బాలాజీతో చేతులు కలిపారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించడం ద్వారా పేరును తెచ్చుకున్న నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. తమిళం, తెలుగు, హిందీ పరిశ్రమలలో పాపులర్ కంటెంట్‌ను అందించిన డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని స్కేల్, కంటెంట్ రెండింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రతిష్టాత్మకగా తెరకెక్కిస్తోంది. సూర్య ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న ‘కరుప్పు’ ఫస్ట్ లుక్ టీజర్ సూర్య బర్త్‌డే సందర్భంగా రిలీజ్ అవ్వడంతో ఫ్యాన్స్‌కి ఇది డబుల్ ట్రీట్ అయింది. టీజర్ ఓ మాస్ పండుగలా ఉంటుంది. సూర్య పవర్‌ఫుల్ అవతార్‌లో అదిరిపోయే లుక్‌తో కనిపించారు. ఆ ఇంటెన్సిటీ, ఆ స్క్రీన్ ప్రెజెన్స్ అంచనాలుకు మించి వుంది. 1 నిమిషం38 సెకన్ల టీజర్‌లో మాస్ మోమెంట్స్, ఫైర్ విజువల్స్, పవర్ ఫుల్ బీజీఎం అన్నీ అద్భుతంగా వున్నాయి. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా, ఆయనకు మాస్ జానర్‌లో చేసిన తొలి ప్రాజెక్ట్. సోషల్ కథలతో గుర్తింపు తెచ్చుకున్న బాలాజీ ఇప్పుడు సూర్యతో కలిసి ఒక స్ట్రాంగ్, కమర్షియల్ సినిమాని తీసుకొచ్చారని టీజర్ చూస్తే అర్థమౌతోంది. జీకే విష్ణు సినిమాటోగ్రఫీ చాలా గ్రాండ్‌గా ఉంది. ప్రతి సీన్ లో గ్రాండ్ నెస్ కనిపిస్తోంది. సాయి అభ్యంకర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు జోష్ తీసుకొచ్చింది. సాయి ప్రస్తుతం యంగ్ మ్యూజిక్ సెన్సేషన్‌గా ఎదుగుతున్నాడు, ఈ మూవీ అతని కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ కానుంది. అరుణ్ వెంజరాముడు ప్రొడక్షన్ డిజైన్ విజువల్స్‌కి మంచి డెప్త్ వచ్చేసింది. ఎడిటింగ్ లో కలైవాణన్ కట్‌లూ పర్ఫెక్ట్, పేస్ తగ్గకుండా స్టైల్ చూపించారు. యాక్షన్ కొరియోగ్రఫీ అదిరిపోయింది. అన్బరివ్, విక్రమ్ మోర్ కలిసి పర్ఫెక్ట్ మాస్ సీక్వెన్స్‌లు అందించారు. త్రిష లుక్‌ని మాత్రం ఇంకా రివీల్ చేయలేదు, థియేట్రికల్ ట్రైలర్ కోసం హెూల్డ్ చేసారు. ఇతర క్యాస్టింగ్ కూడా చాలా బలంగా ఉంది. ఇంద్రన్స్, స్వసిక, అనఘ మాయ రవి, శివధా, నట్టి, సుప్రీత్ రెడ్డి ఇలా ఒక్కొక్కరు బలమైన పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాని ఫెస్టివల్ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. ఈ టీజర్ చూసాక కరుప్పు మాస్‌కి ఓ గిఫ్ట్‌లా రాబోతుందని అర్థమౌతోంది. పండగ సెలబ్రేషన్ ఇప్పుడే మొదలైంది.

# ధర్మం కోసం నిలబడే విల్లు... హరిహర వీరమల్లు

- హిందువుగా బతకాలంటే పన్ను కట్టాలనే వారిపై యుద్ధమే హరిహర వీరమల్లు కథ
- కోహినూర్ వజ్రం మొగల్స్ వద్దకు ఎలా చేరిందో చెప్పే సున్నితాంశం
-మేకప్ అసిస్టెంట్ గా ప్రయాణం మొదలుపెట్టిన శ్రీ ఎ.ఎం. రత్నం లాంటి వారికి అండగా నిలిచేందుకే చిత్ర ప్రమోషన్లు
- ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని బయటకు వస్తున్న గొప్ప చిత్రంగా మిలుగులుంది
- హరిహర వీరమల్లు పార్ట్ 2 భాగం 20 శాతం చిత్రీకరణ పూర్తయింది
- జానీ చిత్రం ఫెయిల్యూర్ నిజ జీవితంలో స్ఫూర్తి పాఠం అయింది

హరిహర వీరమల్లు క్యారెక్టర్ అనేది పూర్తిగా కల్పితం. దీన్ని రకరకాలుగా, రకరకాల కాలాలతో పోలుస్తూ ప్రచారం చేస్తున్నారు. సర్వాయి పాపన్న కథ అని, మరో వీరుడి కథగా సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. హరిహర వీరమల్లు చిత్ర కథ కృష్ణా నదీ తీరంలో దొరికిన విలువైన కోహినూర్ వజ్రం కులీకుతుబ్ షాల దగ్గర నుంచి మొగలుల వద్దకు ఎలా చేరిందనే విషయాన్ని అంతర్లీనంగా చెబుతుందని ఉప ముఖ్యమంత్రివర్యులు, హరిహర వీరమల్లు చిత్ర కథానాయకులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. హిందువులుగా బతకాలంటే రకరకాల పన్నులు కట్టాలనే అలనాటి అమానుష ఘటనలను స్పృశిస్తూ, తనకు అడ్డువచ్చిన రక్త సంబంధీకులనే చంపిన మొగల్ పాలకుడు ఔరంగజేబు స్వరూపాన్ని తెలిపే గొప్ప కథగా చిత్రం మిగిలిపోతుందన్నారు. ప్రజల కోసం, ధర్మం కోసం పోరాడిన ఓ యోధుడి కథ ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. హరిహర వీరమల్లు చిత్ర విడుదల సందర్భంగా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. మీడియా ప్రతినిధులు చిత్ర నిర్మాణంపై అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానాలు ఇచ్చారు. మాటామంతీలో కీలకమైన ప్రశ్నలు... వాటికి పవన్ కళ్యాణ్ సమాధానాలు ఇవీ....

**హరిహర వీరమల్లు చిత్రం సనాతన ధర్మం అనే కాన్సెప్టును దృష్టిలో పెట్టుకొని చిత్రీకరించిన చిత్రం అనుకోవచ్చా..?**

సొంత తమ్ముణ్ణి సైతం అత్యంత క్రూరంగా చంపిన ఔరంగజేబు వంటి క్రూరమైన మొగల్ చక్రవర్తి దాష్టీకాలను చూపించిన సినిమా. ధర్మం కోసం పోరాడిన యోధుడి సినిమా. హిందువుగా బతకాలంటే పన్ను కట్టాల్సిన పరిస్థితిలో ధర్మాన్ని కాపాడేందుకు చేసే పోరాటం ఈ సినిమాలో చూపించాం.

**ఉప ముఖ్యమంత్రిగా ఇటు సినిమాలు, అటు పాలన, మరోపక్క రాజకీయాలు చేయడం ఇబ్బందిగా అనిపించడం లేదా..?**

రాజకీయాలకే నా జీవితంలో మొదటి ప్రాధాన్యం ఇస్తాను. దాని తర్వాత సినిమాలు. నాకు వచ్చింది సినిమాల్లో నటించడమే. నాకు అన్నం పెట్టింది, బతుకుదెరువు ఇచ్చింది సినిమాలే.

**గతంలో ఎన్నడూ లేనట్లుగా ఈ సారి హరిహర వీరమల్లు కోసం ప్రత్యేకంగా ప్రమోషన్లకు దిగారు. ఈ మార్పుకు గల కారణం..?**

ఈ సినిమా చాలా ప్రత్యేకమైంది. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని చిత్ర నిర్మాణం సాగింది. ప్రకృతి విపత్తులు, మానవ విపత్తులు, రాజకీయ విపత్తులను తట్టుకొని నిలబడింది. నిర్మాతలు చాలా విషయాల్లో గుండె ధైర్యంతో నిలబడ్డారు. ఇంత ధైర్యంగా నిలబడిన నిర్మాతకు అండగా నిలబడటం నా కర్తవ్యంగా భావించాను. ప్రమోషన్లు చేయడం నా బాధ్యతగా భావించాను.

**ఈ సినిమా చేస్తున్నపుడు అనేక ఇబ్బందులు పడినట్లున్నారు..?**

సినిమా నిర్మాణ సమయంలో రాజకీయంగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాను. విశాఖలో నన్ను హెూటల్ లో నిర్బంధించడం వంటి కీలకమైన పరిణామాలు జరిగాయి. అలాగే నా సినిమా టిక్కెట్లను రూ.10, రూ.15లకు తగ్గించి గత పాలకులు ఇబ్బందులు పెట్టారు. సీమలో ఎవరికైనా పగలు ఉంటే చీని చెట్లను నరికి వారి ఆర్థిక మూలాలపై దెబ్బతీసే అలవాటు ఉన్న గత పాలకుల ఆలోచన విధానాలతో నాతో సినిమాలు చేసిన నిర్మాతలు చాలా నష్టపోయారు. నన్ను పూర్తిగా దెబ్బతీయడానికి నానా రకాల ప్రయత్నాలు జరిగాయి. ఇలా అన్ని విషయాలను అధిగమించి ఇప్పుడు ఈ చిత్రం బయటకు రావడం ఆనందంగా ఉంది.

**ఈ సినిమా మొదలు పెట్టినప్పుడున్న పరిస్థితులు, ఇప్పుడున్న పరిస్థితులు భిన్నంగా అనిపించాయా..?**

సినిమా చేయడమే పెద్ద సంఘర్షణ. దీన్ని నిత్యం అనుభవిస్తూనే ముందుకు వెళతాం. ఈ చిత్ర నిర్మాణంలోనే ఎన్నో సంఘర్షణలు ఎదుర్కొన్నాం.

**మీ సినిమాలకు గత ప్రభుత్వంలో తక్కువ ధరకు టిక్కెట్లు అమ్మితే, ఇప్పుడు టిక్కెట్ రేట్లు పెరిగిన విషయాన్ని ఎలా చూస్తారు..?**

అన్ని సినిమాలకు పెరిగినట్లుగానే నా సినిమాకు పెరిగాయి. కేవలం నా సినిమాకు ప్రత్యేకంగా టిక్కెట్ రేట్ల పెంపు ఇవ్వలేదు. నిర్మాతల కష్టం, వారి శ్రమ అన్ని పరిగణనలోకి తీసుకొని సినిమాలకు టిక్కెట్ రేట్ల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇస్తోంది.

**ప్రస్తుతం డిప్యూటీ సీఎం అయిన తర్వాత వస్తున్న మొదటి చిత్రం ఇది. దీన్ని మీ తోటి సహచరులైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులకు చూపిస్తారా..?**

నాకు ఇప్పటి వరకు ఈ ఆలోచన రాలేదు. మంచి సూచన చేశారు. కచ్చితంగా నా సహచరులైన ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేకంగా షో వేసే ఏర్పాటు చేస్తాను.

**జానీ సినిమా నిరాశ మిగిల్చింది. మళ్లీ ఇప్పుడు హరిహర వీరమల్లు చిత్రంలో చివరి సీన్లు మీరే తీసినట్లు చెబుతున్నారు..? అప్పటికీ ఇప్పటికీ మీ అనుభవం ఏంటీ..?**

జానీ సినిమా ఫలితం నా రాజకీయ జీవితంలో మరింత రాటుదేలేలా నన్ను మార్చిందని చెప్పొచ్చు. సినిమా ఫ్లాప్ టాక్ వచ్చిన వెంటనే నేను బయ్యర్లు, ఫైనాన్సియర్స్ అందరినీ ఇంటికి పిలిచి



సెటిల్ చేశాను. చాలా రోజులపాటు నిశ్శబ్దంగా ఉండిపోయాను. ఆ రోజు జానీ చిత్ర ఫలితం నాకు రాజకీయాల్లో అపజయం వచ్చినపుడు దాన్ని తట్టుకొని ఎలా ముందుకు సాగాలో నేర్పించింది. జీవితంలో వచ్చే అపజయాలను దాటితేనే.. నువ్వు లక్ష్యాన్ని చేరుకోగలవు అనేది జానీ చిత్రంతో నాకు అవగతమైంది. తర్వాత రాజకీయ జీవితాల్లో స్ఫూర్తి పాఠం అయింది.

**మీ సినిమాకు ఇతర సినిమాల మాదిరిగా థియేటర్ల కొరత సమస్య ఉంటుందా..? హరిహర వీరమల్లు చిత్రం పార్ట్ 2 అవకాశం ఉందా..?**

థియేటర్ల కొరత ఏమీ ఉండబోదు. సినిమాలకు థియేటర్లు ఇవ్వరనేది నాకు ఎప్పుడు ఎదురుకాలేదు. హరిహర వీరమల్లు పార్ట్ 2 కూడా 20 శాతం చిత్రీకరణ పూర్తయింది.

**రాజకీయాల్లో ఉంటూనే ఇకపై చిత్రాలను చేస్తారా..?**

అది భగవదేచ్ఛ. ఆయన ఆశీస్సులు ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది. భవిష్యత్తు గురించి ఇప్పుడే మనం అంచనా వేయలేం కదా..?

**హైదరాబాద్ మాదిరిగా ఆంధ్రప్రదేశ్ లో సినిమా పరిశ్రమ పెరగాలంటే ఏం చేయాలి..?**

హైదరాబాద్ మాదిరిగా ఆంధ్రప్రదేశ్ లో తెలుగు చిత్ర పరిశ్రమ పెరగాల్సిన అవసరం ఉంది. దీనికి తగిన వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తాం. ముఖ్యంగా ఇక్కడ ఫిల్మ్ స్కూల్స్ పెరిగితే బాగుంటుంది. దీనివల్ల చిత్ర నిర్మాణాలు పెరుగుతాయి. అవకాశాలు విస్తృతం అవుతాయి.

# ‘ఉసురే’ అందరి హృదయాలను హత్తుకుంటుంది

యదార్థ సంఘటనలతో, సమాజంలో జరిగిన వాస్తవ కథను తెరపై ఆసక్తికరంగా చూపిస్తే ఆ చిత్రాలు తప్పకుండా ప్రేక్షకాదరణ పొందుతాయి. ఇప్పుడు ఈ కోవలోనే యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా ‘ఉసురే’ ఆగస్టు 1న థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టీజయ్ అరుణాసలం, జననీ కునశీలన్ హీరో, హీరోయిన్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి నవీన్ డి.గోపాల్ దర్శకుడు. శ్రీకృష్ణ ప్రొడక్షన్స్ సమర్పణలో బకియా లక్ష్మీ టాకీస్ పతాకంపై మౌళి ఎం రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 1న విడుదల చేస్తున్నారు మేకర్స్. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. కాగా ఇటీవల విడుదలైన ఈ చిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. కాగా మంగళవారం ఈ చిత్రం



పాటల విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు నవీన్ డి.గోపాల్ మాట్లాడుతూ ‘‘ నిర్మాత ఎక్కడా కాంప్రమైజ్‌కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆయనపై నాకు ఎంతో నమ్మకం ఉంది.ఇటీవల చెన్నయ్‌లో ఈ సినిమా ట్రైలర్‌ను లెజెండరీ నటుడు కమల్‌హాసన్ గారికి చూపించాను. ఆయనకు ట్రైలర్ ఎంతో బాగా నచ్చింది. ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందని అభినందించారు. ఇది మా అదృష్టంగా భావిస్తున్నాను. మా సినిమాకు తగిన నటీనటులు కుదిరారు. ఈ సినిమాను చిత్తూరులోని ఓ గ్రామంలో చిత్రీకరించాం. ఓ అచ్చ తెలుగు సినిమా చూసిన ఫీలింగ్ ఉంటుంది. ఎంతో సహజంగా చిత్రీకరణ చేశాం’ అన్నారు. సీనియర్ హీరోయిన్ రాశి మాట్లాడుతూ ‘‘ ఈ చిత్రంలో నా పాత్ర ఎలా ఉంటుందో ట్రైలర్ చూశారు. ఈ చిత్రంలో నేను హీరోని కొట్టాను.. హీరోయిన్‌ని కొట్టాను.. ప్రేయసిరావే చిత్రంలో హీరో శ్రీకాంత్‌ని కొట్టాను.. ఈ సినిమా హిట్ అయ్యింది. నాకున్న సెంటిమెంట్ ప్రకారం ఉసిరే కూడా హిట్.. ఎందుకంటే నేను ఎవరిని కొడితే వాళ్ల సినిమా హిట్.. యదార్థ సంఘటనలతో ఈ సినిమా రూపొందింది. దర్శకుడు మంచి విజన్‌తో ఈ సినిమా తెరకెక్కించాడు. ఈ సినిమా కంటెంట్ బాగుంటుంది. నిర్మాత సినిమాను చాలా రిచ్‌గా నిర్మించాడు. నా కూతురుగా నటించిన జననికి హీరోయిన్‌గా మంచి భవిష్యత్ ఉంది. హీరో కూడా ఎంతో నేచురల్‌గా కనిపిస్తాడు. సినిమాలో మంచి ట్విస్ట్ ఉంది. నా పాత్ర చూసి అందరూ ఆశ్చర్యపోతారు. అందరూ ప్రాణం పెట్టి కష్టపడి చేశారు. నాకు కూడా ఈ సినిమా మంచి విజయాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాను’ అన్నారు. ఈ సమావేశంలో హీరోయిన్ జనని, హీరో టిజయ్ అరుణసలం, సంగీత దర్శకుడు కిరణ్ జోజ్ పాల్గొన్నారు.

# ఉన్ని ముకుందన్ ఐన్స్టిన్ మీడియా సంయుక్తంగా కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్

సినీ ఇండస్ట్రీలో బిగ్ అనౌన్స్‌మెంట్. లెజెండరీ డైరెక్టర్ జోషీ ఓ హై-ఒక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్‌కి మెగాఫోన్ పట్టేందుకు సిద్ధం అయ్యారు. ఉన్ని ముకుందన్ ఫిలింస్ ఐన్స్టిన్ మీడియా బ్యానర్లపై ఈ సినిమా రాబోతుంది. డైరెక్టర్ జోషీ పుట్టినరోజునే ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. ఆయన డైరెక్షన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్లు తర తరాలకు స్ఫూర్తిగా నిలిచాయి. ఇప్పుడు ఆ అనుభవంతో, ఈ తరం స్టోరీ టెల్లింగ్ పవర్‌తో, ఒక భారీ యాక్షన్ మూవీ తీసేందుకు రెడీ అవుతున్నారు. నేషనల్ అవార్డు గెలుచుకున్న ‘మెప్పడియాన్’ తర్వాత వంద కోట్ల గ్రాస్ కలెక్షన్‌తో దూసుకెళ్లిన ‘మార్కో’ వంటి సినిమాలతో స్టాండర్డ్‌ను నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లింది. ఇప్పుడు జోషీ లాంటి మాస్టర్ డైరెక్టర్‌తో చేతులు కలపడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. అభిలాష్ ఎన్. చంద్రన్ ఈ సినిమాకి కథ స్క్రీన్‌ప్లే అందిస్తున్నాడు . ‘పొరించు మరిఅమ్ జోస్’, ‘కింగ్ ఆఫ్ కొథా’ వంటి సినిమాలకు రాసిన ఈయన ఎమోషన్ డెప్త్ ఉన్న క్యారెక్టర్‌లు రాయడంలో మంచి పేరు తెచ్చుకు న్నారు. ఈ సినిమా కూడా యాక్షన్‌తో పాటు బలమైన భావోద్వేగాలుతో ఉండబోతోంది. హీరోగా ఉన్ని ముకుందన్ తన కెరీర్‌లో ఎప్పుడూ చూడని లుక్‌లో, మాస్ యాక్షన్ అవతారంలో కనిపించబోతున్నాడు.



# ‘మిరాయ్’ ఫస్ట్ సింగిల్

హనుమాన్ సినిమాతో దేశవ్యాప్తంగా అలరించిన సూపర్ హీరో తేజ సజ్జా, ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మాణంలో, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ‘మిరాయ్’తో వస్తున్నారు. ఈ సినిమా టీజర్ దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. గ్రాండ్ విజువల్స్, అద్భుతమైన కథ, ఫాంటసీ యూనివర్స్ తో మిరాయ్ సూపర్ హీరో జానర్ ని రీడిఫైన్ చేయబోతుందని ప్రామిస్ చేస్తోంది. జూలై 26న విడుదలయ్యే ఫస్ట్ సింగిల్ వైబ్ ఉందితో ఈ మూవీ మ్యూజిక్ ప్రమోషన్లు



ప్రారంభం కానున్నాయి. టైటిల్, పోస్టర్ చూస్తుం టే కచ్చితంగా ఓ హై ఎనర్జీ టెక్నో బీట్ సాంగ్‌ని అర్థమౌతోంది. లీడ్ పెయిర్ తేజ సజ్జా రితికా నాయక్ మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంది. తేజ సజ్జా స్టైలిష్ అవు ట్‌ఫిట్‌లో, రఫ్ అండ్ టఫ్‌గా, హీరోయిక్ ఆరాతో అదిరిపోయే లుక్‌లో కనిపించారు. రితికా అయితే గ్లామరస్ గా, తేజను ఇంటెన్స్‌గా చూస్తూ ఓ బ్యూటీఫుల్ మూడ్ క్రియేట్ చేస్తుంది. బ్యాక్ డ్రాప్లో మెరిసే గోల్డెన్ ఎనర్జీ స్పార్క్స్ మ్యాజికల్ ఫీల్ ఇస్తూ, మిరాయ్ మైథో-ఫాంటసీ టచ్‌ను హైలైట్ చేస్తుంది. మనోజ్ మంచు ఈ సినిమాలో పవర్ ఫుల్ విలన్‌గా కనిపించబోతున్నారు. శ్రీయ శరణ్, జయరామ్, జగపతిబాబు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# కొత్త పొలిటికల్ జానర్ మూవీ ‘భద్రకాళి’

తెలుగు ప్రేక్షకులను అలరించిన ‘మార్గన్’ విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్‌తో ‘భద్రకాళి’ వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. రగ్గడ్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా వస్తున్న భద్రకాళి కోపం, తిరుగుబాటు, కరప్ట్ వ్యవస్థను తుడిచిపెట్టేయాలనే ఫైర్‌తో నిండిన కథతో రూపొందుతుంది. ఇంటెన్స్ కథనం, హై-ఆక్టేన్ యాక్షన్‌తో ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో రిలీజ్




చేస్తుంది. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ప్రాజెక్ట్‌పై మంచి బజ్ ఉంది. విజయ్ ఆంటోనీ నేలపై కూర్చుని, రెండు చేతులతో పిస్టల్ పట్టుకుని ఫెరోషియస్ లుక్ లో కనిపించారు. తని ముఖంలో కనిపించే ఆ కోపం ఎవరినైనా ఢీకొట్టేలా ఉంది. బ్యాక్ డ్రాప్ లో ఎర్రచంద్రుడు, పురాతన గోపురాలు, చారిత్రక నిర్మాణాల సిల్వేట్‌లతో ంపోస్టర్ ఆసక్తిని పెంచింది. ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. రేమండ్ డెరిక్ ఎడిటర్. రాజశేఖర్ ఫైట్ మాస్టర్. శ్రీరమన్ ఆర్ట్ డైరెక్టర్. తెలుగులో డైలాగ్స్‌ని రాజశేఖర్ రెడ్డి రాశారు. ఇప్పుడు రిలీజ్ డేట్ ఫిక్స్ కావడంతో మేకర్స్ హై ఓల్టేజ్ ప్రమోషన్స్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. హీరో విజయ్ ఆంటోని మాట్లాడుతూ... నా గత చిత్రం మార్గన్ కి అద్భుతమైన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. సురేష్‌బాబుకి ధన్యవాదాలు. భద్రకాళి సినిమాలో నటించడం అదృష్టంగా భావిస్తున్నాను. అరుణ్ ప్రభు నాకు చాలా ఇష్టమైన దర్శకుడు. వెరీ టాలెంటెడ్. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత చాలా మంది ఆయన్ని గొప్పగా అభిమానిస్తారు. ఆయన ప్రొడక్షన్ మీద కూడా చాలా కంట్రోల్ ఉన్న డైరెక్టర్.

# యాక్టింగ్ వదిలేయాలనిపించింది

ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోలకు ఉన్నంత కెరీర్ టైమ్ హీరోయిన్లకు ఉండదు. హీరోలకు వయసుతో సంబంధం లేకుండా ఆఫర్లొస్తే హీరోయిన్లకు మాత్రం కేవలం యంగ్ ఏజ్‌లో ఉన్నప్పుడే ఆఫర్లు వస్తుంటాయి. అందులోనూ మళ్లీ విపరీతమైన కాంపిటీషన్. ఇంతటి భారీ కాంపిటీషన్‌లో కూడా ఇరవై ఏళ్ల మైలు రాయిని అందుకున్నారు నటి రెజీనా కసాండ్రా. మోడల్‌గా కెరీర్‌ను స్టార్ట్ చేసిన రెజీనా, 2005లో ఓ తమిళ మూవీతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత 2010లో సుధీర్ బాబుతో కలిసి ఎస్ఎమ్ఎస్ అనే సినిమాలో నటించి ఆ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. మొదటి సినిమాతోనే నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రెజీనా ఆ తర్వాత కెరీర్లో ఎన్నో విభిన్న పాత్రల్లో నటించారు. అ..! ఎవరు లాంటి సినిమాల్లో విభిన్న రోల్స్ చేసి ఆడియన్స్ ను ఆశ్చర్యపరిచిన రెజీనా ఇండస్ట్రీలోకి వచ్చి 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియా ముందుకొచ్చి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఫిల్మ్ ఇండస్ట్రీలోకి వచ్చి 20 ఏళ్లవుతున్నా తానింకా కొన్ని విషయాల్లో టాప్ ప్లేస్ లో లేనన్నారు. గత కొన్నేళ్లుగా తాను వరుసపెట్టి సినిమాలు చేయడం లేదని, అయినప్పటికీ 20 ఏళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగడమంటే చిన్న విషయం కాదని, 20 ఏళ్ల కెరీర్ ను మైల్ స్టోన్ గా ఎందుకు చూస్తారో తనకు ఇప్పుడే అర్థమైందని చెప్పిన రెజీనా కెరీర్ తొలినాళ్లను గుర్తు చేసుకున్నారు. మధ్యలో వర్క్ చేయాలనిపించక యాక్టింగ్ మానేద్దామని డిసైడ్ అయినట్టు చెప్పిన రెజీనా ఒప్పుకున్న సినిమాలు పూర్తి చేశానని, ఆ తర్వాత 2018 నుంచి మళ్లీ వరుస ఛాన్సులొచ్చాయని చెప్పారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044